
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
బుధవారం 23 ఆగస్టు 2017



ఐదుగురు ఉద్యోగుల సస్పెన్షన్

మడకశిర తహసీల్దార్, ఈఓఆర్డీతో పాటు

ముగ్గురు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలపై వేటు

- కలెక్టర్ ఉత్తర్వుల జారీ
- విధి నిర్వహణలో నిర్లక్ష్యమే కారణం


12



తహసీల్దార్ హరిలాల్ నాయక్

కాయ్ రాజా కాయ్





అందరి చూపూ నంద్యాల ఉపఎన్నిక వైపే...!

- మరింత జోరందుకున్న పందేలు
- విజయంపై ఎవరికివారే ధీమా
- ప్రచారానికి వెళ్లి వచ్చిన నేతల్లోనూ అదే విశ్వాసం
- రూ.10 కోట్లకుపైగా చేతులు మారిన వైనం



ఆంధ్రజ్యోతి, అనంతపురం

నంద్యాల ఉప ఎన్నిక అన్ని వర్గాల్లోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమే ఇం దుకు ప్రధానకారణం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు దఫాలుగా ప్రచారం చేయడం, ఆపార్టీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతరత్రా ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు అక్కడే విడిది చేసి ప్రచారం నిర్వహించడం, మరోవైపు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షం రోజులుగా అక్కడే తిష్ట వేసి ఇంటింటా ప్రచారానికి తెరతీయడమే ఈ ఉపఎన్నిక ... మిగతా 6లో



హెచ్చెల్సీకి నీటి విడుదల

ఇప్పట్లో లేనట్లే..!

- ఇరు రాష్ట్రాల ఇండెంట్ వచ్చాకే నిర్ణయం
- ఒకే ఇండెంట్‌పై నిరందించలేని వైనం
- ముందుకు రాని కర్ణాటక
- ఒత్తిడి తెస్తున్న అనంత ఎస్ఈ
- వారం రోజులు ఆగాలంటున్న బోర్డు అధికారులు

12



అనంతపురంలో బారులు తీరిన రైతులు

సర్వర్ డౌన్

- ఉదయం 9 నుంచి 11 వరకు విత్తన పంపిణీకి బ్రేక్
- రైతులకు తప్పని అవస్థలు

వివరాలు 6లో

ఇది పోలీసు నీ(రీ)తి..!

యాడికిలో ముందే వినాయకచవితి

- కొన్నిచోట్ల విగ్రహాల ఏర్పాటు, పూజలు
- ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు

హిందూ సంప్రదాయంలో పండుగలను సాధారణంగా పంచాంగకర్తలు నిర్ణయిస్తారు.. తిథి, వార, నక్షత్రాల ఆధారంగా క్యాలెండర్‌ను తయారు చేస్తారు.. అందులో పండుగలు ఎప్పుడు వచ్చేది స్పష్టంగా ఉంటుంది.. కానీ యాడికిలో ఇందుకు భిన్నంగా జరిగింది. పిల్లాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా జరుపుకునే వినాయకచవితి పండుగ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కారణాలు ఏవైతేనేమి వచ్చే శనివారం విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం పండుగ. ఆ రోజు ప్రతిష్ఠిస్తే రెండో రోజే నిమజ్జనం చేయాలి. ఒక్క రోజుకే వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. పోలీసులకు ఎదురు చెప్పలేక.. పండుగ ఇంకా మూడు రోజులు ఉండగానే.. మంగళవారం గణపయ్యలను ప్రతిష్ఠించారు. పోలీసులకు ఉన్నతాధికారుల ఆదేశాలేమైనా ఉన్నాయా అంటే అదీ లేదు.. పోనీ యాడికిలో గతంలో ఏవైనా అవాంఛనీయ సంఘటన జరిగాయా అంటే ఆ చరిత్రా లేదు.. మరి వారి అత్యుత్సాహమేంటో అంతుబట్టని విధంగా ఉంది.



2

ప్రత్యామ్నాయ విత్తనం సక్రమంగా అందాలి

కలెక్టర్ వీరపాండ్యన్



రైతులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వీరపాండ్యన్

చెన్నేకొత్తపల్లి: జిల్లాలో వేరుశనగ సాగుచేయని రైతులు చాలామంది ఉన్నారని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వారంతా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి వీలుగా ఆ విత్తనాలు సక్రమంగా పంపిణీ చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్.. ఏఓ ఆదినారాయణను ఆదేశించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కౌంటర్లను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రతి కౌంటర్ వద్దకు వెళ్లి రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఒక్కో రైతుకు ఎంత మేరకు రాయితీతో విత్తనం అందిస్తున్నారు?, హెక్టారుకు ఎంత విత్తనం పంపిణీ చేస్తున్నారో ఏఓ ఆదినారాయణను అడిగి తెలుసుకున్నారు. హెక్టారుకు కొర్ర 25 కిలోలు, ఉలవలు 25 కిలోలు, అలసందలు 25 కిలోలు, సజ్జలు 5 కిలోలు అందిస్తున్నామన్నారు. ప్రధానంగా ఏఏ రకాలు అందుబాటులో ఉన్నాయని అడగ్గా, కొర్ర, పెసర, అలసంద, ఉలవ, మేతజొన్న, సజ్జ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వందశాతం రాయితీతో రైతులకు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం జిప్సం కౌంటర్ వద్దకు వెళ్లి బయోమెట్రిక్ ట్యాబ్‌లో యా ప్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి ప్రత్యామ్నాయ విత్తనాలు నిల్వ ఉంచిన ఏజెన్సీ గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. అందులో విత్తనం అందుబాటులో ఉంచారా? ప్యాకింగ్‌సైజు, విత్తన నాణ్యత, ఎన్ని కిలోల విత్తనం ఉంది, సక్రమంగా పంపిణీ చేస్తున్నారా? అని అక్కడి రైతులను కలెక్టర్ ఆరా తీయగా, సక్రమంగా పంపిణీ చేస్తున్నట్టు సమాధానం వచ్చింది. అయితే వర్షాలు లేక వేరుశనగ సాగు చేయలేకపోయామని పలువురు రైతులు కలెక్టర్‌తో పేర్కొన్నారు. 30 ఏళ్ల తరువాత హంద్రీనీవా కాలువ ద్వారా తమ చెరువు పూర్తిగా నిండిందని, దానివల్ల తాము రెయిన్‌గన్లు, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకుని రక్షకతడులు అం దిస్తూ పంటలను కాపాడుకుంటున్నామని పలువురు పులేటిపల్లి రైతులు కలెక్టర్ ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. మరికొందరు రైతులు తమకు ఇన్‌పుట్ సబ్సిడీ జమ కాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో..పరిశీలించాలని తహసీల్దార్ నాగరాజు, ఏఓ నాగరాజును కలెక్టర్ ఆదేశించారు.

కూరగాయల ధరలు తెలుసుకున్న కలెక్టర్

ఏఓ కార్యాలయం ఎదురుగా ఉన్న వారపుసంతలోకి వెళ్లిన కలెక్టర్, ప్రస్తుతం కూరగాయల ధరల గురించి వ్యాపారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి నుంచి వాటిని తీసుకు వస్తున్నారని అడిగారు. ప్రధానంగా టమోటా ధర గురించి ఆరా తీశారు. పలువురు వ్యాపారులు మాట్లాడుతూ...తాము బాగేపల్లి తదితర ప్రాంతాల నుంచి కూరగాయలు తీసుకొచ్చి విక్రయిస్తామని చెప్పగా, మరికొందరు తమ పొలంలోనే కొంత మేరకు సాగు చేసుకున్నామని, వాటిని సంతకు తీసుకొచ్చి విక్రయిస్తుంటామన్నారు.

ఇది పోలీసు నీ(రీ)తి..!



వినాయక విగ్రహానికి పూజలు జరిపిన దృశ్యం

తాడిపత్రి/యాడికి: మండల కేంద్రమైన యాడికిలో మంగళవారమే వినాయక చవితి సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఇదేమిటి విడ్డూరం అనుకుంటున్నారా? నిజ మే.. ఎక్కడాలేనివిధంగా పోలీసుల అత్యుత్సాహంతో మూడు రోజుల ముందుగానే యాడికికి వినాయకచవితి పండుగ కళ వచ్చింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. పండుగ రాకముందే విగ్రహాలు ఎందుకు ఏర్పాటుచేశారు..? పూజలు ఎందుకు జరుపుతున్నారు? అనే ప్రశ్నలకు నిర్వాహకుల నుంచి వస్తున్న సమాధానం ఒక్కటే.. నిమజ్జనం తేదీని పోలీసులు ముందుగా నిర్ణయించడమే. వారు నిర్ణయించిన తేదీకి నిమజ్జనం చేయాలంటే.. విగ్రహాలు ప్రతిష్ఠించి ఐదు రోజులు కావాలి. అంటే మంగళవారం విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. దీనికోసమే విగ్రహాలను ప్రతిష్ఠించారు. వివరాలిలా ఉన్నాయి. వినాయకచవితిని పురస్కరించుకుని యాడికిలోని కోటవీధి, పూలతోటకాలనీ, లాలెప్పకాలనీల్లో విగ్రహాలు ఏర్పాటుచేయడం ఆనవాయితీగా వస్తోంది. కొన్నిచోట్ల మూడు రోజులు, మరికొన్ని చోట్ల ఐదురోజులు విగ్రహాలు పెట్టి పూజలు చేస్తూ వస్తున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో శనివారం విగ్రహాలు నిమజ్జనం చేయాలని నిర్వాహకులకు పోలీసులు సూచించారు. శుక్రవారం పండుగ కాబట్టి.. ఆరోజు విగ్రహాలు ప్రతిష్ఠించి.. వేల రూపాయలు ఖర్చుపెట్టి కొన్న విగ్రహాలను వెంటనే శనివారం నిమజ్జనం చేయడం ఎలాగో నిర్వాహకులకు దిక్కు తోచలేదు. దీంతో పండుగకు మూడు రోజుల ముందే..అంటే మంగళవారమే విగ్రహాలు ఏర్పాటు చేయడం మేలనే ఉద్దేశంతో వారు ఆ పని చేశారు. పోలీసులంటే ఎంతయినా భయం కదా? అందుకే నిర్వాహకులు వారికి ఎదురు చెప్పలేక.. ఇలా చేశారు.



డ్యాం గేట్లను పరిశీలిస్తున్న అధికారులు

పీఏబీఆర్ డ్యాం గేట్లు పరిశీలించిన అధికారులు

కూడేరు: మండల పరిధిలోని పీఏబీఆర్ డ్యాం గేట్లను ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలించారు. మంగళవారం డ్యాంను పరిశీలించిన అధికారులు డ్యాం గేట్లతోపాటు కుడికాలువ గేట్లు ఎత్తి పరిశీలించారు. ఇరిగేషన్ ఈఈ మక్బువసాహెబ్, ఆర్‌డబ్ల్యూఎస్ మెకానికల్ డీఈ రాణి, పీఏబీఆర్ డ్యాం డీఈ పక్కీరప్ప, ఏఈలు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, దీపిక పాల్గొన్నారు.

మహాసమాధిని దర్శించుకున్న శివరాజ్‌పాటిల్

పుట్టపర్తి: కేంద్రహోంశాఖ మాజీమంత్రి శివరాజ్‌పాటిల్ మంగళవారం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. సోమవారం అర్ధరాత్రి బెంగళూరు నుంచి రోడ్డు మార్గాన ఆయన పుట్టపర్తికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు సాయికుల్వంత్‌కు వెళ్లి సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. కొద్దిసేపు అక్కడే గడిపారు. అనంతరం శాంతిభవన్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నారు. ఆయన రాకను పురస్కరించుకుని పోలీసులు ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేశారు.

లీకేజీలే... లీకేజీలు



ఉబికి వస్తున్న నీరు, రోడ్డుపై ప్రవహిస్తున్న లీకేజీ నీరు

తాడిమర్రి: కోట్లాది రూపాయల వ్యయంతో తాడిమర్రి, బత్తలపల్లి మండలా ల్లోని గ్రామాలకు తాగునీరందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు లీకేజీలమయంగా మారాయి. డిసెంబర్ 29న మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అప్పటి ఐటీశాఖ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతులమీదుగా మండలంలోని పెద్దకోట్ల వద్ద నీటి సరఫరా విభాగాన్ని ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి మీనమేషాలు లెక్కిస్తూ వచ్చిన అధికారులు ఎట్టకేలకు వారం క్రితం ట్రయల్‌రన్ ప్రారంభించారు. అప్పటి నుంచి పైప్‌లైన్ల లీకేజీలు సరి చేయడానికే సమయం సరిపోతోంది. కాగా, తాజాగా తాడిమర్రి సబ్‌స్టేషన్ వద్ద పైపులు పూర్తిగా లీక్ అయి నీరంతా వృథాగా రోడ్డుపై ప్రవహిస్తోంది. లీటరు నీటిని శుద్ధి చేసి సరఫరా చేయడానికి 60 పైసల వరకు ఖర్చవుతుందని చెబుతున్న అధికారులు లీకేజీలు లేకుండా చూసుకోలేకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా, పైప్‌లైన్లు లీక్ కాకుండా సక్రమంగా నిర్వహిస్తే తాడిమర్రి మండలానికి పూర్తిస్థాయిలో నీరందుతుందని, తాగునీటి సమస్య తొలగుతుందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

ఆలయ సమాచారం

కసాపురం

కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 23 న బుధవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుంచి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



సాగు చేసే రైతులే 'ప్రత్యామ్నాయ' విత్తనాలు తీసుకోవాలి

లేదంటే రికవరీ చేస్తాం

జేడీఏ శ్రీరామమూర్తి

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో ఈ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులు మాత్రమే ప్రభుత్వం అందించే ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకోవాలని జేడీఏ శ్రీరామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఖరీఫ్‌లో ఇప్పటివరకు వేరుశనగ, కంది తదితర పంటలు సాగు చేయని రైతులకు మాత్రమే ఈ క్రాపింగ్ ఆధారంగా వందశాతం సబ్సిడీతో ప్రత్యాయ్నాయ విత్తనాలు ఇవ్వనున్నామన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకుని సాగుచేయకపోతే వాటిని రికవరీ చేస్తామన్నారు. అలాగే రాబోయేకాలంలో రాయితీ విత్తనం పొందేందుకు అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. ప్రైవేట్ హైబ్రిడ్ రకాలు ప్రొద్దుతిరుగుడు, సజ్జ,జొన్న, మొక్కజొన్న తదితర విత్తనాలను గరిష్టంగా కేజీ పై రూ.50ల రాయితీతో అందజేస్తామన్నారు. నల్లరేగడి భూముల్లో పప్పుశనగ సాగుకు ముందస్తుగా విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీఈఓలు, సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు ఈ క్రాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

సాంకేతికతతోనే మెరుగైన ఫలితాలు

ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

సైబర్ సెల్ సందర్శన

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నేరాల దర్యాప్తు, ఛేదింపులో సాంకేతికత ఎంతో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. తద్వారానే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సైబర్ సెల్‌లో సాంకేతికత ప్రాముఖ్యం తెలిపేందుకు గాను సెల్‌లో పోలీస్ సిబ్బందికి అవగాహన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సెల్‌ను ఎస్పీ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నో రకాల సంఘటనలు, సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వాటిని ఛేదించడం, నివారించడంలో సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఐదుగురిని ఎంపిక చేశామన్నారు. వారందరికీ సాంకేతికతపై శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఇదివరకు సైబర్ నేరాల ఛేదింపు కోసం జిల్లా కేంద్రంలో ఉన్న సిబ్బందిపైనే ఆధారపడే పరిస్థితులుండేవన్నారు. ఇక నుంచి ఎక్కడికక్కడే సైబర్ నేరాలు ఛేదించేందుకుగాను సిబ్బందిలో ఆ స్థాయి పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ నాగసుబ్బన్న, ఎస్సీ సీఐ రాఘవన్, ఎస్‌ఐలు జాకీర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ

నలుగురు తహసీల్దార్ల బదిలీ

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న నలుగురు తహసీల్దార్లను బదిలీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ వీరపాండ్యన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముదిగుబ్బ తహసీల్దార్ మాధవరెడ్డికి తాడిమర్రి తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. బదిలీ అయిన అధికారులు తక్షణం ఆయా స్థానాల్లో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.

తహసీల్దార్ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
జీ వసంతబాబు	సీఆర్‌డీఏ,గుంటూరు	కదిరి ఆర్‌డీఓ ఆఫీస్,డీఐఓ
సరస్వతి	పెనుకొండ ఆర్‌డీఓ ఆఫీస్	ధర్మవరం ఆర్‌డీఓ ఆఫీస్, డీఐఓ
సుబ్బలక్ష్మమ్మ	తాడిమర్రి	అమడగూరు
రామకృష్ణారెడ్డి	కదిరి	డ్వామా పీడీ ఆఫీస్, ఈజీఎస్ విభాగం

అపార్థాలకు దూరంగా ఉంటేనే ప్రశాంత జీవనం

దంపతులు ఒకరిపై ఒకరు నమ్మకం పెంచుకోవాలి

ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

మహిళా సమస్యల పరిష్కార కేంద్రం సందర్శన



మాట్లాడుతున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: భార్యాభర్తలు ఒకరిపై ఒకరు నమ్మకం కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. అపార్థాలకు దూరంగా ఉంటేనే ప్రశాంత జీవనం లభిస్తుందన్నారు. ఆ దిశగా వారి జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహిళా సమస్యల పరిష్కార కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మహిళా సమస్యల కౌన్సెలింగ్‌లో ఆయన భాగస్వాములయ్యారు. కౌన్సెలింగ్ బృందం పనితీరును నిశితంగా పరిశీలించారు. బాధితులకు ఎలాంటి న్యాయం జరుగుతుందో ఆయన క్షేత్రస్థాయిలో సమీక్షించారు. కౌన్సెలింగ్ కోసం వచ్చిన పలు జంటలను పలకరించారు. వారి సమస్యలను విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భార్యాభర్తలు పరస్పరం ప్రేమ , ఆప్యాయతలు కలిగి ఉండాలన్నారు. ఈ క్రమంలో అపార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నం కాకుండా ఆదర్శవంతమైన జీవితం గడిపేందుకు భార్యభర్తలిద్దరూ పరస్పరం సహకరించుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు, ఇబ్బందులు ఉంటే సర్దుకుపోవాలన్నారు. విధిలేని పరిస్థితుల్లో విడిపోవడం తప్పనిసరి అయితే చట్టాన్ని అనుసరిస్తూ న్యాయబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఇందులో పోలీసుల బలవంతం ఏమీ ఉండదన్నారు. రాష్ట్రంలోనే ఈ కేంద్రం ఆదర్శవంతంగా.. స్ఫూర్తినిచ్చేవిధంగా కొనసాగాలన్నారు. కౌన్సెలింగ్ బృందం పనితీరు మెరుగ్గా ఉందంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్, క్రియేటర్, ఎస్కేయూ ప్రొఫెసర్ క్రిష్ణానాయక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కౌన్సెలర్ ఉమాదేవి, పలువురు కౌన్సెలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలతో సంస్థ అభివృద్ధికి నష్టం

ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆర్టీసీ అధికారులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో సంస్థ అభివృద్ధికే నష్టమని ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు పేర్కొన్నారు. నగరంలోని వీకే భవన్‌లో మంగళవారం యూనియన్ ప్రాంతీయశిక్షణతరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు, రాష్ట్ర నాయకులు జీడీ ప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ నరసయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత యూనియన్ చరిత్ర, సంక్షేమపథకాలు, నాయకత్వ లక్షణాల గురించి వైవీ రావు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో ఉన్నతాధికారులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. దీని వల్ల సంస్థ మరింత నష్టాల్లో కూరుకుపోయే అవకాశముందన్నారు. అనంతరం ధర్మవరం, కళ్యాణదుర్గం డిపో మేనేజర్ల వైఖరిని నిరసిస్తూ ఈనెల 24న రీజియన్‌లోని అన్నిడిపోల్లో ధర్నాలు చేపట్టాలని, 26న ధర్మవరం డిపో ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ,డిపో గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు, జోనల్, రీజినల్ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి: కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మూడు రోజులుగా జరుగుతున్న ఆ విత్తనాల పంపిణీ తీరుపై ఆయన ఆరా తీశారు. జిల్లాకు అవసరమైన మేరకు విత్తనాలు తెప్పించడాన్ని మరింత వేగవంతం చేయాలని ఏపీసీడ్స్ మేనేజర్‌ను ఆదేశించారు. ఆ మేరకు పర్యవేక్షించాలని జేడీఏను ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలన్నారు. ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ శ్రీరామమూర్తితోపాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

తాడిపత్రి తరహాలో రాయదుర్గం అభివృద్ధికి సహకరించండి: మంత్రి కాలవ



కమిషనర్‌తో మాట్లాడుతున్న మంత్రి కాలవ

తాడిపత్రి: తాడిపత్రి మున్సిపాలిటీ తరహాలో రాయదుర్గం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ శివరామక్రిష్ణను మంత్రి కాలవ శ్రీనివాసులు కోరారు. కడప జిల్లా పొద్దుటూరుకు వెళుతూ మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఆయన బస చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాలవను తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ కలిశారు. తాడిపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రికి ఆయన వివరించారు. మున్సిపాలిటీలో మిగులు బడ్జెట్, విప్లవాత్మకమార్పులు, తరచూ వరిస్తున్న అవార్డులు, వివిధ అంశాల గురించి మంత్రి చర్చించారు. ఇదే స్థాయిలో రాయదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు తనకు సహకారమందించాలని కోరారు. మంత్రిని కలిసినవారిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా, మార్కెట్‌యార్డుచైర్మన్ వేలూరి రాజశేఖర్‌నాయుడు, రాష్ట్ర బీసీ కార్యవర్గసభ్యులు డీవీ కుమార్ ఉన్నారు.

జగద్గురు మఠంలో మహాగణారాధన

గుంతకల్లుటౌన్: పాతగుంతకల్లులోని శ్రీశైల జగద్గురు మఠంలో మంగళవారం మహాగణారాధన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైల చెన్నసిద్ధరామ పండితారాధ్య శివచార్య హాజరయ్యారు. 77వ నాగలూటి శివచార్య మహాగణరాధన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అభిషేకాలు, రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ఆవరణలో నిర్మాణం చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్‌లను శ్రీశైల చెన్నసిద్ధరామ పండితరాధ్య శివచార్య పరిశీలించా రు. కార్యక్రమంలో జగద్గురు మఠం మేనేజరు బసవరాజ శాస్త్రి, శ్రీరామసేన రాష్ట్ర అధ్యక్షుడు బండారు రమేశ్, భక్తులు పాల్గొన్నారు.

ఏళ్లకు ఏళ్లు.. బీళ్లు..


గుత్తి చెరువులో కంపచెట్లు

గుత్తి చెరువుకు అందని నీరు..
హెచ్చెల్సీ నీటి కోసం న్యాయపోరాటం
అయినా దక్కని ఫలితం..
ఆయకట్టులో కంపచెట్లు..
రైతులకు తప్పని ఎదురుచూపులు

గుత్తిరూరల్: హంద్రీనీవా నీటి కోసం గుత్తి చెరువు ఆయకట్టు రైతులు కళ్లకు కాయలుకాచేలా ఎదురు చూస్తున్నారు. 15 సంవత్సరాలుగా వర్షాల లేమి, పైతట్టును ఏర్పాటైన చెక్ డ్యాంల కారణంగా గుత్తి చెరువులోకి నీరు చేరడంలేదు. 1996లో భారీ వర్షాలతో నీరు నిండిన గుత్తి చెరువుకు గండిపడింది. తర్వాత మూడేళ్ల తర్వాత గండి పూడ్చగా, ఒక్కసారి మాత్రమే చెరువు నిండింది. అది మొదలు ఇప్పటిదాకా గుత్తి చెరువు నీరు లేక పట్టిపోతూ వస్తోంది. చెరువుకు నీరు రాకపోవడంతో చెరువులోను, ఆయకట్టులోను ముళ్లచెట్లు పెరి గిపోయాయి. రెండేళ్లుగా హంద్రీనీవా నీటిని జీఎ‌ఫ్‌డీసీ ద్వారా అరకొర నీటిని చెరువులోకి వదిలారు. గత ఏడా ది సెప్టెంబరులో చెరువుకు నీటిని వదిలినా చెరువు పూర్తిస్థాయిలో నిండలేదు. ఆ నీరు కొన్ని రోజులు నిల్వ ఉండి ఇంకిపోతున్నాయి. గుత్తి చెరువుకు ప్రధానంగా నీరు ప్రవహించాల్సిన ఉప్పువంకలో యథేచ్చగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా కారణంగా విచ్చలవిడిగా గోతులు తీయడంతో వచ్చే వర్షం నీరంతా గోతులోకి వెళ్తున్నాయి. ఈ వంకకు ప్రధాన వనరులైన చిన్న, చిన్న వంకల్లో డీడబ్ల్యూఎంప, ఆర్డీటీ చెక్ డ్యాంల నిర్మించడంలో వర్షకాలంలో వచ్చే వర్షపు నీరంతా వీటిలోనిల్వ ఉండిపోతూ చెరువుకు వర్షపునీరు చేరడం లే దు. దీంతో 15 సంవత్సరాలకు పైగా ఆయకట్టు బీడుగా మారింది.

చెరువు నింపితే మూడేళ్ల డోకా ఉండదు: ఈ చెరువు కింద సుమారు 1,037 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువుకింద కొజ్జేపల్లి, నేమతాబాద్, తురకపల్లి, గుత్తి, పెద్దవడుగూరు మండలంలోని గుత్తి-అనంతపురంలో ఆయకట్టు ఉంది. ఈ చెరువు పూర్తిగా నిండితే ఈ గ్రామాలకు వరప్రసాదినిగా మారుతుంది. ఒక్కసారి ఆయకట్టు సాగైతే మూడేళ్లపాటు తిండిగింజలకు కొదవ ఉండదని రైతులంటున్నారు. గతంలో హెచ్చెల్సీ నీటిని గుంతకల్లు మండలంలోని పాతకొత్త చెరువుకు వదిలి అక్కడి నుంచి వైటీ చెరువుకు ప్రధాన కాలువ ద్వారా గుత్తి చెరువుకు నీళ్లు వదిలేవారు. హెచ్చెల్సీ నీటిని గుంతకల్లు పట్టణ ప్రజలకు తాగునీటి అవసరాల కోసం కేటాయించడంతో గుత్తి చెరువుకు అందకుండా పోయింది. 2011-12వ సంవత్సరంలో హంద్రీనీవా నీటి కోసం పాతకొత్త చెరువులోకి నీరు వెళ్లకుం డా బైపాస్ కాలువను నిర్మించారు. ట్రైల్‌రన్ కూడా ని ర్వహించారు. 2014-15లో హంద్రీనీవా నీటిని ఈ కాలువ ద్వారానే గుత్తి చెరువుకు వదిలారు. నీరు సరిగా పారని కారణంగా చెరువు నిండలేదు.

నీటి కోసం కేసు: గుత్తి చెరువుకు నీటి కోటా ఉన్నా వదలడం లేదంటూ స్థానిక ఆయకట్టుదారులు హెచ్చెల్సీ, హంద్రీనీవా, మైనర్ ఇరిగేషన్ అధికారులను ప్రతివాదులుగా చేర్చి గుత్తి కోర్టులో కేసును వేశారు. చెరువు బాధ్యత మైనర్ ఇరిగేషన్ అధికారులది కావడంతో ఆ శాఖ తప్ప మిగిలిన డిపార్టుమెంట్లు తమకు సంబంధంలేదని వ్యాజ్యం నుంచి వైదొలిగారు. ఈ సంవత్సరం ఎలాగైనా నీటిని వదలి, చెరువును నింపుతామంటూ మైనర్ ఇరిగేషన్ అధికారులు కోర్టులో రైతులకు మాట ఇవ్వడంతో ఈ లిటిగేషన్ డిస్ప్యూట్ పరిష్కారమైంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు విన్నవించామని రైతులు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే గత ఏడాది సెప్టెంబరులో హం ద్రీనీవా నీటిని వైటీ చెరువుకు వదిలి అక్కడి నుంచి గుత్తి చెరువుకు నీటిని వదిలారు. కానీ ఆ నీటితో చెరువు నిండకపోవడంతో ఆయకట్టుదారులు నిరుత్సాహపడ్డారు. గుత్తి చెరువును నింపితే బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య కూడా తీరుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.



గుత్తి చెరువుకు నీరు వదలాలి
- చిన్న తిమ్మప్ప, రైతు, కొజ్జేపల్లి

గుత్తి చెరువు కింద నాకు నాలుగు ఎకరాల పొలం ఉంది. 15 సంవత్సరాలుగా గుత్తి చెరువు నిండక పోవడంతో ఆయకట్టు బీడుగా మారింది. పొలాల్లో ముళ్ల చెట్లు పెరిగిపోయాయి. ఈ సారైనా చెరువును నింపితే ఆయకట్టు భూమిని సాగుచేసుకుంటాము.



భూగర్భ జలాలు పెరుగుతాయి
- పెద్ద శ్రీరాములు, రైతు, కొజ్జేపల్లి

గుత్తి చెరువు కింద నాకు రెండు ఎకరాల పొలం ఉంది. వాటిలో ముళ్లచెట్లు పెరిగాయి. గుత్తి చెరువుకు నీళ్లు వస్తే చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేస్తే కనీసం తిండిగింజలు వస్తాయి. పశువులకు వరిగడ్డి మేత కూడా వస్తుంది.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ నంద్యాల నుంచి ఇంకా వెనుదిరిగి రాలేదు. నియోజకవర్గ ప్రజలకు ఆ యన బుధవారం అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 20, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : జయ జానకి నాయక
చైతన్య : ఆనందో బ్రహ్మ
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి
అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి
మంజు: నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీల రుణాల కోసం ఇంటర్వ్యూలు

గుంతకల్లుటౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల వరకు కాపు లబ్ధిదారులకు, 24వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల వరకు ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న కాఫీలతో, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావలని తెలిపారు.

స్వయం ఉపాధి కోసం..

గుంతకల్లురూరల్: స్వయం ఉపాధి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న గ్రామీణ అభ్యర్థులకు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

గుత్తిలో రేపు..

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో 2017-18వ సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ మైనార్టీలకు చెందిన వారికి గురు వారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీం సాబ్ మంగళవారం ఒక ప్రకనటలో తెలిపారు. ఇది వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఆధార్‌కార్డును తీసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. సెలెక్షన్ కమిటీల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులను మంగళవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి జాకోబ్ అందజేశారు. దాదాపు 190 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు శిక్షణ తరగతులు

గుత్తి: మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆర్పీలకు స్థానిక జలవనరుల శాఖ కార్యాలయంలో మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ సావిత్రి ఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. పొదుపు సంఘాల నిర్వహణ, బుక్‌కీపింగ్, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ మనోప్రియ, డీఆర్పీ నాగభూషణం, ఆర్పీలు పాల్గొన్నారు.

నేడు వినాయక చిత్ర మాలిక ప్రదర్శన

గుంతకల్లుటౌన్: పట్టణంలోని సక్సెస్ పాఠశాలలో బుధవారం వినాయక చిత్ర మాలిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రపంచ చిత్రలేఖ అవార్డు గ్రహీత కే శ్రీధరన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 108 రకాల వినాయకుల చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను ప్రజలు, విద్యార్థులు సందర్శించవచ్చునని తెలిపారు.

రైల్వే ఉద్యోగుల సంక్షేమాభివృద్ధికి క్రెడిట్ సొసైటీల ఏర్పాటు

గుత్తి: రైల్వే ఉద్యోగుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ఆర్వీఎస్‌ఆర్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని దక్షిణ మధ్య రైల్వే మజ్దూరు యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయకుమార్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా స్థానిక డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ ఎన్‌ఆర్కే రాజు హాజరయ్యారు. సొసైటీ నిర్వహణను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సొసైటీ అధ్యక్షుడు ఆర్వీఎస్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ఆరు రైల్వే డివిజన్లలో సొసైటీలను నెలకొల్పి కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. రైల్వే ఉద్యోగులకు వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. అందులో భాగంగానే స్థానికంగా ఉన్న 3 వేల మంది రైల్వే ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా కార్యాలయం ప్రారంభించామన్నారు. ఈ సొసైటీలో 4,500 మంది సభ్యులు ఉన్నారన్నారు. ఇన్సురెన్స్ ద్వారా సభ్యుడు మరణిస్తే సభ్యుడు తీసుకున్న రుణం పూర్తిగా మాఫీ చేయడంతో పాటు రూ. 3 లక్షలను ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందన్నారు. రైల్వే ఉద్యోగుల పిల్లలకు పదవ తరగతి నుంచి పీజీ వరకు స్కాలర్‌షిప్‌తో పాటు పాఠ్య పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్

గుత్తిరూరల్: మండలంలోని బసినేపల్లితండా బాచుపల్లి జంగాలపల్లిలోని జంగాల కాలనీలో, రజాపురం, సేవాఘడ్‌లోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బేతాపల్లి వైద్యుడు సందీప్ యాదవ్ ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. మంగళవారం ఆయా పాఠశాలల్లో అనారోగ్యంగా ఉన్న 8 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ ప్రతి విద్యార్థి వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సయ్యద్ బాష, జయపార కాంతామణి, వైద్య సిబ్బంది వన్నూర్‌వలి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి: ఎంవీఐ

గుంతకల్లుటౌన్: ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఎంవీఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోడ్ సేఫ్టీక్లబ్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు రికార్డులు, వాహనదారులకు లైసెన్స్‌లు లేకపోతే జరిమానాలు విధిస్తామన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతున్నారన్నారు. ప్రభుత్వం మోటర్ వాహనాల చట్టాలను మార్పులు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎస్‌ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్కేనాయుడు, రోడ్డు సేఫ్టీక్లబ్ అధ్యక్షుడు మంజులా వెంకటేశ్, సభ్యులు మురళి, నవీన్, సంపత్,ప్రదీప్, చక్రి, వినోద్, చంద్రమౌళి, కేశవ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న మాధవరెడ్డి

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేసిన చిరు అభిమానులు

గుంతకల్లుటౌన్: సినీనటుడు చిరంజీవి 63వ జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్‌లోని అనురాగ వృద్ధాశ్రమానికి మెగా అభిమానుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన్‌టౌన్ ఎస్ఐ నగేష్‌బాబు హాజరయ్యారు. అనురాగ వృద్ధాశ్రమంలో కేక్‌ను కట్‌చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో మెగా స్టార్ అభిమానుల సంఘం అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాండు, సభ్యులు పూలస్వామి, శేఖర్, సోమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడితో పర్యావరణ పరిరక్షణ



మట్టి వినాయకుడి తయారీ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

గుంతకల్లు: మట్టి వినాయకుడిని చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని కస్తూర్బా గాంధీ మహిళా మండలి అధ్యక్షురాలు గీతావాణి పిలుపునిచ్చారు. మట్టి వినాయకుని తయారు చేసే విధానంపై మంగళవారం ఉదయం స్థానిక కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహ తయారీని కస్తూర్బా గాంధీ మహిళా మండలి సభ్యురాలు సంధ్య చేసిచూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయకులతో పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ మహిళా మండలి సభ్యురాళ్లు రాజ్యలక్ష్మి, శృతి, జ్యోతి, కల్పన, సుమ, పద్మ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు స్థల పరిశీలన

పామిడి: నగర పంచాయతీ కేంద్రంలో పీఎంఏవై గృహాలను నిర్మించడానికి మంగళవారం టిడ్‌కో అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 26వ తేదీన 44వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో ఎన్టీఆర్ నగర్‌కు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నసీర్ హుసేన్ పేర్కొన్నారు. టిడ్‌కో హౌసింగ్ ఎస్ఈ గోకర్ణ శాస్త్రి, ఈఈ శ్యాంసుందర్, మున్సిపల్ ఏఈ షబానాబాను స్థలాన్ని పరిశీలించారు.

ప్రశాంతంగా వేడుకలు జరుపుకోండి: సీఐ

పామిడి: వినాయక చవితి వేడుకలను ప్రశాంతగా జరుపుకోవాలని పామిడి సీఐ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణలోని పోలీసు స్టేషన్‌లో వినాయక విగ్రహాల ఏర్పాటు కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. రోడ్లపై ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల వద్ద డెక్‌లు పెట్టవద్దన్నారు. నిమజ్జనానికి ముందుగానే వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున వాహనాల్లో డెక్‌లు పెట్టుకుని చిందులు వేయరాదన్నారు. మద్యం సేవించి విగ్రహాల వాహనాల్లోకి ఎక్కరాదన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌కు చెందిన అబ్దుల్ ఖరీం అనే ఫొటోగ్రాఫర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో జిల్లా ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అబ్దుల్ ఖరీం కుటుంబ సభ్యులకు రూ. 50 వేలను అందజేశారు. అబ్దుల్ ఖరీం కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చాంద్‌బాష, వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మల్లి, ప్రశాంతరెడ్డి, సభ్యులు నిరంజన్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లులేని పేదలందరికీ ఆర్డీటీ గృహాలు

సంస్థ డైరెక్టర్ మాంఛోఫెర్రర్

గుంతకల్లురూరల్: ఇళ్లులేని పేదలందరికీ ఆర్డీటీ గృహాలను కల్పించడానికి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ చర్యలు తీసుకుంటున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో స్పెయిన్ దేశస్థులు రూ. 88 లక్షల వ్యయంతో నిర్మించిన 44 ఆర్డీటీ గృహాలను మంగళవారం మాంఛోఫెర్రర్, స్పెయిన్ దేశస్థులు లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలో స్పెయిన్ దేశస్థులు సందడి చేస్తూ ఆర్డీటీ గృహాలను 44 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీటీ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ మాట్లాడుతూ కష్టాల్లో స్పందించి ఒకరికొకరు సహాయం చేసుకోవడం వల్లనే ఆర్డీటీ ముందుకు పోతుందన్నారు. స్పందించు- సహాయం అందించు అన్న నినాదంతో జిల్లాలో రూ. 4.6 కోట్లు సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో వెయ్యి మంది అనాథ పిల్లలను చదివించడం, ఇతర అవసరాలకు ఈ నిధులను ఉపయోగిస్తామన్నారు. జిల్లాలో ఇళ్లులేని ప్రతి పేదవానికి ఆర్డీటీ గృహాన్ని నిర్మించి అందజేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ డైరెక్టర్ సాగర్ మూర్తి, ఎస్‌టీఎల్ జయసింహ, పద్మా, గురునాథ్‌రెడ్డి, ఏటీఎల్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాంఛో ఫెర్రర్

శతాధిక వృద్ధురాలి మృతి



బసోబి (ఫైల్‌ఫొటో)

గుంతకల్లురూరల్: మండల పరిధిలోని పాతకొత్తచెరువు గ్రామానికి చెందిన నూరేళ్ల పైబడిన వృద్ధురాలు బసోబి (105) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన ముల్లా దస్తగిరి సతీమణి అయిన బసోబి కర్నూలు జిల్లాలోని నంద్యాల వాస్తవ్యురాలు. దాదాపు తొంభై ఏళ్ల కిందట పాతకొత్తచెరువుకు చెందిన దస్తగిరితో ఈమెకు వివాహం కావడంతో ఇక్కడకు చేరింది. దస్తగిరి, బసోబిలకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 25 సంవత్సరాల కింద ట ఈమె భర్త ముల్లా దస్తగిరి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుంచి మూడవ కుమారుడు ముల్లా మస్తాన్ వద్దనే బసోబి ఉంటోందన్నారు. రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈమె మంగళవారం ఉదయం మృతి చెందిందని తెలిపారు.

వినాయక చవితి కార్యక్రమ పుస్తకావిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అవోపా నాయకులు

గుంతకల్లు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ కన్యాకా పరమేశ్వరీదేవి ఆలయంలో చేపట్టనున్న కార్యక్రమ వివరాలను తెలిపే పుస్కకాలను ఆవోపా నాయకులు ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం కన్యకాలయంలో అవోపా వినాయక ఉత్సవ సమితి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ యేడు కూడా అమ్మవారిశాలలో వెండి వినాయకుడిని చర ప్రతిష్ట చేయనున్న ట్లు పేర్కొన్నారు. 24వ తేదీ గురువారం బ్యాంకు లా కరు నుంచి వెండి వినాయకుడిని తెచ్చి సంప్రోక్షణలు చేయనున్నట్లు తెలిపారు. 25న అవోపా రాష్ట్ర అధ్యక్షుడు పువ్వాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెండి వినాయకుడికి శాస్త్రోంగా పూజలుచేసి చర ప్రతిష్ట చేస్తామన్నారు. 26న శనివారం ఆలయంలో శ్రీ గణపతి హోమం, రుద్ర హోమం, వాస్తు పురుష హో మం, నవగ్రహోమం, సర్వతోభద్రమండల హోమం, శాంతి హోమాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. 27వ తేదీ ఆదివారం కుంకుమార్చన, పూజల అనంతరం సాయంత్రం గణపతి నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అవోపా వినాయక ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు, కార్యదర్శి జయంతి రఘునాథ్, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శు నామా సుధాకర్, ఇనుగూరు శంకరనారాయణ, అధికార ప్రతినిధి గుంతా రమేశ్, అవోపా పట్టణ అధ్యక్షుడు పానుగంటి హరి, సాంస్కృతిక కార్యక్రమాల చైర్మన్ సిద్దంశెట్టి సంజీవయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

పామిడి: ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఎస్‌కేయూ ప్రొఫెసర్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఖాదర్‌పేట జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన 14 మంది ఉపాధ్యాయులు, సిబ్బందికి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, ఎంఈఓ జయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన పారిశుధ్య కార్మికుల నిరసన

గుంతకల్లుటౌన్: స్థానిక డీఆర్ఎం కార్యాలయంలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యలు, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వీరభద్రస్వామి మాట్లాడుతూ కార్మికుల జీతాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతు నోటీసును కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు ఎస్ఎండీ గౌస్, ప్రజా నాట్యామండలి సభ్యులు ప్రసాద్, డీఆర్ఎం కార్యాలయం కాంట్రాక్టు కార్మికులు సురేష్, గోపాల్, మస్తాన్, లక్ష్మయ్య, లక్ష్మి, పెద్దక్క పాల్గొన్నారు.

‘కో-ఆపరేటివ్ బ్యాంకులపై ఇన్‌కం ట్యాక్స్‌ను రద్దుచేయాలి’

గుత్తి: ప్రస్తుతం అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులపై విధిస్తున్న ఇన్‌కం ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని ఢిల్లీలో జరిగిన సహకార బ్యాంకుల సదస్సులో విన్నవించినట్లు స్థానిక టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్ మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ ఢిల్లీలో ఎన్‌సీయూఐ ఆడిటోరియంలో న్యాప్ క్యూబ్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు, క్రెడిట్ సొసైటీల సర్వజన మహాసభ సోమవారం నిర్వహించినట్లు తెలిపారు. గుత్తి టౌన్‌బ్యాంకు అధ్యక్షుడి హోదాలో తాను పాల్గొని పలు సమస్యలను వారి దృష్టికి తెచ్చినట్లు అబ్దుల్ జిలాన్ వివరించారు.

యోగాతో మానసిక ప్రశాంతత

బెళుగుప్ప: ధ్యాన, వైద్య, యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గురూజీ రేణుకా మాతాజీ తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో స్థానిక స్వాన్స్‌క్లబ్ సహకారంతో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ధ్యానం, యోగా గురించి వివరించారు. రేడియేషన్ టెక్నాలజీ ద్వారా సమగ్ర విశ్వశక్తి యోగా చికిత్సకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈశ్వరప్ప, సభ్యులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష

గుంతకల్లుటౌన్: తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ప్రభుత్వా ఆసుపత్రి సూపరింటెండెంట్ కమలమ్మ పేర్కొన్నారు. స్థాని క ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సావాలను నిర్వహించారు. అనంతరం గర్భవతులకు పాలు, పండ్లను అందజేశారు. కార్యక్రమం లో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వర్షాకార్యా, రంగమ్మ, సభ్యులు, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డీవీఎస్ మాధవీలత, డీవీఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జీడీఎస్‌ల సమ్మెకు సీపీఎం మద్దతు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు సీపీఎం నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సీపీఎం నాయకులు మారుతి ప్రసాద్, వీరబాబు, మంజునాథ్ ఉన్నారు.





సర్వర్ డౌన్ కావడంతో నిరీక్షిస్తున్న రైతులు

సర్వర్ డౌన్

అనంతపురం కలెక్టరేట్: ప్రత్యామ్నాయవిత్తనాల పంపిణీకి సర్వర్ సమస్య అం తరాయం కలిగించింది. ఖరీఫ్‌సీజన్‌లో వేరుశనగ పంపిణీలోనూ సర్వర్ సమస్య వెంటాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రత్యామ్నాయవిత్తన పంపిణీలోనూఅదే సమస్య పునరావృతమైంది. మంగళవారం మూడవరోజు జిల్లా వ్యాప్తంగా 40 మండలాల్లో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలవారీగా షెడ్యూల్ ప్రకటించి.. ఆమేరకు ఆయా గ్రామాల రైతులు పంపిణీ కేంద్రాలకు రావాలని సూచించారు. దీంతో ఆయా గ్రామాల రైతులు మంగళవారం ఉదయం 8 గంటలకే పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఎంతో ఆశగా వచ్చిన రైతాంగానికి సర్వర్ సమస్య ఇబ్బంది కలిగించింది. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సర్వర్ డౌన్ కావడంతో పంపిణీకి ఆటంకం ఏర్పడింది. దీంతో అటు వ్యవసాయ అధికారులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మరోవైపు మహిళలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొన్ని మండలాల్లో మండుటెండలోనే రైతులు క్యూలో నిల్చోవడం కనిపించింది. ఇప్పటి వర కు 6203 మంది రైతులకు 1218.91 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేశారు. 1394 మంది రైతులకు 138.64 క్వింటాళ్ల అలసందలు, 240 మంది రైతులకు 26.55 క్వింటాళ్ల జొన్న, 2808 మంది రైతులకు 702 క్వింటాళ్ల ఉలవలు, 1754 మంది రైతులకు 350.8 క్వింటాళ్ల కొర్ర విత్తనాలు పంపిణీ చేసినట్లు జేడీఏ శ్రీరామమూర్తి తెలిపారు. కాగా, ఈ ఏడాది జిల్లాకు 1.12 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాల సరఫరా లక్ష్యంకాగా ఇప్పటివరకు 21వేల క్వింటాళ్లు తెప్పించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఏపీసీడ్స్ అధికారులు ఆయా మండలాల్లో నిల్వ చేశారు.

24 గంటలు కష్టపడి పనిచేస్తుంటే

స్టైపెండ్ చెల్లించకపోతే ఎలా...!

5 నెలలుగా పెండింగ్‌లో ఉంచడం అన్యాయం

పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం శూన్యం

వార్డుల్లో స్టాఫ్‌నర్సులకు సహకరించేలా చూడాలి

సకాలంలో నివేదికలు పంపని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

జూనియర్ వైద్యుల డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న హౌస్ సర్జన్లు

అనంతపురం వైద్యం: ప్రభుత్వాస్పత్రిలో 24గంటలూ అందుబాటులో ఉంటూ రోగులకు ఎప్పటికప్పుడు వైద్యసేవలందిస్తున్న తమకు ప్రభుత్వం అందించే స్టైపెండ్‌ను కూడా సకాలంలో చెల్లించకపోతే ఎలా అని పలువురు జూనియర్ వైద్యులు(హౌస్ సర్జన్లు) ప్రశ్నించారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వాస్పత్రి జూనియర్ వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కారించాలని కోరు తూ సర్వజనాస్పత్రి ఓపీ విభాగం వద్ద మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న 100 మంది జూని యర్ వైద్యులకు 5నెలలుగా స్టైపెండ్‌ను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గతంలో కూడా వినతిపత్రం అందజేశామని, అయినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. విధులు బహిష్కరించి నిరసనలు తెలిపితే.. వైద్యసేవలకు అంతరాయం కలుగుతుందని.. తెలుసునని, కనీసం అప్పుడయినా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పదిస్తారనే ఉద్దేశంతోనే నిరసన బాట పట్టామన్నారు. ఇందుకు వైద్యులు, రోగులు తమ సమస్యను అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ఈ విషయమై ఆస్పత్రి ఉన్నతాధికారులను ప్రశ్నిం చగా.. పలువురు హెచ్‌ఓడీలు సకాలంలో జూనియర్ వైద్యుల డ్యూటీల కు సంబంధించిన నివేదికలు అందించడం లేదని, దీంతో సకాలంలో ట్రెజరీకి నివేదికలు పంపించలేకపోతున్నందున ఆలస్యమవుతోందని చెబుతున్నారన్నారు. అలా నివేదికలు పంపకుండా నిర్లక్ష్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే స్టైపెండ్ చెల్లించాలని, లేదంటే బుధవారం నుంచి ఇలాగే నిరసనలు కొనసాగిస్తామన్నారు. చివరికి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేఎస్‌ఎస్ వెంకటేశ్వరరావు స్పందించి కొందరు ప్రతినిధులను తమ చాంబర్‌కు పిలిపించి వారి సమస్యలపై చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్టైపెండ్ సమస్యను పరిష్కరించేలా చూస్తామన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. కాబట్టి వైద్యసేవలకు అంతరాయం కలగకుండా వెంటన విధుల్లో చేరాలని జూనియర్ వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ లలిత, డి ప్యూటీ ఆర్‌ఎంఓ విజయమ్మ, మేనేజర్ శ్వేత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. రోగుల పాలిట శాపం



నిరసనబాటలో హౌస్‌సర్జన్లు... ఓపీ వద్ద రోగుల నిరీక్షణ

11.45 గంటలకే పత్తాలేని వైద్యులు.. నర్సింగ్ విద్యార్థే డాక్టర్ అవతారం

కొందరు సొమ్మసిల్లిపడిపోయిన వైనం




హౌస్ సర్జన్లు సమ్మెలోకి వెళ్లడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు

అనంతపురం వైద్యం: ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. రోగుల పాలిట శాపంగా మారింది. ఐదు నెలలుగా తమకు స్టైపెండ్ చెల్లించ కపోవడంపై జూనియర్ వైద్యులు (హౌస్‌సర్జన్లు) సమ్మెలోకి వెళ్లారు. దీంతో పలు ఓపీ, ఓపీ వార్డుల్లో సకాలంలో వైద్యసేవలందక రోగులు అవస్థలు పడ్డారు. కొన్ని ఓపీల్లో అయితే పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. డాక్టర్లు లేకపోవడంతో నర్సింగ్ విద్యార్థులే వైద్యుల అవతారమెత్తి వైద్యమందించారు. మరికొన్ని వార్డుల్లో ఉదయం 11.45 గంటలకే వైద్యులు పత్తాలేకుండా పోయారు. దీంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రోగులు వైద్యచికిత్స కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. కొన్ని ఓపీల్లో రోగులు బారులు తీరగా.. కొందరయితే నీరసంతో సొమ్మసిల్లిపడిపోయారు. చిన్నపిల్లల ఓపీ, యాంటినేటల్, జ్వర బా ధిత ఓపీల్లో ఒక్కొక్క డాక్టరు సుమారు 200మందికి పైగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మధ్యాహ్నం 2గంటలైనా ఓపీ సేవలు కొనసాగడం విశేషం. వార్డుల్లో అయితే పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. నిరంతరం వైద్యసేవలందించే హౌస్‌సర్జన్లు లేకపోవడంతో రోగులకు సకాలంలో వైద్యమందక విలవిల్లాడారు. డ్యూటీ డాక్టరే అన్ని సేవలూ అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జూనియర్ వైద్యులు ఒక్క రోజు సమ్మెలోకి వెళితేనే.. పరిస్థితి ఇలా ఉంటే..మరి కొన్ని రోజులు కొనసాగిస్తే ఇక ఎలాగుంటుందోననే ఆందోళన రోగుల్లో వ్యక్తమయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జూనియర్ వైద్యుల సమస్యను పరిష్కరించి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాయ్ రాజా కాయ్!

(మొదటిపేజీ తరువాయి)

ప్రాముఖ్యతను తేటతెల్లం చేస్తోంది. ఈ క్రమంలో జిల్లాలో ఎక్కడ ఏ ఇద్దరు కలిసినా... నంద్యాల ఉప ఎన్నిక గురించే చర్చించుకుంటున్నారు. గెలుపు ఎవరిని వరించబోతోంది..? అధికార టీడీపీదా.? ప్రతిపక్ష వైసీపీదా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బెట్టింగ్ రాయుళ్లు తెరపైకి వచ్చారు. 'కాయ్ రాజా కాయ్' అంటూ పందేలకు సిద్ధమయ్యారు. విజయంపై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల నియోజకవర్గానికి ప్రచారం కోసం వెళ్లివచ్చిన ఇరు పార్టీల ముఖ్యనాయకులు కూడా పరిస్థితి తమ అభ్యర్థికే అనుకూలంగా ఉన్నట్లు చెప్పుకుంటూండడంతో పందేలు మరింత జోరందుకున్నాయి. 10వేలకుపైగా మెజార్టీతో తమ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధిస్తారని అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తమ పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి విజయం తథ్యమని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నా యి. దీంతో ఆయాపార్టీల అనుచరులు, అభిమానులు పోటీపడి పందెం కాస్తున్నారు. ఈ క్రమంలో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. నంద్యాలలో ఎప్పటికప్పుడు తాజా పరిస్థితి తెలుసుకుంటూనే... మరోవైపు ఇంటెలిజెన్స్ వర్గాలతో ఆరా తీస్తూ ఆ మేరకు పందేలు కాస్తుండడం విశేషం. ముఖ్యంగా తాడిపత్రి, ధర్మవరం, అనంతపురం, హిందూపురం ప్రాంతాల్లో బెట్టింగ్ జోరుగా సాగుతోంది. ఆయా పార్టీల నాయకులు, అనుచరుల సమాచారం మేరకు... తా డిపత్రిలో రూ. 2 కోట్లకుపైగా చేతులు మారినట్లు సమాచారం. ధర్మవరంలోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. హిందూపురంలో ఇప్పటికే రూ.కోటికిపైగా చేతు లు మారినట్లు తెలుస్తోంది. అనంతపురంలో కూడా పందేలు జోరందుకున్నాయి. సందట్లో సడేమియా అన్నట్లు రాజకీయ నాయకులే కాకుండా ఉద్యోగ వర్గాలు, క్రికెట్ బుకీలు నంద్యాల ఉప ఎన్నిక లను పందేలకు వినియోగించుకుంటూండడం గమనార్హం.

బ్యాంకు లాకర్లో బంగారం మాయం?

తాడిపత్రి: పట్టణంలోని ఏడీసీసీ బ్యాంకు శాఖ లాకర్‌లో రూ.4 లక్షల విలువచేసే 13 తులాల బంగారం మాయంపై బాధితుడు చిన్నస్వామి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏడీసీసీ బ్యాంకు శాఖ పరిధిలోని ఎల్లుట్ల సొసైటీ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన చిన్నస్వామి బంగారాన్ని బ్యాంకు లాకర్‌లో దాచాడు. వివాహ నిమిత్తం ఈ నెల 10న లాకర్‌లోని రెండు చిన్న ప్యాకెట్లలోని బంగారును బయటకు తీశాడు. అందులో ఒక ప్యాకెట్‌ను తీసుకుని, రెండో దానిని లాకర్ లోపల పెట్టాడనుకుని, పైనే పెట్టి, తాళం వేసి ఇంటికెళ్లాడు. ఈనెల 17న తాను తీసుకున్న బంగారాన్ని తిరిగి లాకర్‌లో పెట్టేందుకు వెళ్లగా.. అందులో రెండో ప్యాకెట్ కనిపించలేదు. ఆలోచించి చూడగా లాకర్‌లో పెట్టకుండా తాళం వేసినట్లు గుర్తుకు తెచ్చుకుని, బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపడతామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. నాలుగు రోజులైనా దొంగలెవరో గుర్తించకపోవడంతో చిన్నస్వామి పట్టణ పోలీసు స్టేషన్‌లో అనుమానమున్న బ్యాంకు సిబ్బందిపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో బ్యాంకు సిబ్బంది నివేదిత, అల్లాబకాష్‌తో పాటు మరొకరి పేరు చేర్చాడు. వీరు లాకర్‌కు సంబంధించిన వారు కావడం గమనార్హం. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు విచారణ చేపడుతున్నారు. బంగారం మాయమైన రోజు నుంచి బ్యాంకు ఉద్యోగి ఒకరు లీవ్‌లో ఉండటం గమనార్హం. దీనిపై కూడా పోలీసులు విచారణ చేపడుతున్నారు.

బోరులో నీరు పడక అన్నదాత ఆత్మహత్య



మృతిచెందిన వెంకటేశులు

కణేకల్లు: కరువు మరో అన్నదాతను బలి తీసుకుంది. బోర్లలో నీరు పడకపోవడంతో మనస్తాపం చెంది, మండలంలోని మాల్యం గ్రామానికి చెందిన రైతు వెంకటేశులు (60) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడికి గ్రామ పరిసరాల్లో ఐదెకరాల భూమి ఉంది. ఇందులో బోరు కింద, పంటలు పండించుకుంటుండేవాడు. ఏడాదిగా వర్షాలు లేక భూగర్భ జలం ఇంకిపోవడంతో నీరు తక్కువగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఐదు రోజుల క్రితం బోరు వేయగా.. నీరు పడలేదు. దీనికితోడు ఇటీవలే అల్లుడు చనిపోవడంతో కూతురు పుట్టింటికి వచ్చి, ఇక్కడే ఉంటోంది. ఈ పరిణామాలతో తీవ్ర ఆవేదన చెందిన వెంకటేశులు రెండ్రోజుల క్రితం ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. వెంటనే అతడిని అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతిచెందాడు. అతడికి ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. అతడి భార్య యల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ యువరాజు తెలిపారు.

అనంతలో వివాహిత..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగరంలోని లెక్చరర్స్ కాలనీకి చెందిన లీలావతి బాయి (43) మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. ఈమె భర్త శ్రీనివాసరావు ఆర్ఎంపీ పనిచేస్తున్నాడు. కుమార్తె డిగ్రీ చదువుతోంది. ఉదయం భర్త క్లినిక్‌కు వెళ్లాడు. కూతురు కాలేజీకెళ్లింది. సాయంత్రం వారిద్దరూ వచ్చేలోపు లీలావతి బాయి ఇంట్లోనే ఉరేసుకుని, మరణించింది. ఇంటికొచ్చిన ఉరికి వేలాడుతున్న ఆమెను చూసి, బోరుమన్నారు. సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, ఆత్మహత్యపై ఆరా తీశారు. శవాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. లీలావతి బాయి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఆమె బంధువులు బెంగళూరులో ఉంటున్నారు. వారు వచ్చిన తర్వాతనే కారణాలు తెలిసే అవకాశం ఉంది. లీలావతి బాయి.. తల్లి, సోదరుడు ఇటీవలే ఒకరి తర్వాత మరణించారు. ఈ పరిణామాలతో ఆమె మానసికంగా ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. ఆత్మహత్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు.

శిశుగృహ సంరక్షణలో అనాథ బాలుడు



అనాథ బాలుడు విష్ణు

అనంతపురం వైద్యం: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని శిశుగృహలో ఆనాథ బాలుడు (విష్ణు) ఉన్నాడని ఆ శాఖ ఇన్‌చార్జి పీడీ కృష్ణకుమారి మంగళవారం తెలిపారు. ఈ బాలుడికి సంబంధించి ఎవరైనా బంధవులు, తల్లిందండ్రులుంటే 30 రోజుల్లోపు తగిన ఆధారాలతో నగరంలోని శిశుగృహ అధికారులను సంప్రదించాలని కోరారు. గడువులోగా సంబంధిత వ్యక్తులు రాకపోతే ప్రభుత్వ నిబంధనల మేరకు ఇతరులకు దత్తత ఇస్తామని ఆమె తెలిపారు.





చేపలను కుప్పలుగా పోసి ఆకులు కప్పిన దృశ్యం, చేపల కోసం వచ్చిన వారు పార్క్ చేసిన ద్విచక్రవాహనాలు

చేపలే.. చేపలు..

సీబీఆర్‌లో అంచనాలకు మించి, చిక్కుతున్న చేపలు..

తరలించేందుకు ఐస్ ముక్కలు, బాక్సులు లేక పడేసిన కాంట్రాక్టర్..

నీరు అడుగంటడంతోనే భారీగా పడుతున్నాయంటున్న మత్స్యకారులు..

తాడిమర్రి: మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)లో చేపలే.. చేపలు. ఎవ్వరూ ఊహించని భారీ మొత్తంలో చేపలు చిక్కుతున్నాయి. వాటిని తరలించే అవకాశం అక్కడే పడేస్తున్నారు. కొన్నింటికి చెట్ల కింద మూసేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా చేపలమయమైపోయింది. సీబీఆర్‌లో మత్స్యకారుల అంచనాకు మించి చేపలు పడుతున్నాయి. సోమవారం చేపల వేట ప్రారంభం కాగా.. 7-8 టన్నుల చేపలు లభిస్తాయని కాంట్రాక్టర్ అంచనా వేసుకున్నాడు. అతడి దిమ్మ తిరిగిపోయేలా 12 టన్నులకుపైగా చేపలను మత్స్యకారులు పట్టేశారు. చేపలు తరలించేందుకు అవసరమైన ఐస్ ముక్కలు, బాక్సులు చిక్కక కాంట్రాక్టర్ చేపలను బయటే పడేయాల్సి వచ్చింది. దీంతో చేపలు అక్కడే కుళ్లి దుర్గంధం రావడంతో ఆకులు కప్పి, వదిలేశారు. మంగళవారం ఉదయం మత్స్యకారులు వేటకెళ్లగా.. మళ్లీ భారీగా చేపలు లభించాయి. వీటిని కాంట్రాక్టర్ కొనుగోలు చేసి, కొన్నింటిని ఇతర పట్టణాలకు ఎగుమతి చేసినా మరిన్ని మిగిలిపోయాయి. మండలంలోని పెద్దకోట్లతోపాటు ముదిగుబ్బ మండలం చిన్నకోట, లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామాల మత్స్యకారులు కూడా చేపలు పట్టడంతో మంగళవారం భారీగా లభించాయి. సీబీఆర్‌లో నీరు అడుగంటిపోవడం వల్లే చేపలు అధిక సంఖ్యలో లభిస్తున్నట్లు మత్స్యకారులు చెబుతున్నారు. చేపలను తీసుకెళ్లడానికి మంగళవారం ఉదయం పెద్దకోట్ల సమీపంలో ప్రజలు అధిక సంఖ్యలో గుమికూడారు. కాగా మత్స్యకారులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో కాంట్రాక్టర్ బయట పారవేసిన చేపలకు కూడా ఖరీదు ఇచ్చినట్టు మత్స్యకారులు తెలిపారు.

పట్టుబడిన దొంగ





నిందితుడి అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీలు మల్లికార్జున వర్మ, నాగసుబ్బన్న, అతడి నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలు ఇతర సామగ్రి

ఆంధ్రజ్యోతి, అనంతపురం: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, చోరీలు చేస్తున్న దొంగను సీసీఎస్, టూటౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. రాప్తాడులోని ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న దేరంగుల వడ్డే మోహన్‌ను అరెస్టు చేసి, 6 తులాల బంగారు నగలు, 16 తులాల వెండి సామగ్రి, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీసీఎస్ సీఐ ఇస్మాయిల్, టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్‌రెడ్డితో కలిసి డీఎస్పీలు మల్లికార్జునవర్మ, నాగసుబ్బన్న.. నిందితుడి అరెస్టు వివరాలను వెల్లడించారు. కడప జిల్లా వనిపెంట మండల కేంద్రానికి చెందిన దేరంగుల వడ్డే మోహన్ కొంతకాలం క్రితం జిల్లాకు వలస వచ్చాడు. రాప్తాడులోని ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్నాడు. ఇతడు పాత నేరస్తుడు. ఇతడిపై అనంతపురం నగరంలో ఎనిమిది చోరీ కేసులున్నాయి. 1994లో టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసులో రెండేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. కడప జిల్లా రాజంపేట పోలీసు స్టేషన్ పరిధిలో రెండేళ్ల క్రితం చోరీ కేసులో ఏడాది జైలు జీవితం గడిపాడు. చిత్తూరు జిల్లాలోనూ ఓ కేసులో 11 నెలల శిక్ష అనుభవించాడు. జైలు నుంచి బయటకు వచ్చిన మోహన్ నగరంలోని అరవిందనగర్, సాయినగర్, ఆదర్శనగర్, మారుతీనగర్, మల్లేశ్వరి రోడ్డు ప్రాంతాల్లో రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లలో చోరీలు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీలతో పాటు సీసీఎస్ సీఐ ఇస్మాయిల్, టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్‌రెడ్డి, సిబ్బంది జాకీర్ హుస్సేన్, వెంకటేశులు, గిరి మహేష్, భాస్కర్, కిరణ్, ప్రభాకర్, ఆసిఫ్, ఖాదర్ బృందాలుగా ఏర్పడి, నిఘా ఉధృతం చేశారు. సీసీఎస్ డీఎస్పీకి రాబడిన సమాచారం మేరకు నిందితుడిని విద్యుత్‌నగర్ సర్కిల్‌లో అదుపులోకి తీసుకుని, విచారించడంతో చోరీల గుట్టు రట్టయింది.

యువకుడి అదృశ్యం

ఆత్మకూరు: మండలంలోని పి యాలేరు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి పూజారి సాయికుమార్ వారం రోజుల క్రితం అదృశ్యమైనట్లు అతడి తండ్రి మల్లికార్జున మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా.. ఆచూకీ లభించలేదన్నాడు.

వేర్వేరు చోట్ల రైలు కింద పడి ఇద్దరి మృతి

అనంతపురం సెంట్రల్/గార్లదిన్నె: జిల్లాలో వేర్వేరుచోట్ల మంగళవారం రైలు కింద పడి ఇద్దరు మరణించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌కాలనీ సమీపంలో రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ తెలిపారు. అతడి వయసు 30 సంవత్సరాలు ఉంటుందన్నారు. మొహం గుర్తుతెలియని విధంగా నుజ్జునుజ్జయిందన్నారు. కేసు నమోదు చేసుకుని, శవాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు.

గార్లదిన్నెలో వృద్ధుడు..

గార్లదిన్నెలోని డ్యాం రోడ్డు రైల్వే గేటు వద్ద మంగళవారం రాత్రి గుర్తుతెలియని వృద్ధుడు రైలు కింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించారు. వృద్ధుడు తెల్లటి బనియన్, ఎరుపు పంగు డ్రాయర్ ధరించాడనీ, వయసు 90 సంవత్సరాలకుపైగా ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి యువకుడి మృతి



మృతిచెందిన అన్వర్‌బాషా

ముదిగుబ్బ: మండలంలోని చిన్నకోట్ల పంచాయతీ వెంగళిచెట్లపల్లి సమీపాన ఇసుక రీచ్ వద్ద మంగళవారం ట్రాక్టర్ కింద పడి అన్వర్‌బాషా (28) మృతిచెందాడు. ధర్మవరం పట్టణానికి చెందిన ఇతడు ఇటీవల పెద్దకోట్లలో ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి, బాడుగకు తిప్పుతున్నాడు. సోమవారం రాత్రి ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్ మధ్యలో ఇరుక్కుపోవడంతో, తాడిమర్రి నుంచి మెకానిక్‌కు పిలుచుకుని వేరే ట్రాక్టర్‌తో బయటకు తీయించాడు. అదే ట్రాక్టర్ ట్రాలీలో అన్వర్‌బాషా కూర్చుని వెళ్తుండగా.. గతుకుల వల్ల పట్టుతప్పి, కింద పడ్డాడు. అతడిపై ట్రాక్టర్ వెళ్లింది. వెంటనే అతడిని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఏఎస్ఐ రహీం ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు.



జిల్లాలో మొదలైన వినాయక చవితి సందడి..

- ఈనెల 25 నుంచి వేడుకలు..
- కొండెక్కిన పూలు, పండ్లు...
- చుక్కలు చూపుతున్న పూజా సామగ్రి..
- పురోహితులకు పెరిగిన డిమాండ్..



అన్‌సీజన్ కాబట్టే ధరలు ఎక్కువ

అన్‌సీజన్‌లో ఇతర ప్రాంతాల నుంచి పూలను తెప్పిస్తాం. కనుక పూల ధర ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం చామంతి, బంతిపూలు, గులాబీలకు అన్‌సీజన్. బెంగుళూరు నుంచి పూలను తెప్పిస్తున్నాం. ఏటా వినాయక చవితికి వారంరోజుల ముందు నుంచే రేట్లు పెరగడం మొదలవుతాయి. ఈసారి కూడా పండుగ కారణంగా రేట్లు పెరగుతూ వస్తున్నాయి. పండుగ నాటికల్లా ధరలు డబుల్ అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

నిర్మల, పూల వ్యాపారి

ఏడాదిలో సగం రోజులు ఇక్కడే

అజ్మీర్ నుంచి అనంతపురానికి వచ్చాం. వినాయక విగ్రహాల తయారీయే మా కుటుంబానికి జీవనాధారం. ఏడాదిలో వినాయక చవితికి ఆరు నెలల ముందుగా అజ్మీర్ నుంచి ఇక్కడికి వచ్చి, విగ్రహాల తయారీని ప్రారంభిస్తాం. మాలా అనంతపురం నగరానికి 10 కుటుంబాలకు పైగా ఇదే వృత్తిపై వచ్చాం. ఆరు నెలల ముందు నుంచి పండుగ సమయానికి ఒక్కో కుటుంబం 200 దాకా విగ్రహాలు తయారు చేస్తాం. అన్నీ విక్రయించాక వచ్చిన డబ్బుతో ఇక్కడ స్థలానికి బాడుగలు, కరెంటు బిల్లులు, కూలీలకు డబ్బు చెల్లించి, మిగిలిన డబ్బుతో తిరిగి వెళ్తాం. ఇలా 15 ఏళ్లుగా చేస్తున్నాం.

- హరీష్ మార్వాడి, వినాయక విగ్రహాల తయారీదారుడు, అజ్మీర్




వినాయకుడు.. వచ్చేస్తున్నాడహో..!

జిల్లాలో వినాయక చవితి సందడి మొదలైంది. ఈనెల 25 నుంచి 29 వరకు వినాయక చవితి వేడుకలను వాడవాడలా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసినా వినాయక విగ్రహాల అమ్మకాలు, కొనుగోళ్లు జోరందుకున్నాయి. యువత పెద్దసంఖ్యలో వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.

అనంతపురం టౌన్

అనంతపురం నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకుని, వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. చవితికి ఇంకా ఐదారు నెలలుండగానే అజ్మీర్, గుజరాత్, రాజస్థాన్ తదితర ప్రాంతాల నుంచి విగ్రహాల తయారీ కళాకారులు అనంతకు చేరుకున్నారు. చాలా మందికి ఈ విగ్రహాల తయారీయే జీవనాధారం. కుటుంబ సభ్యులతో సహా ఇక్కడికి చేరుకుని, విగ్రహాల తయారీ, అమ్మకాల్లో నిమగ్నమయ్యారు. ప్రస్తుత కాలానికనుగుణంగా అన్నివ... గ్రామాల వారు ... వెంచే రీతిలో పోటాపోటీగా విగ్రహాలను తయారు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచారు. రోజుల తరబడి కష్టపడి రకరకాల పెయింటింగ్‌లు, చిత్రాలతో తీర్చిదిద్దారు. విగ్రహాల ధరల విషయానికొస్తే ఏడాదికేడాదికీ పెరుగుతున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ దీనిపై మరింత ప్రభావం చూపింది. వేడుకల నిర్వహణ స్థాయిని బట్టి ప్రస్తుతం విగ్రహాలు రూ.2వేలు మొదలుకొని రూ.20వేల వరకు ధర పలుకుతున్నాయని తయారీదారులు పేర్కొంటున్నారు.





అమ్మకానికి సిద్ధంగా వున్న గణనాథుడి ప్రతిమలు

పిల్లలు, యువతకు ఇష్టదేవుడు..
లోకానికి ఆది దేవుడు..
వినాయకుడు..
వచ్చేస్తున్నాడు..

సంబరాలు, సంతోషాలను మోసుకుని..
సందడిని వెంటబెట్టుకుని..
అడుగు పెడుతున్నాడు మండపంలోకి..
అందరినీ సంఘటితం చేయడానికి..

రావయ్యా.. గణపయ్యా..
అంటూ స్వాగతిస్తోంది.. అనంత..
ఆనందాలు పంచే దేవుడికి..
అందరి విఘ్నాలు తీర్చే స్వామికి..

పురోహితులకు పెరిగిన డిమాండ్...

రెండ్రోజుల్లో గణేష్ చతుర్థి సంబరాలు మొదలవుతున్నాయి. విగ్రహాల ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో పూజారుల కొరత ఏర్పడుతోంది. ప్రతి వీధిలోనూ, ఇంటింటికీ, కార్యాలయాల్లో సైతం వినాయక విగ్రహాలు పెడుతున్నారు. దీంతో పురోహితులకు ఫుల్ డిమాండ్ ఏర్పడనుంది. ఇప్పట్నుంచే వారిని వెతికి ముందుగానే కుదుర్చుకునే పనిలో పడ్డారు మండపాల నిర్వాహకులు. జిల్లాలో పెరుగుతున్న వినాయక మండపాలే ఇందుకు కారణం. ఉదయం, సాయంత్రం పూజ చేయాలి. ఇలాంటి సమయంలో పురోహితుడు ఎవరికి సమయమివ్వాలో తెలియక ఒక్కో మండపంలో ఒకో సమయంలో పూజకు ఫిక్స్ చేసుకోవాల్సి వస్తోంది. ఈ సీజన్‌లో బిజీగా వుండే పురోహితులు డిమాండ్‌ను బట్టి సంభావన అడుగుతున్నారు. ఒక్కో పూజారికి 6 నుంచి దాదాపు 10 మండపాలు బుక్ అవడంతో ఆలస్యమైనా అన్నింటినీ కవర్ చేసేందుకు ప్రయత్నిస్తామంటున్నారు పురోహితులు. సీజన్‌లోనే డిమాండ్ ఎక్కువగా ఉంటుందనీ, మామూలు రోజుల్లో ఇంతటి బిజీ ఉండదని చెబుతున్నారు.



వినాయక పూజా విధానం...



తెలుగు వారికి ఆదిదేవుడు వినాయకుడు. ఏ కార్యం తలపెట్టాలన్నా తొలుత పూజించేది గణనాథుడినే. వినాయక చవితి రోజున పూజకు కావాల్సిన సామగ్రికి కచ్చితంగా వినియోగించవలసినవి కొన్ని ఉన్నాయి. పసుపు, కుంకుమ, గంధం, అగర బత్తీలు, కర్పూరం, తమలపాకులు, పూలు, వక్కలు, పూల దండలు, అరటిపండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం లేదంటే పంచదార, పంచామృతాలు, దారము, దీపారాధన కుందలు, నెయ్యి లేదంటే నూనె, దీపారాధన ఒత్తులు, వినాయకుడి ప్రతిమ, ఉండ్రాళ్లు, పాయసం, భక్షాలు ఇవీ పూజా సామగ్రి. చవితి రోజున ఉదయాన్నే లేచి కుటుంబ సభ్యులంతా తలస్నానం చేయాలి. ఇంటి గుమ్మానికి పూలు, మామిడి తోరణాలు కట్టాలి. దేవుడి గదిలో పీఠం వేసి, మనం తెచ్చుకున్న వినాయకుడి విగ్రహాన్ని ఉంచాలి. సాధ్యమైనంత వరకూ మట్టితో చేసిన విగ్రహాన్నే తెచ్చుకోవాలి. పూజా సామగ్రిని కూడా అందుబాటులో ఉంచుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్లంటే చాలా ఇష్టం. లేదంటే భక్షాలనైనా నైవేద్యంగా సమర్పించొచ్చు. వినాయకుడి ముందు కొంత బియ్యం కుప్పగా పోసి, దానిపై రాగి లేదంటే వెండి లేదంటే మట్టి కలశాన్ని ఉంచి, దానికి పసుపురాసి, బొట్లు పెట్టి, కలశంలోకి కొన్ని అక్షింతలు వేసి, దానిపైన మామిడాకులు వుంచి, ఆపైన కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. అనంతరం పసుపు ముద్దతో చిట్టి గణపతిని తయారు చేసుకుని పూజకు ముందు ఒక గ్లాసులో చెంచా లేదంటే ఉద్ధరిణిని ఉంచుకుని, పక్కన మరో ప్లేట్‌లో ఉంచుకోవాలి. పూజ చేసినపుడు చేతికి పసుపు కుంకుమలు అవుతాయి కాబట్టి, తుడుచుకోవడానికి పక్కనే ఓ తెల్లడి వస్త్రాన్ని కూడా ఉంచుకోవాలి. ఇక తర్వాత వినాయక ప్రార్థన, అష్టోత్తరము, కలశపూజ, ప్రాణప్రతిష్ఠ ఇవన్నీ చేసిన తర్వాత వినాయకుడి వ్రతకల్పమును చదువుకోవాలి.




కొనుగోలుకు సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

కొండెక్కిన పూలు, పండ్లు...



పండుగ, ఫంక్షన్ వేడుక ఏదైనా పూలు, పండ్లకు ఓ ప్రత్యేకత ఉంది. అలంకరణకు పూలు, ఫలహారాల నిమిత్తం పండ్లను వాడతారు. వరుస పండుగలు, ఫంక్షన్లతో ఇపుడు వాటి ధరలు కొండెక్కి కూర్చున్నాయి. పూలు, పండ్లు, పత్రి ఇలా ఏది ముట్టుకున్నా రేటు రూ.వందల్లోనే ఉంది. వినాయక చవితి సందర్భంగా వీటి రేట్లను అమాంతం పెంచేశారు వ్యాపారులు. పూలు, పండ్ల సంగతి ఎలా వున్నా.. ఇంట్లో పూజ చేసుకుందామంటే రూ.వందలు, వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. పూజ చేయాలనగానే మొదట కావాల్సింది పూలు. మార్కెట్లో పూల రేట్లు చూస్తుంటే.. కిలో చామంతి రూ.300 నుంచి రూ.400 వరకు ధర పలుకుతున్నాయి. బంతిపూలు రంగునుబట్టి కిలో రూ.100 వరకు అమ్ముతున్నారు. మల్లె, జాజి, కనకాంబరాల సంగతి సరేసరి. మూరెడు పూలకు బారెడు రేటు ఉంది. మూరెడు పూలను రూ.30 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. మల్లె మొగ్గలు, జాజి పూలు కిలో రూ.600 నుంచి రూ.800 వరకు ఉన్నాయి. కనకాంబరాలను కిలో రూ.1000కి విక్రయిస్తున్నారు వ్యాపారులు.



విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారుడు

చాలా ఓపికతో కూడుకున్న పని

25 ఏళ్లుగా వినాయకుడి విగ్రహాలకు పెయింటింగ్, రకరకాల చిత్రాలు వేస్తున్నా. ఒక్కో విగ్రహానికి రంగులు వేయాలంటే నాలుగు నుంచి ఆరు రోజుల సమయం పడుతుంది. ఇది చాలా ఓపికతో కూడుకున్న పని. విగ్రహానికి రంగులు వేయడంలో ఎక్కడ కొంత తేడా వచ్చినా కొనుగోలు దారులు ఆ విగ్రహాన్ని తీసుకోడానికి నిరాకరిస్తారు. అందుకే ప్రజల మనోభావాలకు అనుగుణంగా బెంగుళూరు, హైదరాబాద్ లాంటి నగరాల నుంచి రకరకాల రంగులు తెప్పించి, రకరకాల పెయింటింగ్‌లు చేస్తుంటాం. నెట్‌లో డిజైన్లను చూసి, వాటిని చిత్రిస్తుంటాం. గతంలో వినాయకుడి బ్యాక్‌గ్రౌండ్‌లో రకరకాల సెట్టింగ్‌లు వేయించుకునేవారు. ఇపుడు చాలా మంది ఫ్లెక్సీలు కడుతున్నారు. దీనివల్ల మాలాంటి కళాకారులకు కొంత ఆదరణ తగ్గింది.



రమేష్, విగ్రహాల పెయింటింగ్ కళాకారుడు

అడ్వాన్స్‌గా బుక్ అవుతున్నారు

వీధుల్లో సాధారణ ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకూ ఎంతోమంది వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తుండటంతో పురోహితులకు డిమాండ్ ఎక్కువవుతోంది. గతంలో కాలనీకి ఒకట్రెండు వినాయక మండపాలుండేవి. ఇప్పుడు ఒక్కో కాలనీలో పది మండపాలకు పైగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో చాలామంది నెలరోజుల ముందు నుంచే పురోహితులను మాట్లాడుకుని, అడ్వాన్స్‌లు కూడా ఇచ్చేస్తుంటారు. ఒక్కో పురోహితుడు నాలుగైదు మండపాలు ఎంచుకుని ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహిస్తుంటాం.

- హరికిషోర్, పురోహితుడు





మార్కెట్లో కనకాంబరాలకు డిమాండ్..

వ్యాపారాలు తగ్గాయి

ఏ పండుగైనా పండ్లకు డిమాండ్ కచ్చితంగా ఉంటుంది. ఇక వినాయక చవితి అంటే పండ్ల అవసరం తప్పనిసరి. పండుగకు ముందు పెద్దగా కాకుండా ఎంతో కొంతయినా పండ్ల రేట్లు మాత్రం పెరుగుతాయి. దీంతో కిలోల్లో కొనుగోలు చేసేవారు సైతం రకానికి ఐదారు పండ్లు మాత్రమే కొంటున్నారు. ఫలితంగా ధరలు పెరిగినా వ్యాపారాలు మాత్రం తగ్గిపోయాయి.



- లక్ష్మీదేవి, పండ్ల వ్యాపారి

చుక్కలు చూపుతున్న పూజా ఫలాలు..

గణేష చతుర్థికి వినియోగించే పండ్లు, పత్రి రేట్లు కూడా తక్కువేమీ లేవు. పండుగ దగ్గర పడింది కనుక ధరలు పెరగడం ఇప్పటికే మొదలైంది. సాధారణ రోజుల్లో ఉన్న రేట్ల కంటే రూ.10 ఎక్కువే పలుకుతున్నాయి. ఒక్కో యాపిల్ రూ.20 ఉండగా.. దానిమ్మ రూ.30 పైమాటే. అరటి పండ్లను సాధారణ రోజుల్లో డజను రూ.20 నుంచి రూ.30 మధ్య అమ్ముతుండగా ప్రస్తుతం ఈ ధర రూ.40 నుంచి రూ.50 మధ్య పలుకుతోంది. మారేడు కాయ, బత్తాయి, ఎలక్కాయ, జొన్నపొత్తు, సీతాఫలం ఇలా ఒక్కోటి రూ.10 పలుకుతున్నాయి. పూజకు అవసరమయ్యే ప్రతి పండుపై రేటు పెంచేశారు. రేట్లు ఎక్కువగా వున్నా బిజినెస్ అంతగా లేదంటున్నారు వ్యాపారులు. వర్షాభావ పరిస్థితుల వల్ల పూలు, పండ్లు మార్కెట్‌కు తక్కువగా వస్తున్నాయంటున్నారు.

అటకెక్కిన వనం-మనం..



గొందిపల్లి నర్సరీలో ఉన్న మొక్కలు

అనంత కరువు జిల్లా. మొక్కలను పెంచితేనే ఇక్కడ మనుగడ. ఆ దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం వనం-మనం. జిల్లాకు ఎంతో అవసరమైన ఈ కార్యక్రమం అమలుపై కూడా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. భారీ లక్ష్యం నిర్దేశించుకున్నా.. అమలులో ఆ దిశగా అడుగు వేయట్లేదు. ఇటీవలిగా వర్షాలు కురుస్తున్నా మొక్కలు నాటే కార్యక్రమం అమలులో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తోంది. వనం-మనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ఈ ఏడాది పక్కా ప్రణాళికలు సిద్ధం చేసినా.. నాటేందుకు ముందుకు రాకపోవడంతో కాగితాలకే పరిమితమయ్యాయన్న విమర్శలున్నాయి. మొక్కలు నాటేందుకు అటవీ, డీఆర్‌డీఏ, డ్వామా సిద్ధంగా ఉన్నా.. ఆచరణలో సాధ్యపడట్లేదు. దీంతో మొక్కలు నర్సరీల్లోనే నిరీక్షిస్తున్నాయి.

- హిందూపురం

కనిపించని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యం..
వర్షం కురిసినా ముందుకు సాగని దుస్థితి..

లక్ష్యం కోటి..

జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా జూలై 1 నుంచి డిసెంబర్ దాకా కోటి మొక్కలు నాటాలని అధికారులు లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో నాటిన ప్రతి మొక్కకీ జియో ట్యాగింగ్ అమలు చేయాలని భావించారు. జూలైలో వర్షాలు రాని కారణంగా మొక్కలు నాటే కార్యక్రమం ముందుకు సాగలేదు. ఆగస్టు ప్రారంభం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. మొక్కలు నాటుతామని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖలు ముందుకు రాలేదు. వచ్చినా కంటితుడుపుగానే మొక్కలను నాటుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ వనం-మనంలో కీలక భాగస్వామ్యంగా అటవీశాఖ నిర్దేశించిన లక్ష్యాన్ని అమలు చేసేందుకు సిద్ధం చేసినా ఆ శాఖ కూడా వనం-మనంలో వెనుకబడినట్లు కనిపిస్తోంది. పెనుకొండ అటవీ డివిజన్‌లో 5.5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ మేరకు నర్సరీల్లో వివిధ రకాల మొక్కలను సిద్ధం చేశారు. వర్షాభావానికి తట్టుకునే రకాలను ఎంపిక చేసినట్లు అటవీశాఖ చెబుతోంది. నేటికీ ఆ మొక్కలు నర్సరీ నుంచి బయటకు రాలేదు. అక్కడే నిరీక్షిస్తున్నాయి. అధికారులు మాత్రం తమకు స్థలం లేదనీ, ఎక్కడ నాటాలంటూ ఎదురు ప్రశ్న వేస్తున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీఏ, డ్వామా ఆధ్వర్యంలో మొక్కలు నాటేందుకు సిద్ధమైనా.. ఇప్పటి వరకు ఎక్కడా నాటిన దాఖలాలు కనిపించట్లేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వనం-మనం ముందుకు సాగుతుందా? అన్న చర్చ మొదలైంది. గతేడాది వనం-మనం కింద జూలై నుంచే మొక్కలు నాటే కార్యక్రమం భారీగా చేపట్టారు. ఈ ఏడాది ఆలస్యంగా వర్షాలు కురిసినా.. మొక్కలు నాటేందుకు మందుకు రాకపోవడంతో హరిత వనాల పెంపకంపై తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. జూలై నెలలో వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటలేకపోయామని అధికారులు చెప్పుకొచ్చారు. ఆగస్టులో వర్షాలు కురిసినా.. ఆశించిన స్థాయిలో మొక్కలు నాటలేదు. ఇందులో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. నిధులు కేటాయించకపోవడంతోనే మొక్కలు సిద్ధంగా ఉన్నా.. నాటలేక పోతున్నట్లు అటవీశాఖ చెబుతోంది. ఏదిఏమైనా అధికారులు, పాలకులు వనం-మనం కార్యక్రమాన్ని పూర్తిగా విస్మరించారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం

పెనుకొండ డివిజన్‌లో 5.5 లక్షల వివిధ రకాల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారులతో మొక్కలు నాటించాం. మొక్కలు నాటేందుకు ముందుకొచ్చే వారు ఆధార్, సర్వే నెంబర్లు, ఫోన్ నెంబర్ ఇస్తే ఉచితంగా మొక్కలు అందజేస్తాం.

- మురళీధర్, ఫారెస్ట్ రేంజర్, పెనుకొండ

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ---------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడివైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాశ్చాత్యుల పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బీహెచ్ఈఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బీహెచ్ఈఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటీ మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డీఆర్‌డీఓ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్ల నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఐదుగురు ఉద్యోగుల సస్పెన్షన్

అనంతపురం కలెక్టరేట్/మడకశిర: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఐదు గురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు కలెక్టర్ వీరపాండ్యన్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. వీడియోకాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన మడకశిర తహసీల్దార్ హరిలాల్‌నాయక్, ఈఓఆర్‌డీ సుహాసినమ్మతోపాటు మరుగుదొడ్ల నిర్మాణంలో పురోగతి సాధించకుండా నిర్లక్ష్యం వహించిన అగళి, పెనుకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సంతోష్, శైలజ, 10 రోజులుగా విధులకు గైర్హాజరైన హిందూపురం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్‌లను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈనెల 10వ తేదీ నుంచి మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిస్తూ వస్తున్నామన్నారు. అయినా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంపై కలెక్టర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయకపోతే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. ఆ మేరకు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పంచాయతీకి ఒక కిలో మీటరు చొప్పున 1003 కిలోమీటర్ల అవెన్యూ ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటివరకు 537 కిలో మీటర్ల వరకే గుంతలు తీశారని, మిగిలిన విస్తీర్ణంలో త్వరగా గుంతలు తీసి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలను మూడు, నాలుగు రోజుల పాటు పండ్లతోటల్లో గుంతలు తీసేందుకు ఉపయోగించి మొక్కలు నాటాలన్నారు. పంట సంజీవని కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు నీటి కుంటలను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేసేలా చొరవ చూపాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. 2016-17 వ సంవత్సరం మంజూరు చేసిన ఇళ్లన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు వెంకటేశ్వర్లు, నాగభూషణం, జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ, జేడీఏ శ్రీరామమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హరేరాంనాయక్, ఆర్‌డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

టెలికాన్ఫరెన్స్‌కు హాజరుకాకపోవడమే కారణం

జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌కు మడకశిర తహసీల్దార్ హరిలాల్‌నాయక్, ఈఓఆర్‌డీ సుహాసినమ్మ హాజరు కాలేదు. ఈ కారణంగానే కలెక్టర్ వారిని సస్పెండ్ చేశారు. తాను నిర్వహించే టెలికాన్ఫరెన్స్‌పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమయానికి హాజరు కాకపోవడం, చర్చల్లో పాల్గొనకపోవడం తదితర అంశాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టెలికాన్ఫరెన్స్ సమయంలో మడకశిర తహసీల్దార్ హరిలాల్‌నాయక్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రింగ్‌రోడ్డు, రైల్వే భూములకు సంబంధించి నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఇందులో తహసీల్దార్‌తోపాటు నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అయితే టెలికాన్ఫరెన్స్‌కు ముందస్తు సమాచారం అందించినా హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేసినట్లు సమాచారం.



హార్మర్ బేసిక్ కోర్సులో ప్రతిభ కనబరిచిన ఏఆర్‌కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

హార్మర్ బేసిక్ కోర్సులో జిల్లాకు రెండు పతకాలు

ఎస్పీ అభినందన

ఆంధ్రజ్యోతి, అనంతపురం: పోలీసులు ఉపయోగించే ఆయుధాల పనితీరు, మరమ్మతులపై భారత ఆర్మీ శిక్షణ ఇచ్చే హార్మర్ బేసిక్ కోర్సులో జిల్లాకు రెండు పతకాలు లభించాయి. హార్మర్ బేసిక్ కోర్సు క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ విభాగాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి రెండు పతకాలు సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పురందర్‌కుమార్‌ను జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. సికింద్రాబాద్‌లోని భారత ఆర్మీ ఆధ్వర్యంలో హార్మర్ బేసిక్ కోర్సుపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల సిబ్బందికి ఏడాది పాటు శిక్షణ ఇచ్చారు. జిల్లా నుంచి ఏఆర్ కానిస్టేబుల్ పురందర్‌కుమార్ వెళ్లారు. ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, బోల్ట్ యాక్షన్, ఏకే 47, కార్బన్, 9 ఎంఎం పిస్టల్ ఇలా 22రకాల ఆయుధాల పనితీరు, మరమ్మతులపై అవగాహన కల్పించారు. ఇందులో పురందర్‌కుమార్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి రెండు పతకాలు సాధించారు. ఈ పతకాలను పురందర్‌కుమార్ మెడలో వేసి ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్‌నాయక్ పాల్గొన్నారు.

సెమీస్‌లోకి అనంతపురం, కడప, విశాఖపట్నం, చిత్తూరు జట్లు

ఆంధ్రా అండర్ 14 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నీ

అనంతపురం స్పోర్ట్స్: ఆంధ్రా అండర్ 14 సబ్ ఫుట్‌బాల్ టోర్నీ రెండవ రోజు పోటీల్లో విజయం సాధించిన అనంతపురం, విశాఖపట్నం, చిత్తూరు, కడప జట్లు సెమీస్‌కు చేరాయి. స్థానిక అనంత క్రీడాగ్రామంలో మంగళవారం రెండవరోజు లీగ్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. స్కోర్ వివరాలిలా ఉన్నాయి. అనంతపురం నెల్లూరు జట్ల మధ్య ఏకపక్షంగా సాగిన పోటీలో 7-1 గోల్స్ తేడాతో అనంతపురం జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌కు శ్రీకాకుళం జట్టు గైర్హాజరు కావడంతో అనంతపురం జట్టు సెమీస్‌కు చేరింది. గుంటూరు, విజయనగరం జట్ల మధ్య పోటీలో గుంటూరు జట్టు 3-0 గోల్స్ తేడాతో గెలుపుసాధించింది. చిత్తూరు, ప్రకాశం జట్లు తలపడగా చిత్తూరు జట్టు 17-0 గోల్స్ తేడాతో విజయం సాధించి సెమీస్‌కు చేరింది. అలాగే తూర్పు గోదావరి, కడప జట్లు తలపడగా కడప జట్టు 5-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. విశాఖపట్నం, కర్నూలు జట్లు పోటీపడగా.. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో 1-0 గోల్స్‌తో విశాఖపట్నం జట్టు గెలుపు సాధించింది. బుధవారం ఉదయం సెమీస్‌లో అనంతపురం, కడప జట్లు, మరో సెమీస్‌లో విశాఖపట్నం, చిత్తూరు జట్లు పోటీపడనున్నాయి. పోటీలను ఏపీ ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి నాగరాజు పర్యవేక్షించారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో కొనసాగిన తనిఖీలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: అనంత పోలీసు శిక్షణ కళాశాల ఆవరణలోని ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కార్యాలయంలో కమాండెంట్ జగదీశ్‌కుమార్ రెండోరోజు తనిఖీలు కొనసాగించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన మంగళవారం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఎమ్టీ విభాగంలో 250 వాహనాల పనితీరు, ఖర్చులకు సంబంధించిన రికార్డులు, బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాల ఖర్చుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయుధాల పనితీరును సంబంధిత పర్యవేక్షకులతో ఆరా తీశారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ దస్తగిరి, బెటాలియన్ అధికారులు కేవీబీ వర్మ, రఘురామయ్య, జేపీ మల్లికార్జున పాల్గొన్నారు.

హెచ్చెల్సీకి నీటి విడుదల

ఇప్పట్లో లేనట్లే..!

- **ఇరు రాష్ట్రాల ఇండెంట్ వచ్చాకే నిర్ణయం**
- **ఒకే ఇండెంట్‌పై నీరందించలేని వైనం**
- **ముందుకు రాని కర్ణాటక**
- **ఒత్తిడి తెస్తున్న అనంత ఎస్ఈ**
- **వారం రోజులు ఆగాలంటున్న బోర్డు అధికారులు**

రాయదుర్గం: తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ)కు నీటి విడుదల ఇప్పట్లో లేనట్లేననే సంకేతాలందుతున్నాయి. 25 నుంచి 30వ తేదీ మధ్య కర్ణాటక ఇండెం ట్ అందించాక నీరు విడుదల చేయాలని బోర్డు అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. 22వ తేదీ నుంచే నీరు విడుదల చేయాలని ఇప్పటికే అనంతపురం ఎస్ఈ శేషగిరిరావు బోర్డుకు ఇండెంట్ సమర్పించారు. అంతేకాకుండా వెంటనే నీరు విడుదల చేయాలని బోర్డుపై ఒత్తిడి కూడా తెస్తున్నారు. జిల్లాలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తుంగభద్ర జలాలే శరణ్యమంటూ సమస్య తీవ్రతను బోర్డు దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ నీటి విడుదలకు బోర్డు అధికారులు ససేమిరా అంటున్నట్లు తెలిసింది. ముఖ్యంగా కర్ణాటక తన వాటా నీటిని తీసుకునేంత వరకు ఆంధ్ర ఇండెంట్ అందించే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బోర్డు అధికారులు కర్ణాటకపై కూడా వాటా నీరు పొందాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు వారు ఇండెంట్ సమర్పించకపోవడంతో నీటి విడుదలపై సందిగ్ధ పరిస్థితి నెలకొంది. ఇరురాష్ట్రాల వాటా నీటినీ ఒకేసారి విడుదల చేస్తేనే సునాయాసంగా ఉంటుందనే యోచనతో బోర్డు ఉందనే వాదన వినిపిస్తోంది.

ఆంధ్ర ఇండెంట్ నీటిని విడుదల చేస్తే నష్టాలు

హెచ్చెల్సీకి కేవలం ఆంధ్ర ఇండెంట్‌పై రోజుకు 500 క్యూసెక్కుల ప్రకారం నీరు విడుదల చేసినా నీటి నష్టాలు అధికంగానే ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఇరురాష్ట్రాలు వారి వారి వాటా నీటిని పొందేందుకు ఇండెంట్లు సమర్పిస్తే ఇరువురికీ కలిపి మూడు వేల క్యూసెక్కుల వరకు నీరు విడుదల చేస్తారు. దీంతో నష్టాలు రెండు రాష్ట్రాల నిష్పత్తి మేరకు ఉంటాయి. కానీ కేవలం ఆంధ్ర వాటా నీటిని మాత్రమే తీసుకుంటే నష్టాలన్నీ ఆ రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. పైగా ఆంధ్ర సరిహద్దు (105వ కిలోమీటర్) వద్ద నీటి లెక్కింపు ఉంటుంది. కేవలం ఆంధ్ర ఇండెంట్ నీరు మాత్రమే విడుదల చేస్తే డ్యామ్ హెడ్‌లోని 0/0 కిలోమీటర్ వద్దనే నీటి లెక్కింపు చేస్తారు. దీంతో 105 కిలోమీటర్ల మేర ప్రవహించే నీరు.. చౌర్యం జరిగినా, నష్టం వాటిల్లినా ఆంధ్రనే భరించాల్సి ఉంటుంది. కర్ణాటకలో 105 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 15 డిస్ట్రిబ్యూటరీలు దాటుకుని నీరు సరిహద్దు వరకు చేరుకునే పాటికి కనీసం వారం రో జులు పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో డ్యామ్ హెడ్‌లో 500 క్యూసెక్కుల ప్రకారం రోజూ విడుదల చేసినా.. అందులో 200 క్యూసెక్కుల వరకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా చౌర్యం జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మిగతా 300 క్యూసెక్కుల నీరు రోజూ కాలువను తడుపుకుంటూ వస్తే.. ఆరు రోజులకు ఆంధ్ర సరిహద్దుకు చేరుకోవచ్చునని భావిస్తున్నారు. ఒకవేళ వెయ్యి క్యూసెక్కులకు పైగా నీరు విడుదల చేసుకున్నా నష్టాలు, జలచౌర్యం కూడా భారీగానే ఉంటాయని అంచనా వేస్తున్నారు. దీంతో కర్ణాటక ఇండెంట్ అందే వరకు ఆగితే ఒక టీఎంసీ దాకా చౌర్యం, నష్టాల నుంచి నియంత్రణ చేసుకోవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు.

కర్ణాటక ఇండెంట్ కోసం నిరీక్షిస్తున్న బోర్డు

హెచ్చెల్సీ ద్వారా ఇరు రాష్ట్రాలు ఒకే సారి నీరు పొందేందుకు వీలుగా బోర్డు అధికారులు ఇండెంట్ కోసం కర్ణాటకపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. కర్ణాటకలోని సండూరు, దరోజీ, బళ్లారి ప్రాంతాలకు తాగునీటి అవసరాల కోసం ఇండెంట్ ఇచ్చేలా కలెక్టర్‌ను ఒప్పించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కర్ణాటకలోని 105 కిలోమీటర్ల మేరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీల కింద ఆయకట్టు పొలాలు సాగు చేసుకునేందుకు వరి నారు సిద్ధం చేసుకున్న రైతులు ఒక వైపు తమ పొలాలకు నీరు విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. 30న కర్ణాటకలో జరిగే ఐసీసీ సమావేశంలో ఆయకట్టుకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకోనుండడంతో అదేరోజు ఇండెంట్ సమర్పించే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు. దీంతో 30వ తేదీ వరకు నీటి విడుదల ఉండక పోవచ్చుననే వాదన వినిపిస్తోంది. మరోవైపు కర్ణాటకలో తాగునీటి అవసరాల కోసం బళ్లారి కలెక్టర్ ముందస్తుగా ఇండెంట్ ఇస్తే ఐసీసీ సమావేశంతో నిమిత్తం లేకుండా నీరు విడుదల చేయాలని బోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. తాగునీటి అవసరాల కోసం నీటిని ఎక్కువ మోతాదులో ఇరు రాష్ట్రాలకూ సమానంగా నష్టాలు లేకుండా అందించాలనే లక్ష్యంతో బోర్డు అంచనా వేసి ఆంధ్ర ఇండెంట్‌తో పాటు కర్ణాటక ఇండెంట్ కోసం నిరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో 25వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య నీటి విడుదల ఉంటుందని బోర్డు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

బాలింతలను ఇబ్బంది పెట్టకండి

- **తక్షణమే మరిన్ని పడకలు ఏర్పాటు చేయండి**
- **వసతుల కల్పనపై నిర్లక్ష్యం తగదు**
- **మంత్రి పరిటాల సునీత ఆదేశాలు**

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం వైద్యం: ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంటే.. ఆస్పత్రుల్లో సరైన వసతులు కల్పించకుండా బాలింతలను ఇబ్బందులకు గురి చేయడం తగదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అధికారుల చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారులను ఆమె ఆదేశించారు. 'అయ్యో పాపం.. బాలింతలకు ఎంత కష్టం!' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆమె సీరియస్‌గా స్పందించారు. నగరంలోని తమ స్వగృహానికి మంగళవారం రాత్రి ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావును పిలిపించి చర్చించారు. ఆస్పత్రిలో గర్భిణిలు, బాలింతలకు తగిన వసతులు కల్పించడంలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. బాలింతలకు తగిన పడకలు, తదితర వసతులు కల్పించకుండా ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్ధతి కాదని, తక్షణమే వారికి తగిన పడకలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణతో మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు వైద్యసేవలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మాతా శిశుమరణాలు సంభవించకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై టెలికాన్ఫరెన్స్

రామగిరి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పేరూరు కాంప్లెక్స్ పరిధిలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ చివరి వారం లేదా అక్టోబర్ మొదటి వారంలో సర్వే జరగనుందన్నారు. 3, 5, 8 తరగతులకు గణితం, తెలుగు, ఇంగ్లీష్ పరీక్షిస్తామన్నారు. ప్రశ్నపత్రం తెలుగులో 15, గణితం 15, ఇంగ్లీష్ 15 ప్రశ్నలు ఉంటాయని, పాఠ్యాంశాల ఆధారంగా ఉండవని కాన్ఫరెన్స్‌లో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరంలో ప్రభుత్వ డెయిరీ విజయ పాల అమ్మకాలు : డీడీ

రాప్తాడు: అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ డెయిరీ విజయ పాలు అమ్ముతున్నట్లు డెయిరీ డీడీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పలు ప్రాంతాల్లో 200 లీటర్లకు పైగా పాలు విక్రయించినట్లు తెలిపారు. నగరంలోని విజయనగర్ కాలనీ, రామచంద్రనగర్, కలెక్టరేట్ రోడ్డు, కోర్టురోడ్డు, గుత్తిరోడ్డు, పాతవూరు, లక్ష్మీనగర్, సంఘమేశ్‌నగర్, ఏపీపీ ఆఫీసు, లలిత కళాపరిషత్, విజయ క్లాత్ సెంటర్, నీలిమా థియేటర్, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో డెయిరీ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకూ పాల పాకెట్లను విక్రయిస్తారన్నారు. ప్రజలు స్వచ్ఛమైన ప్రభుత్వ డెయిరీ విజయ పాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కస్తూర్బా విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం మండలం పరిధిలోని మహాత్మ గాంధీ, కస్తూర్బా పాఠశాలల్లోని విద్యార్థులకు ఎస్ఐ జగదీష్ మంగళవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలపై ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు: నియోజకవర్గంలోని రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం డిమాండ్ చేసింది. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సదస్సులో నాయకులు మాట్లాడారు. కూలీలకు పనులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాముడు, శివశంకర్, శివ, రామయ్య పాల్గొన్నారు.

చైతన్య స్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని చైతన్య స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ నారాయణస్వామి పాఠశాల విద్యార్థులకు టీకా వేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామపంచాయితీ ఎన్ఆర్ కాలనీలో మంగళవారం వర్షం కోసం పూజలు నిర్వహించారు. బొడ్రాయికి 101 బిందెల నీటితో అభిషేకం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీరాములు, పాలుపెద్దన్న, కుమ్మర వెంకటేశ్, నారాయణమ్మ, బొజ్జన్న, లింగన్న, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పంట వేయని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనాలు

కనగానపల్లి: ఖరీఫ్‌లో పంట సాగు చేయని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనాలు అందిస్తున్నట్లు ఏఓ జగదీశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తనాలైన అలసంద, పెసర, జొన్న, ఉలవలను ఉచితంగా అందిస్తోందన్నారు. ఇదివరకు వేరుశనగ, కంది ఇతర పంటలు సాగు చేయని రైతులకు మాత్రమే అందిస్తామన్నారు. ఇప్పటికే ఉలవలు గోదాముకు చేరుకున్నాయని, మిగిలిన ప్రత్యామ్నాయ విత్తనాలు కూడా వచ్చిన వెంటనే గ్రామాల వారిగా తేదీలు ప్రకటించి పంపిణీ చేస్తామన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని తాటిచెర్ల, రాచానపల్లి, సోములదొడ్డి, నారాయణపురం గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ మంగళవారం స్థానిక డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. 550 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఏఓ వాసుప్రకాశ్ తెలిపారు. ఎక్కువగా అలసంద, పెసలు, ఉలవలు రైతులు తీసుకెళ్లినట్లు తెలిపారు. బుధవారం కురుగుంట, కామారుపల్లి, సజ్జలకాల్వ, కందుకూరు, జంగాలపల్లి, గొళ్లపల్లి గ్రామాల రైతులకు విత్తనాల పంపిణీ చేస్తామన్నారు.


కనగానపల్లి గోదాముకు చేరుకున్న ఉలవలు

అర్హులకు సబ్సిడీ రుణాల మంజూరు : ఎంపీడీఓ

రాప్తాడు: అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బండమీదపల్లి, గాండ్లపర్తి, మామిళ్ళపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పేదల జీవనోపాధులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ రుణాలు అర్హులకు అందిస్తామన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు 200 మందికి పైగా లబ్ధిదారులు హాజరయ్యారన్నారు. బుధవారం రాప్తాడు, హంపాపురం, గొందిరెడ్డిపల్లి కెనరాబ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు సుబ్రహ్మణ్యం, రంగస్వామి పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు


అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఓబులమ్మ తెలిపారు.

రామగిరి: మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం రుణమేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎంపీడీఓ పూలనరసింహులు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు తప్పక హాజరుకావాలన్నారు. అభ్యర్థులు సంబంధిత అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

కనగానపల్లి: రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కుళ్లాయిస్వామి మంగళవారం తెలిపారు. కనగానపల్లి ఎస్‌బీఐ, కేఏన్.పాళ్యం, భానుకోట ఏపీజీబీ శాఖల పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుపత్రం, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో తప్పక హాజరుకావాలని కోరారు.

గుండెపోటుతో కార్పొరేటర్ నరసింహులు మృతి

అనంతపురం కార్పొరేషన్: నగర పాలక సంస్థ 34వ డివిజన్ కార్పొరేటర్ నరసింహులు మంగళవారం ఆకస్మికంగా అనారోగ్యంతో మృతి చెందారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా కార్పొరేటర్ నరసింహులుకు పేరుంది. అయితే ఆయన గత కొంతకాలంగా గుండె నొప్పితో బాధపడుతున్నారు. ఇటీవల మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లి వచ్చారు. నరసింహులు మృతి విషయం తెలుసుకున్న కార్పొరేటర్లు భౌతికకాయానికి నివాళులర్పించారు. మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు సరిపూటి రమణ, నటేష్ చౌదరి, విజయశ్రీ, హేమలత, మాజీ కార్పొరేటర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. బుధవారం అంత్యక్రియలు ఉంటాయని కుటుంబసభ్యులు తెలిపారు.


కార్పొరేటర్ నరసింహులు (ఫైల్)

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డీపీఓ

రాప్తాడు: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా పంచాయితీ అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాప్తాడులో పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓఆర్డీ సుమలత, పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పంచాయితీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

'సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదు'

అనంతపురం సెంట్రల్: సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి క్రిష్టయ్య యాదవ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ తపాలఉద్యోగుల సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా క్రిష్టయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారులు సిబ్బందిని బెదిరించి సమ్మెను నీరుగార్చాలని చూడటం సరికాదన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ నెల 24న జిల్లాలోని 86 సబ్‌పోస్టల్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

మట్టి వినాయకులే శ్రేయస్కరం

అనంతపురం జిల్లా పరిషత్తు : వినాయక చవితి పర్వదిన సందర్భంగా మట్టి విగ్రహాలను వినియోగించడమే శ్రేయస్కరమని ఎమ్‌రాల్డ్ రమణ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్‌రాల్డ్ రెస్టారెంట్ ఆవరణంలో పలువురు మహిళలకు మట్టివిగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ... ప్రతి ఏడాది మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం సాంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్నామన్నారు. ఇందులో భాగానే ఈ ఏడాది మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఆ మేరకు 2వేల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

రోగుల స్వస్థతకు ప్రత్యేక ప్రార్థనలు

అనంతపురం ప్రెస్‌క్లబ్: అనేక రోగాలతో, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, దీన జనులకు దేవుని మహిమ ద్వారా స్వస్థత కలగాలని నగరంలోని జీసెస్ కంపాషన్ చర్చ్‌లో పాస్టర్ మోసెస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభువును పాటల ద్వారా మహిమ పరుస్తూ, క్రీస్తు భక్తి గీతాలు ఆలకించారు. అనంతరం రోగాలతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఆత్మకూరు: పాఠశాలల్లో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కందుల ఓబులపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్‌పేట్‌లో కులశేఖర్‌రెడ్డికి...

అనంతపురం అర్బన్: సీనియర్ ఉపాధ్యాయుడు ఏపీటీఎఫ్(హెచ్) జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో పామిడి మండలం ఖాదర్‌పేట నుంచి గార్లదిన్నె మండలం కల్లూరుకు బదిలీ అయ్యారు. దీంతో మంగళవారం ఖాదర్‌పేట్‌లో ఆయనకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రుల బాధ్యత కీలకం

చెన్నేకొత్తపల్లి: పిల్లలను కేవలం పాఠశాలల్లో, వసతిగృహాల్లో చేర్పించినంత మాత్రాన తమ బాధ్యత ముగిసినట్టు కాదని, విద్యాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని సీకే.పల్లి హెచ్ఎం వెంకటేశ్వర్‌ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బీసీ సంక్షేమ వసతిగృహంలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వార్డెన్ నారాయణనాయక్ అధ్యక్షత వహించారు. ఇప్పటికే వరుసగా రెండేళ్లుగా 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు.

రోడ్డు భద్రతా కరపత్రాల పంపిణీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా అనంతపురం రూరల్ పోలీసులు మంగళవారం రోడ్డు భద్రతా కరపత్రాలను వాహనదారులకు పంపిణీ చేశారు. సీఐ క్రిష్ణమోహన్ ఆధ్వర్యంలో ఎస్ఐ జగదీష్ సిబ్బందితో కలిసి ఆలమూరు రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు, ఆటోడ్రైవర్లకు కరపత్రాలు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇదే క్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, ఓవర్‌లోడ్ వాహనదారులపై జరిమానాలు విధించారు. పది వాహనాలను ప్రాంతీయ రవాణా శాఖాధికారులకు అప్పజెప్పారు. రూ.3,700లు జరిమానా విధించారు.

సమస్యాత్మక గ్రామాలకు అనుమతి నిరాకరణ : సీఐ

కనగానపల్లి: సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు నిరాకరించినట్టు రామగిరి సీఐ యుగంధర్ పేర్కొన్నారు. కనగానపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన మంగళవారం తనిఖీ చేసి శాంతిభద్రతలపై ఎస్ఐ రామారావుతో ఆరా తీశారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. గొడవలు, అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాప్తాడు: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసులు అనుమతి పొందాలని ఎస్ఐ ధరణిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోకొన్ని గొడవలు, ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలన్నారు. అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

సినిమా గైడ్
ఉరవకొండ
మల్లేశ్వరి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : జయ జానకి నాయక
బాలాజీ : నేనే రాజు నేనే మంత్రి

రంగస్థల నాటకంలో ప్రతిభా అవార్డు అందుకున్న వెంకటేశ్

కూడేరు: కూడేరుకు చెందిన బాట వెంకటేష్ రంగస్థల నాటకంలో ప్రతిభా అవార్డు అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పౌరాణిక నాటకోత్సవం సందర్భంగా జరిగిన నాటక ప్రదర్శన గాయోపాఖ్యాణం సీనులో కృష్ణుడి పాత్రలో బాట వెంకటేశ్ ప్రతిభ కనపర్చారు. దీంతో అవార్డును గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మోద్దీన్ అందజేసినట్లు ఆయన తెలిపారు

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

విడపనకల్లు: మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ఎంపీపీ ప్రతాప్‌నాయుడు ఆధ్వర్యంలో యునిఫాం, నోటు పుస్తకాలు, దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వసతి గృహాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాలికలకు బాల్య వివాహాలు చేయకుండా విద్య విషయమై ఆలోచించి అర్థాంతరంగా చదువు ఆపించకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు. పేద విద్యార్థినులు ఎవ్వరైనా వసతి గృహంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకుంటే సీటు ఏర్పాటు చేసే బాధ్యత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లక్ష్మీనారాయణమ్మ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది: కాంగ్రెస్

ఉరవకొండ: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో వైసీపీ నాయకులు టీడీపీ, కాంగ్రెస్ కుమ్మకయ్యాయని వైసీపీ నాయకులు పేర్కొనడం తగదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వసికెరి రమేశ్ పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, కాంగ్రెస్ కుమ్మకయ్యాయని భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనందరాజ్, రాజశేఖర్, నగేశ్, శీన, రామకృష్ణ పాల్గొన్నారు.

కొర్రకోడులో వైద్యసేవలు

కూడేరు: కొర్రకోడు గ్రామంలో విషజ్వరాలు బారినపడ్డ రోగులకు వైద్య సేవలు ముమ్మరం చేశారు. మంగళవారం గ్రామంలో వైద్య బృందం ఇంటింటికి వెళ్ళి దోమల నివారణ, నీటి నిల్వలు, అపరిశుభ్రత తదితర అంశాలపై ప్రచారం చేయిస్తూ దోమలు నిల్వఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌తోపాటూ వేస్ట్‌ఆయిల్ చల్లారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా శ్రీరాములు

కూడేరు: ఎమ్మార్పీఎస్ మండల అధక్షుడిగా చోళసముద్రం శ్రీరాములను ఎంపిక చేశారు. మంగళవారం కూడేరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు హాజరై జిల్లా కమిటీ అదేశాల మేరకు మండల కమిటీ ఎంపిక చేశారు. గతంలో ఉన్న కమిటీ రద్దుచేశామని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మన్న తెలిపారు.

ఆటో బోల్తా: ముగ్గురు కూలీలకు గాయాలు

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామ సమీపంలోని హనుమంతు రాయుడు దేవాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడి ముగ్గురు గాయపడ్డారు. కొనకొండ్ల గ్రామానికి చెందిన మహిళలలు పొలం పనులకు వెళ్ళి ఆటోలో గ్రామానికి వస్తుండగా ఆటో టైర్ పంచర్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో సుంకమ్మ, భూలక్ష్మి, ఆటో డ్రైవర్ అర్జున్ గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనం ద్వారా గుంతకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీబీఎస్ సిలబస్‌పై అవగాహన

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీబీఎస్ సిలబస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ కౌన్సిలర్లకు సీబీఎస్ సిలబస్‌పై మధ్యాహ్నం 12 గంటలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించుకోవాలి

ఉరవకొండ: రుబెల్లా, మీజిల్స్ టీకాలను పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని వైద్యుడు ఎర్రిస్వామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలపై అవగాహన కల్పించారు. వ్యాధుల నుంచి చిన్నారులు ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.

తక్షణ ఆర్థికసాయం పంపిణీ

బెళుగుప్ప: మండల కేంద్రానికి చెందిన కురుబ లక్ష్మీదేవి కళ్యాణదుర్గం మండలం చాపిరి వద్ద ద్విచక్ర వాహనం పైనుంచి పడి మృతిచెందింది. బాధిత కుటుంబానికి వెలు గు అధికారులు తక్షణ ఆర్థికసాయం కింద రూ. 5వేల నగదును అందజేశారు. ఎంపీటీసీ కెంచి రాముడు, వెలుగు ఏపీఎం నాగేంద్ర, మ హి ళా సంఘం అధ్యక్షురాలు ఎర్రమ్మ, టీడీపీ నాయకులు చంద్ర, తదితరులు మృతురాలి భర్త తిప్పేస్వామికి ఆర్థికసాయాన్ని అందించారు. చంద్రన్న బీమా కింద మిగిలిన రూ. 25వేలను త్వరలోనే బాధితుల బ్యాంకు ఖాతాలోకి జమచేయడం జరుగుతుందని ఏపీఎం నాగేంద్ర తెలిపారు.

ఘనంగా మారెమ్మ దేవతకు పూజలు

బెళుగుప్ప: మండలంలో గ్రామ దేవత అయిన మారెమ్మ దేవతకు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కర్ణాటకలోని గౌరసంద్రం మారెమ్మ జాతరను పురస్కరించుకుని మండలవ్యాప్తంగా ఈ పూజలు చేశారు. బెళుగుప్ప, రామసాగరం, ఎర్రగుడి, కాలువపల్లి, విరుపాపల్లి, గుండ్లపల్లి, తదితర గ్రామాల్లో ఘనంగా మారెమ్మ దేవతకు పూజలు నిర్వహించారు. బెళుగుప్పలోని గౌరసంద్రం మారెమ్మకు ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మధ్యాహ్నం భక్తులు బోనాలతో వెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమంతో పాటు తీర్థ ప్రసాదాల వినియోగంతో గౌరసంద్రం మారెమ్మ



ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పూజలు ముగిశాయి. జాతరకు పెద్దఎత్తున భక్తులు గౌరసంద్రంకు తరలివెళ్లారు.

తెరచి ఉన్న బోర్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఉరవకొండ: తెరచి ఉన్న బోర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచు పయ్యావుల వెంకటేశ్ ప్రభు పేర్కొన్నారు. మండలంలోని కౌకుంట్ల గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తెరచి ఉన్న బోర్లను మూసివేయండి మన చిన్నారుల ప్రాణాలను కాపాడండి అంటూ మంగళవారం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల హర్షం

ఉరవకొండ: ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రోడ్లు భవనాల వసతి గృహంలో ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు భాస్కర్, మైనుద్దీన్, నిజాముద్దీన్, రఘునాథరెడ్డి, పాపిరెడ్డి, కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

బస్సు సర్వీసు కోసం రాస్తారోకో

విడపనకల్లు: ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలంటూ 67వ జాతీయ రహదారిపై విద్యార్థులు మంగళవా రం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉరవకొండ డిపోకు చెందిన బ స్సు విడపనకల్లు నుంచి గుంతకల్లుకు తిరుగుతోందన్నారు. ఈ బస్సు విడపనకల్లు, ఆర్‌కొట్టాల, గడేకల్లు విద్యార్థులకు సరిపోతుండటంతో పొలికి, పెంచలపాడు, గడేకల్లు విద్యార్థులను ఎక్కించుకోవడం లేదన్నారు. గుంతకల్లు నుంచి బళ్లారికి వెళ్లే ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులను ఎక్కించుకోవడం లేదన్నారు. గుంతకల్లు డిపో నుంచి ఉదయం 9 గంటలకు విద్యార్థులకు ప్రత్యేక బస్సు సర్వీసును నడపాలని కోరారు. డొనేకల్లు, కడదల బెంచి, గడేకల్లు, పెంచలపాడు, పొలికి గ్రామాల విద్యార్థులకు ప్రత్యేక బస్సును నడపాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ఏఎస్ఐ



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ఎర్రిస్వామి అక్కడికి చేరుకుని గుంతకల్లు డిపో మేనేజర్‌తో ఫోన్ ద్వారా చర్చించి బుధవారం నుంచి బస్సును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

విడపనకల్లు: మండలంలో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించే వారు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని పాల్తూరు ఎస్ఐ ఎస్ఎం ఖాన్ పేర్కొన్నారు. పాల్తూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు పూర్తి చిరునామా తెలియజేయాలన్నారు. చవితి సందర్భంగా మైక్‌సెట్ల విద్యుత్ లైట్ల ఏర్పాట్ల విషయం, వినాయక విగ్రహాలను ఎన్నిరోజుల పాటు ప్రతిష్ఠిస్తున్నారు, నిమజ్జనం తేదీతో సహా పూర్తి వివరాలతో పోలీసులకు సమాచారం ఇచ్చి 23వ తేదీలోపు అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక వేడుకల్లో ఎలాంటి అల్లర్లు జరిగినా అనుమతి పొందిన వినాయక కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

వజ్రకరూరు: వినాయక చవితి పండుగను అన్ని గ్రామాల్లో ప్రశాంతగా జరుపుకోవాలని ఎస్ఐ జనార్ధననాయుడు పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వినాయక కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసు స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు.

పంటనష్ట పరిహారం అందించడంలో కాలయాపన తగదు: సీపీఎం

ఉరవకొండ: రైతులకు పంట నష్ట పరిహారం మంజూరైనా మిస్‌మ్యాచ్ పేరుతో వ్యవసాయ అధికారులు కాలయాపన చేస్తున్నారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గవిమఠంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కరువు సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్చెల్సీల ఆధునికీకరణ పనులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో కరువు నెలకొన్నా సహాయక చర్య చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కరువు పరిస్థితి దృష్ట్యా రైతులకు రూ. 5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నియోజకవర్గ కేంద్రాల్లో జీపుజాతాను నిర్వహిస్తున్నట్లు సీపీఎం రైతు సంఘం నాయకుడు మధుసూదన్ తెలిపారు. పంటల బీమా కూడా వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జ్ఞానమూర్తి, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

184 మంది రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

బెళుగుప్ప: ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందించే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను 184 మంది రైతులకు మంగళవారం పంపిణీ చేసినట్లు ఏఓ పృథ్వీసాగర్ తెలిపారు. గతంలో సబ్సిడీ విత్తనాలు పొందని అర్హులైన రైతులందరికీ ప్రస్తుతం ఉచితంగా ఉలవలు, జొన్నలు, జిప్సం పంపిణీ చేస్తున్నామన్నారు. ఒక్కో రైతుకు 25కేజీల ఉలవలు, 4కేజీల జొన్నలు, 200 కేజీల జిప్సం, 20 కేజీల జింక్ సల్ఫేట్‌లు పంపిణీచేశామన్నారు. అర్హులైన వారందరికీ విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓతో పాటు ఎంపీఈఓలు తిమ్మారెడ్డి, సుదర్శన్, వీరాంజినేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు గడేహోతూరు, చిన్నహోతూరు గ్రామాల రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మధుకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతులుపొలాల్లో ఎలాంటి విత్తనాలు సాగు చేయని పొలాల రైతులకు ఉలవలు, పెసలు, అలసందలను పంపిణీ చేశారు. 36 మంది రైతులకు 900 కేజీల



విత్తనాలను పంపిణీచేస్తున్న అధికారులు

విత్తనాలను పంపిణీ చేశారు.

ఉరవకొండ: స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమం మంగళవారం రెండవ రోజు కొనసాగింది. మండలంలోని చిన్నముష్టురు, పెద్ద ముష్టూరు, మో పిడి, ఇంద్రావతి, నింబగళ్లు గ్రామాలకు చెందిన 395 మంది రైతులకు 99.05 క్వింటాళ్ల ఉలవలు, పెసలు, జొన్న, సజ్జ, కొర్రలు అందజేశారు.

కూడేరులో నేటి నుంచి...

కూడేరు: ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగుచేయని రైతులు అంతర పంటలు సాగుచేయడానికి ప్రభుత్వం ఉచితంగా విత్తనాలను పంపిణీ చేస్తోంది. అందుకు అవసరమైన విత్తనాలను నిల్వచేసిన వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం నుంచి పంపిణీ చేస్తామని ఏఓ నాగేంద్ర తెలిపారు. రెవెన్యూ గ్రామాల వారిగా పంపిణీ చేయడం జరుగుతుందని బుధవారం గొట్టుకూరు, బ్రాహ్మణపల్లి, 24న కమ్మూరు, అరవకూరు, 26న ఇప్పేరు, కళగళ్ళ, 28 మరుట్ల, ఉదిరిపికొండ, 29న కొర్రకోడు, ఎంఎం హళ్ళి, 30న తిమ్మాపురం, చోళసముద్రం, జయపురం, 31న కూడేరు రెవెన్యూ గ్రామాల రైతుల కోసం పంపిణీ చేస్తామన్నారు. వేరుశెనగ విత్తనం వేసేన రైతులకు అంతర పంటల సాగు విత్తనాలు ఇవ్వలేదన్నారు. ఉలవలు, పెసులు, అలసందలు అందిస్తామని ఏఓ కార్యాలయంలో పంపిణీ చేస్తామన్నారు.

రేగడికొత్తూరు సమస్యపై కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బుక్కరాయసముద్రం: మండలంలోని రేగడికొత్తూరు గ్రామంలో మొక్కజొన్న విత్తన సమస్యపై ఎట్టకేలకు ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. ఆ గ్రామంలో నాసిరకం, నాణ్యత లేని విత్తనాలతో పంట నష్టపోయిన రైతులపై ఆంధ్రజ్యోతిలో ఇటీవల కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనికి ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తిరుపతి నుంచి మొక్కజొన్న పంటలో అనుభవజ్ఞుడైన వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బారావును పంపించింది. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని రేగడికొత్తూరులో మొక్కజొన్న పంట సాగుచేసిన రైతుల పొలాల్లో ఆయనతో పాటు జిల్లా శాస్త్రవేత్తలు పర్యటించారు. మొక్కజొన్నను క్షుణ్ణంగా పరిశీలించి.. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. చివరికి శ్రేష్ఠ విత్తనం నాసిరకం, నాణ్యత లోపం వల్లే పంట దిగుబడి రాలేదని ప్రాథమికంగా తేల్చి చెప్పారు. అయితే ఈ విత్తనాలు, మొక్కజొన్న కంకులు తీసుకెళ్లి వ్యవసాయ ల్యాబ్‌లో పరిశోధన చేసి ప్రభుత్వానికి తుది నివేదిక అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం అక్కడ సాగుచేసిన విత్తనాలు, మొక్కజొన్న శ్యాంపుల్స్ సేకరించారు. ఈ సందర్భంగా విత్తనాల నాణ్యత లోపం వల్లే ఇలా జరిగిందని, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు ప్రధాన శాస్త్రవేత్త సుబ్బారావుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేలా నివేదిక ఉంటుందన్నారు. ప్రాథమికంగా విత్తనంలో నాణ్యత లేకపోవడం వల్లే ఇలా జరిగిందన్నారు. మరోసారి ల్యాబ్‌లో పరిశోధన చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, పీడీఏ శ్రీనివాసులు, ఏడీఏ విజయ్‌మోహన్‌రావు, ఏఓ చిన్నమ్మ పాల్గొన్నారు.

జడ్పీలో రేపు సంకల్ప పర్వ వేడుకలు

అనంతపురం జిల్లాపరిషత్తు: జడ్పీ ఆధ్వర్యంలో ఈనెల 24న సంకల్ప పర్వ పేరు తో వేడుకలు నిర్వహించనున్నట్లు జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై 75సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పంచాయత్ సమ్మేళన్‌లో భాగంగా సంకల్ప పర్వ వేడుకలు నిర్వహించనున్నామన్నారు. జడ్పీ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్‌సీ)లో ఉదయం 11గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: జయదేవ్
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: ఆనందో బ్రహ్మ
తరంగిణి	: నక్షత్రం
తేజస్విణి	: ప్రతిక్షణం
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: జయ జానకి నాయక
స్వప్న	: గజ్జెల గుర్రం
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: రారండోయ్.. వేడుకచూద్దాం...

నల్ల బ్యాడ్జీలతో డిగ్రీ అధ్యాపకుల నిరసన



ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

అనంతపురం అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ.. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా జిల్లాలోనూ డిగ్రీ అధ్యాపకులు నిరసన తెలియజేశారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొని తమ నిరనన వెలిబుచ్చారు. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల ఎదుట పెద్దఎత్తున అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రంగస్వామి, విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం బాధాకరమన్నారు. ఏడవ వేతన సంఘం సిపార్సులు వెంటనే అమలు చేయాలని, యూజీసీ కమిటీ నివేదికలను బహిర్గత పరచాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపకులు శేషారెడ్డి, అయ్యన్న, శ్రీధర్, సుధాకర్, రంగనాథ్, ఈశ్వర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రైవేటు పాఠశాలల బంద్

కరస్పాండెంట్లపై దాడి అమానుషం

జిల్లా అధ్యక్షుడు కుసుమా పుల్లారెడ్డి

అనంతపురం అర్బన్: కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల కరస్పాండెంట్‌పై జరిగిన దాడి అమానుషమని ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమా పుల్లారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కార్యాయలంలో మంగళవా రం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మాయి మరణించడం బాధాకరమేనన్నారు. దీనికి అనేక కారణాలుంటాయని, ప్రతిదానికీ పాఠశాల యాజమాన్యమే కారణమని ఆరోపించి దాడులు చేయడం సరికాదన్నారు. కర్నూలులో కరస్పాండెంటుపై విచక్షణారహితంగా దాడిచేసి కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్ల భద్రత కోసం చట్టం తీసుకురావాలని కోరుతూ ఈనెల 24వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహించి నిరసన తెలియజేయనున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలోనూ గురువారం పాఠశాలలు బంద్ నిర్వహించనున్నామన్నారు. ఈ నిరసన లో అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు గాజుల చంద్ర, ఇక్బాల్, నాయుడు, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజు, రవిశంకరప్రసాద్, మహేంద్ర, రఘునాథ్, జలీల్, శ్రీనివాసులు, సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామ్మూర్తి, రామ్మోహన్, లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు టీటీడీసీలో జాబ్‌మేళా

అనంతపురం అర్బన్: నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు డీఆర్డీఏ- వెలుగు ఆధ్వర్యంలో ఈనెల 24న స్థానిక టీటీడీసీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్డీఏ పీడీ వెంకటేశ్వర్లు, జేడీఎం సూర్యనారాయణ తెలిపారు. మెడ్‌ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు ఉన్న యువకులు మాత్రమే ఇందుకు అర్హులన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీతోపాటు బీఫార్మసీ చేసిన అ భ్యర్థులు అర్హులన్నారు. జీతం నెలకు రూ. 8200లతో పాటు ఉచిత వసతి కల్పించను న్నారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు బెంగళూరులో ఉద్యోగావకాశాలుంటాయన్నా రు. ఆసక్తి, అర్హత గల వారు గురువారం ఉద యం 10 గంటలకు టీటీడీసీలో జరిగే మే ళాలో పాల్గొనాలన్నారు.

మట్టి వినాయకులనే వాడండి

పర్యావరణం కాపాడండి: శిల్పాకాళేశ్వర్

విద్యార్థులతో భారీ ర్యాలీ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న శిల్పాకాళేశ్వర్, డీఎస్పీ

పెనుకొండ: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలని షిర్డీసాయి గ్లోబల్‌ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్పాకాళేశ్వర్ పేర్కొన్నారు. పీఓపీ విగ్రహాల వల్ల కలిగే అనర్థాలు, మట్టివినాయకుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ పురప్రజలు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ పురవీధుల్లో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ రామ్మూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశానికి శిల్పాకాళేశ్వర్ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా డీఎస్పీ కరీముల్లాషరీఫ్, డీవైఈఓ నాగభూషణం, ప్రిన్సిపాల్ శంకరయ్య, డా.నీలిమా రెడ్డి, టీడీపీ నాయకులు బొక్సంపల్లి రామక్రిష్ణ, సవితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా శిల్పాకాళేశ్వర్ మాట్లాడుతూ మన ఊరు, మనచెరువు, మన నీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పూర్వం మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి 21రకాల పత్రిలతో పూజించి పసుపు కుంకుమలతో చెరువుల్లో నిమజ్జనం చేసేవారన్నారు. దీనివల్ల చెరువులోని మట్టి చెరువులోనే కలిసేదని, ఔషధ గుణాలు కలిగిన పత్రి (ఆకులు) వల్ల నీరు పరిశుభ్రంగా ఉండేదన్నారు. నేడు విషపదార్థాలు కలిగిన రంగు రంగల పీఓపీ విగ్రహాలు వాడుతూ.. వాటిని చెరువులో నిమజ్జనం చేస్తూండడంతో నీటి కాలుష్యం, వాయుకాలుష్యం ఏర్పడి ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. కాబట్టి పీఓపీ విగ్రహాలను నిషేధించి మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!




2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?




మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?



మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ : 1. భవిష్యత్తు 2. రామాయణం 3. అభివృద్ధి 4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. MILK 2. DUTY 3. SALT 4 ROCK

బొమ్మ గీయండి



రంగులద్దండి



దేవుడా..! బతికేదెలా?

నాలుగు నెలలుగా అందని వేతనాలు
ఎస్ఎస్ఏ కార్యాలయానికి పరుగులు
కేజీబీవీ సీఆర్‌టీల లబోదిబో
మండిపడ్డ పీఓ.. విస్తుపోయిన బాధితులు

అనంతపురం అర్బన్: వారు ఉన్నత విద్యావంతులు. బీఈడీలు, పీజీలు చేశారు. ఉద్యోగాలు రాక అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా(కేజీబీవీ)ల్లో సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయుల కంటే ఎక్కువగా కష్టపడి పాఠాలు బోధిస్తున్నారు. కానీ జీతాలు సరిగా అందడం లేదు. నాలుగు నెలలుగా వేతనాల కోసం వారు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయినా కనికరించే నాథుడే కరువయ్యారు. దీంతో 'దేవుడా..! బతికేదెలా?' అంటూ సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) కార్యాలయానికి పరుగులు తీశారు. పీఓను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. అయితే ఓదార్చి వారికి సర్ది చెప్పాల్సిన పీఓ.. వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'ఎలా వస్తారు? మీ సంగతి చూస్తాన'ంటూ హెచ్చరించారు. న్యాయం కోసం వచ్చిన బాధిత సీఆర్‌టీలు బాస్ అరుపులతో విస్తుపోయారు. ఈ సంఘటన మంగళవారం జిల్లా ఎస్ఎస్ఏ కార్యాలయంలో జరిగింది. వివరాలు కింది విధంగా ఉన్నాయి.

ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లాలో 62 కేజీబీవీలు నడుస్తున్నాయి. ఇందులో సుమారు 12,500 మందికి పైగా బాలికలు ఆరు నుంచి పదవ తరగతి వరకూ చదువుకుంటున్నారు. వారికి పాఠాలు చెప్పడానికి అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో సుమారు 450 మంది మహిళా సీఆర్‌టీలను నియమించారు. అయితే వారికి నాలుగు నెలలుగా వేతనాలు రాలేదు. గత విద్యా సంవత్సరం ఏప్రిల్, మే, జూన్, జూలై నెలలకు సంబంధించిన వేతనాలు రావాల్సి ఉంది. దీంతో వారి బతుకులు అగమ్యగోచరంగా మారాయి. ప్రశ్నిస్తే ఉద్యోగాలు ఎక్కడ ఊడతాయోనని భయపడుతూనే.. జీతం రాకపోయినా పని చేసుకుంటూ వెళుతున్నారు. అధికారుల వద్ద సున్నితంగా తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు. అలాంటి సందర్భాల్లో 'అదిగో ఇస్తాం.. ఇదిగో ఇస్తాం' అంటూ సమాధానాలిస్తున్నారు. దీంతో ఎన్ని ఇబ్బందులున్నా పనిచేసుకుంటూ వెళుతున్నారు. ఇలా నాలుగు నెలల వేతనాలు బకాయి పడ్డాయి. దీంతో మంగళవారం నగరంలోని ఎస్ఎస్ఏ కార్యాలయానికి వివిధ కేజీబీవీల సీఆర్‌టీలు తరలివచ్చారు. పీఓ సుబ్రహ్మణ్యంను కలిసి పరిస్థితి వివరించి.. న్యాయం చేయాలని కోరారు. అయితే పీఓ ఆగ్రహం వ్యక్తం చేయడంతో విస్తుపోవడం వారి వంతయింది. ఇక్కడ ఇంకో సమస్య తలెత్తింది. సీఆర్‌టీలను ఏప్రిల్ 29న విధుల నుంచి తప్పించారు. మే 3న తిరిగి రెన్యువల్ చేశారు. మేనెల జీతాలు ఇస్తామని చెప్పి పనిచేయించుకున్నారు. ఇప్పుడు మాత్రం మే నెల జీతం రాదని అధికారులు చెప్పడంతో సీఆర్‌టీలు నివ్వెరపోయారు. ఇతర జిల్లాల్లో మే నెల జీతాలు ఇచ్చారని, ఇక్కడ మాత్రం ఎందుకని ఇవ్వరని ప్రశ్నించారు. కానీ పీఓ మాత్రం రాష్ట్ర శాఖ నుంచి ఎలాంటి ఉత్తర్వు లూ రానందున మే నెల జీతం ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు. పైగా 'మీరు పాఠశాల వదిలి ఇక్కడకి ఎలా వచ్చారు?, మీపై చర్యలు తీసుకుంటాన'ంటూ చిందులేశారు. దీంతో న్యాయం కోసం వచ్చిన మహిళాసీఆర్‌టీలు బాస్ అరుపులతో కంగు తిన్నారు. చేసేదేమీ లేక తిరుగుముఖం పట్టారు. ఇలా సీఆర్‌టీలు జీతాలు అందక తిప్పలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే జీతాలు చెల్లించేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

22-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1618.31	1617.89
సామర్థ్యం (టీఎంసీలు)	53. 77	52. 70
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	4, 327	9, 588
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	700	8, 384





బ్యాంకర్ల సమ్మె సందర్భంగా సిండికేట్ మెయిన్ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న రుషేంద్రబాబు, నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

బ్యాంకులను ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదని జిల్లా బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చి న దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు మంగళవారం జిల్లాలో బ్యాంకులు మూతపడ్డాయి. జిల్లాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, సిండికేట్‌బ్యాంకు తదితర బ్యాంకుల ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా గల బ్యాంకులన్నీ తలుపులు తెరుచుకోలేదు. జిల్లా కేంద్రంలోని సిండికేట్ బ్యాంకు రీజియనల్ కార్యాలయం ఎదుట జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రుషేంద్రబాబు, కార్యదర్శి మున్వర్ బాష ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

విలీనం ఆపి అభివృద్ధికి సహకరించండి
ఏఐబీఈఏ నాయకులు

అలాగే సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. దేశవ్యాప్తంగా 10లక్షల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల దేశాభివృద్ధి కుం టుపడుతుందన్నారు. ప్రజాశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వరంగ బ్యాం కులను ప్రైవేట్ పరం చేసే ఆలోచన విరమించుకోవాలన్నారు. రూ.90లక్షల కోట్ల ప్రజాధనాన్ని దేశ ప్రజల శ్రేయస్సు, దేశాభివృద్ధి కోసం ఖర్చుచేయాలన్నారు. బ్యాంకుల విలీనం అపి ఉన్న వాటిని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రుణాల ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బకాయిలు వసూలు చేయాలన్నారు. నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏ) రద్దు చేయకుండా బ్యాంకుల లాభాలను వాటికి మళ్లించకూడదన్నారు. సర్వీసు చార్జీలు ప్రజలపై మోపకుండా బ్యాంకులే భరించాలన్నారు. అలాగే బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఉద్యోగులపై పని భారం తగ్గించాలన్నారు. పదవీవిరమణ పొందిన వారికి పెన్షన్ అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాదర్‌బాషా, వీర భద్రారెడ్డి, చంద్రశేఖర్, రఘురామ్ యాదవ్, రఘునాథరెడ్డి, అరుణ్ బాబు, శివారెడ్డి, మురళీకృష్ణ, దినకర్, ఎస్ఆర్ కుమార్, చంద్రమోహన్, శశికళ, శిరీష శాంత, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, క్రాంతి, మహ్మద్ అలీ, బయన్న, చరణ్, నాగరాజరావు, శ్రీకాంత్, రమేష్, అబ్దుల్, అరుణ, విరూపాక్షి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యాక్సిన్!



డిగ్రీ విద్యార్థినులకు రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ సుబ్బారావు

ధర్మవరంఅర్బన్: డిగ్రీ విద్యార్థినులకు రుబెల్లా వ్యాక్సిన్ వేయడమేమిటని ఆశ్చర్య పోతున్నారా? అవును..ఆశ్చర్యపోవాల్సిందే..9 నెలల నుంచి 15 సంవత్సరాల వర కు వయస్సున్న పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ వేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ డిగ్రీ విద్యార్థినులకు..అంటే సుమారు 20 సంవత్సరాల వయ స్సున్న వారికి.. రుబెల్లా వ్యాక్సిన్ వేయడమంటే ఎవరికైనా ఆశ్చ ర్యం కలగకుండా ఎలా ఉం టుం ది? స్థానిక శ్రీసాయిడిగ్రీ కళాశాల విద్యార్థినులకు రోటరీ క్లబ్ సహకారంతో యువర్స్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ సుబ్బారావు రుబెల్లా వ్యా క్సిన్ వేశారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ఎలాంటి ప్ర మాదం ఉండదని, అమ్మాయిలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తవని డాక్టర్ సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమం లో యువర్స్‌ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి బండ్లపల్లిరంగనాథం, కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్, డైరెక్టర్లు పోలా ప్రభాకర్, ఎన్ఎంముకర్రం, జయశంకర్, రమణ, కళాశాల ఏఓ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయికుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కియ పనులు వేగవంతం చేయండి: కలెక్టర్

పెనుకొండ రూరల్: కియ కార్లపరిశ్రమకు సంబంధించి భూమి చదును పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. పెనుకొండ మండలం అమ్మవారిపల్లి వద్ద జరుగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కియ కార్లపరిశ్రమ ఏర్పాటు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఫేస్-1, ఫేస్-2 పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం సివిల్ వ ర్కులు జరుగుతున్నాయన్నారు. మిగతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పరిశ్రమకు సంబంధించి టౌన్‌షిప్, శిక్షణ కేంద్రం నిర్మాణం, రైల్వే ట్రాక్ పనులు, ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. పరిశ్రమకు అవసరమైన నీటి కోసం గొల్లపల్లి రిజార్వాయర్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీఐఐసీ జడ్ఎం రఘునాథ్, ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ హసీనాసుల్తానా, ఏపీఐఐసీ డీజీఎం హరినాథ్, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ వీరపాండ్యన్‌కు మ్యాప్‌ను చూపుతున్న అధికారులు

జేఎన్‌టీయూ వీసీ నియామకంపై

ఉత్కంఠ

సీల్డ్ కవర్‌లో పేరు
ముగిసిన సెర్చ్ కమిటీ సమావేశం
ప్రభుత్వానికి ప్రతిపాదన

జేఎన్‌టీయూ: వైస్‌చాన్సలర్ ఎంపిక కోసం సెర్చ్ కమిటీ తన ప్రక్రియ పూర్తి చేసింది. విజయవాడలోని హోటల్ డీ మానర్‌లో మంగళవారం ఉదయం 10.30 గంటలకు సమావేశమైన కమిటీ కేవలం ఒక గంటలోనే సమావేశం ముగించిం ది. సీల్డ్ కవర్‌లో ముగ్గురి పేర్లు భద్రపరిచి ప్రభుత్వ నామినీ ఆదిత్యనాథ్ దాస్‌కు అప్పగించింది. అయితే ఆ ముగ్గురి పేర్లు ఎవరివనేది అధికారికంగా తెలియదు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 28 తరువాత ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి మంత్రి గంటా శ్రీనివాసరావుకు నివేదించనున్నారు. మంత్రి సీల్డ్‌కవర్ తెరిచి నోట్ ఫైల్ త యారు చేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపనున్నారు. కార్యాలయ అధికారులు ముఖ్యమంత్రికి అందజేసిన తరువాత ముగ్గురి పేర్లలో ఒక అభ్యర్థి పేరు టిక్ చేసి ఆ పత్రాన్ని గవర్నర్‌కు పంపనున్నారు. గవర్నర్ పరిశీలించి అధికారికంగా ప్రకటిస్తారు.

వచ్చే నెలాఖరుకు పూర్తి!

విశ్వసనీయ సమాచారం మేరకు బీసీ వర్గాలకు చెందిన ముగ్గురి పేర్లను ఎంపిక చేసినట్లు తెలిసింది. మొత్తమ్మీద సెప్టెంబర్ ఆఖరు నాటికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

నంబులపూలకుంట : మండలంలోని 58 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ఎంఈఓ గోపాల్‌నాయక్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసింది. 1998 మంది విద్యార్థులకు గాను రెండు జతలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపాల్‌నాయక్, శ్రీనివాసులరెడ్డి, రామాంజులు యాదవ్, సోమశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు లేక అవస్థలు

పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు

నల్లచెరువు : మండల పరిధిలోని ఏ గ్రామానికీ ఆర్టీసీ బస్సు లేక పోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం గతంలో ఆర్టీసీ బస్సులు నడిపేవారు. అయితే ప్రస్తుతం ఒక్క బస్సును కూడా నడపడం లేదు. గతంలో కదిరి నుంచి సామచేనుబైలుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. ఇది బాలేపల్లితండా, పీ కొత్తపల్లి, పూలకుంటపల్లి, రాజమోళ్ళపల్లి తండా గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం దాన్ని రద్దు చేశారు. ఈ యేడు దాదాపుగా 80 మంది విద్యార్థులు ఆయా గ్రామాల నుంచి కదిరిలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో విద్యను అభ్యశిస్తున్నారు. వారు బస్సు కోసం గ్రామం నుంచి ఎనిమిది కిలోమీటర్లు రావాల్సి వస్తోంది. దీంతో కొందరు నడిచి, మరికొందరు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. సమయానికి ఆటోలు ఉండకపోతే ఆ రోజు వారికి సెలవే. సాయంత్రం వేళలో ఇంటికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ ఇబ్బందులతో కొంతమంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. అలాగే కదిరి - ఓరువాయి బస్సును రద్దు చేయడంతో... పల్లెవాండ్లపల్లి, మల్లిరెడ్డిపల్లి, ఓరువాయి, చెరువువాండ్లపల్లి తదితర గ్రామాల వాసులు, విద్యార్థులు మండల కేంద్రానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కదిరి - ఉబిచెర్ల బస్సు రద్దుతో మారుమూల ప్రాంతాలైన నల్లజోడుపల్లి, సుబ్బరాయునిపల్లి, నడిపల్లి, ఉబిచెర్ల, గోరంట్లపల్లి, గొర్లవాండ్లపల్లి, దామావాండ్లపల్లి, కే పూలకుంట గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. అధిక లోడు ఉంటే తప్ప ఆటోల వారు గ్రామాలకు రావడం లేదు. గత్యంతరం లేక ఆటోల్లో ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. నల్లచెరువులోని ఆదర్శ పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు నెలకు రూ. 600 చెల్లించి ఆ టోల్లో ప్రయాణిస్తున్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో తప్ప ఆపై తమను పట్టించుకో వడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మండలంలోని గ్రామాల కు ఆర్టీసీ బస్సులు నడిచేలా కృషి చేయాలని వారు కోరుతున్నారు.



నడిచి గ్రామానికి వెళ్తున్న దృశ్యం

ఆటోల్లో కళాశాలకు వెళ్తున్నాం



మా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక పోవడంతో ఆటో ల్లో ప్రయాణిస్తున్నాం. సమయానికి ఆటో రాకపోతే ఆ రోజు కళాశాలకు సెలవు పెట్టాల్సి వస్తోంది. మా గ్రామం నుంచి దాదాపుగా 60 మంది వరకు విద్యార్థులు కదిరి కళాశాలలో విద్యనభ్యస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.

- జయప్రకాశ్‌నాయక్, విద్యార్థి బాలేపల్లితండా

రాత్రిళ్లు ఇళ్లకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామానికి ఆర్టీసీ బస్సు రాక పోవడంతో రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అదే విధంగా మా గ్రామం నుండి మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే ఆటోలకు నెలకు రూ. 600 చెల్లించి , వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా లాంటి మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఈశ్వరరెడ్డి, కడపవాండ్లపల్లి

ఆర్టీసీ బస్సు నడపాలి



గతంలో కదిరి నుంచి మా గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం. సాయంత్రం వేళలో ఇళ్లకు చేరుకో వాలంటే ఆటోలకు అధిక చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.

- నరేంద్ర, విద్యార్థి, కే పూలకుంట

లోకల్ గైడ్

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.20, టమోటా 40, బెండ 30, బీరకాయ 22, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, క్యాప్సికమ్ 60, ఉల్లిపాయలు 30

కదిరి సినిమాలు

సంగం - లై, రాధిక - నేనే రాజు నేనే మంత్రి

వేమల - ఆనందో బ్రహ్మ, మౌనిక - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా బుధవారం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

అంగన్‌వాడీ చిన్నారులకు ఎంఆర్ టీకాలు



చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కదిరిటౌన్ : కదిరి పట్టణంలోని నిజావలి కాలనీ సెక్టార్‌కు చెందిన గంగిరెడ్డి కాలనీ, ఖాజానగర్, షహమీరియావీధి అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం బాల, బాలికలకు వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు యశోద, జంషీద మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల బాల, బాలికలకు మీజిల్స్ , రుబెల్లా వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రొద్దం సత్తార్, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, మోక్షప్రియ, షాహీన్‌తాజ్, ఆయాలు భూదేవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు బ్లూమూన్ విద్యార్థిని ఎంపిక



విద్యార్థిని గంగోత్రిని అభినందిస్తున్న బ్లూమూన్‌స్కూల్ చైర్మన్ తదితరులు

కదిరిఅర్బన్ : కేరళ రాష్ట్రంలో సెప్టెంబర్ 2నుంచి 7 వరకు జరిగే జాతీయస్థా యి టెన్నికాయిట్ పోటీలకు కదిరి మండలం కుటాగుళ్ళ వద్ద ఉన్న బ్లూమూన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని గంగోత్రి ఎంపికైంది. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ బాలిక ఇటీవల అదే పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ చూపడంతో సెలెక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎం శివశంకర్, ఇన్‌చార్జ్ రమణ, ప్రధానోపాధ్యాయుడు సురేంద్రరెడ్డి, పీఈటీ రామాంజులు రెడ్డి గంగోత్రిని అభినందించారు.

పట్టణంలో మరో రెండు రోజులు.. మంచినీటి సరఫరా బంద్ : కమిషనర్

కదిరిఅర్బన్ : పట్టణంలో బుధ, గురువారాల్లో మంచినీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ పీ భవానీ ప్రసాద్ తెలిపారు. పార్నపల్లి రిజర్వాయర్‌లోని ఇన్‌టేక్‌వెల్‌లో మరమ్మతులు జరుగుతున్నందున తలెత్తిన ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నీటిని పొదుపుగా వాడి వృథాను అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి : సీపీఎం

కదిరిఅర్బన్ : పట్టణంలో 20 రోజులుగా మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్యాంకర్ల ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం వినాయక చవితి, బక్రీద్ పండుగల సం దర్భంగా మంచినీటి కోసం పట్టణ ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు జీఎల్ నరసింహులు, రామక్రిష్ణ, హరినాథ్‌రెడ్డి, ఫాజిల్, నారాయణ, క్రిష్టానాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

కదిరిటౌన్ : ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, చిరంజీవి అభిమానులు 15 మంది రక్తదానం చేశారు. ప్రతి యేటా చిరంజీవి పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఇలియాజ్, అభిమానులు సురేష్‌కుమార్, వడె రవికుమార్, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రక్త దానం చేస్తున్న చిరంజీవి ఫ్యాన్స్

30 పడకల వైద్యశాలకు భూసర్వే



ప్రభుత్వాసుపత్రి స్థలాన్ని సర్వే చేస్తున్న దృశ్యం

తలుపుల : మండలకేంద్రానికి మంజూరైన 30 పడకల వైద్యశాల నిర్మాణా నికిగాను మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరభద్రారెడ్డి ఆధ్వ ర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో భూసర్వే చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికిగాను 3.50 ఎకరాల స్థలం కావాలన్నారు. భూసర్వేలో సర్వే నెం.1125లో 1.08 ఎకరాలలో ప్రభుత్వ వైద్యశాల, సర్వేనెం.1139-2బీలోని 0.70 ఎకరాలలో ప్రభుత్వ వైద్య సిబ్బంది క్వార్టర్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ స్థలం చాలక పోవడంతో టీ రెడ్డివారిపల్లి, గంజివారిపల్లి రోడ్డులోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి 3.50 ఎకరాల స్థలాన్ని ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సలీంబాషా, వైద్య సిబ్బంది, ప్రభాకర్, రామచంద్ర, రాజేంద్ర, టీడీపీ నాయకులు మహేశ్వర, లగిడి జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

'విందాం.. నేర్చుకుందాం' అమలు చేయాలి

గాండ్లపెంట : పాఠశాలల్లో 'విందాం... నేర్చుకుందాం' అనే కార్యక్రమాన్ని తప్పక చేపట్టాలని ఎంఈఓ బీ క్రిష్ణానాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎమ్మార్సీలో ఆయన మంగళవారం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. వారంలో నాలుగు రోజులు ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు విందాం... నేర్చుకుందాం కార్యక్రమం రేడియోల్లో ప్రసారమవుతుందన్నారు. ఇందుకు గతంలో పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చిన రేడియోలను వినియోగించుకోవాలన్నారు.

కుమ్మరశాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కేతేటి నరసింహులు

నంబులపూలకుంట : ఆంధ్రప్రదేశ్ కుమ్మరశాలివాహన సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడిగా కేతేటి నరసింహులును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పోతుల య్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మండలంలోని వంకమద్ది గ్రామానికి చెందిన నరసింహులు నీటి సంఘం ఉపాధ్యక్షుడిగా గతంలో కొనసాగారన్నారు. తన ఎంపికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి కేవీ రమణ, అసోషియేషన్ అధ్యక్షుడు వెంకటనారాయణ, నాయకుల కు నరసింహులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి అధ్యాపకుల నిరసన

కదిరిఅర్బన్ : యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) ద్వారా వేతనాలు పొం దే అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, ఆల్ ఇండియా ఫోరం ఫర్ యూని వర్సిటీ అండ్ కాలేజీ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్ యూసీటీఓ) పిలుపు మేరకు దేశ వ్యాప్త నిరసనలో భాగంగా మంగళవారం స్థానిక ఎస్‌టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూజీసీ పేస్కేల్ అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడో వేతన సం ఘం సిఫార్సుల్లో పారదర్శకత లోపించిందన్నారు. చౌహాన్ కమిటీ ఇచ్చిన రిపో ర్టును బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అలవెన్స్, జీతాల పెంపు విష యంలో చాలా తక్కువ వేతనం పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత తక్కువ వేతనం సిఫార్సు చేయడం , హౌస్ రెంట్ కేవలం 8 శాతం సిఫార్సు చేయడం దారుణమన్నారు. యూజీసీ రూపొందించిన కొత్త నియమాలు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల జీసీటీఏ ప్రెసిడెంట్ డాక్టర్ స్మిత, సెక్రటరీ రాజ్‌మహమ్మద్, ట్రెజరర్ మోహన్‌బాబు, జీసీ జీటీఏ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, అధ్యాపకులు చిట్టెమ్మ, ఆసియా తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న అధ్యాపకులు

ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్

తనకల్లు : స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా గణితం, తెలుగు పాఠ్యాంశాలపై పునరుశ్చరణ తరగతులను నిర్వహించారు. రాష్ట్ర ప్రాథమిక విద్య కార్యాలయం ద్వారా ఈ తరగతులను నిర్వహించి నట్లు ఉపాధ్యాయుడు శంకర్ తెలిపారు. ప్రత్యేకించి వి ద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడంపై వివరించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలుపుల, నల్లచెరువులో నేడు...

తలుపుల : మండలంలోని తొమ్మిది కాంప్లెక్స్‌ల పరిధిలో గల స్కూల్‌అసిస్టెంట్లకు బుధవారం బోధనాంశాలపైన టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈఓ వెంకటరాముడు తెలిపారు. ఆయా కాంప్లెక్స్‌లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. తెలుగు, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. కావున స్కూల్ అసిస్టెంట్లు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

నల్లచెరువు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాథ్స్, ఇంగ్లీష్, తెలుగు, సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మార్సీలో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓ తిరుపాల్‌నాయక్ పేర్కొన్నారు. కావున మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు తప్పకుండా హాజరు కావాలన్నారు. విద్యార్థులకు సులభమైన పద్ధతుల్లో విద్యాబోధనపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగా హన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ కరాటే పోటీల్లో

బ్లూమూన్ విద్యార్థుల రాణింపు

కదిరి అర్బన్ : ఇటీవల కర్ణాటకలోని గౌరిబిదనూరులో జరిగిన రెండో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బ్లూమూన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. అన్ని విభాగాల్లోనూ వీరు రాణించారు. 30, 45కిలోల విభాగాల్లో భగత్, అనిరుద్, వెంకటశివలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో సిరి, యశస్విని, నాజియా, సాదఖున్నిసా, గౌతమి రాణించగా ఇదే పాఠ శాలకు చెందిన లోహిత్ వెంకట్, తేయజాక్షి, అరుణ్‌కుమార్, రంజిత్, లక్ష్మీనరసింహ, పవన్‌కళ్యాణ్ బంగారు పతకాలు సాధించినట్లు స్కూల్ ఛైర్మన్ ఎం శివశంకర్ తెలిపారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో వీరిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్ రమణ, ప్రధానోపాధ్యా యుడు సురేంద్రరెడ్డి, పీఈటీ రామాంజులు రెడ్డి, కరాటే మాస్టర్లు షెక్షావలి, షాకీర్ పాల్గొన్నారు.

'బాల్యానికి ముళ్ల బంధం వద్దు'

తలుపుల : 'బాల్యానికి ముళ్ల బంధం వద్దు' అనే కరపత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ శివయ్య ఆవిష్కరించారు. హ్యాండ్స్ సంస్థ గర్ల్స్ అడ్వాకసీ అలయన్స్ ప్రోగ్రాం కింద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాలికలకు చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేయరాదని, ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే అధికారుల దృష్టికి కానీ, 1098 సంస్థకు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో పీఏఎస్ చైల్డ్‌లైన్ 1098 సంస్థ బాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సంస్థ ప్రతినిధి చంద్ర మోహన్, పీఎస్ఎస్ చంద్రమోహన్, పీఏఎస్ చైల్డ్‌లైన్ టీం మెంబర్ ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిషేధించాలి : ఎస్ఐ

కదిరిటౌన్ : బాల్య వివాహాల వల్ల చాలా అనర్థాలు ఉన్నాయని వాటిని ప్రోత్సహించకూడదని ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా బాయి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించి , పాఠశా లకు, తల్లిదండ్రులకు పేరు, ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్‌లైన్ 1098 నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ గోపాలుడు, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యాన పథకాలను సద్వినియోగం చేసుకోండి'

తనకల్లు : ఉద్యానశాఖ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఆ శాఖాధి కారి సునీల్ పేర్కొన్నారు. మంగళవారం మండ లంలోని ఎర్రబల్లి, గొల్లపల్లి, మల్లిరెడ్డిపల్లి, పెద్దపల్లి, నక్కలాళ్ళతండా, ఒడ్డమరువపల్లి, నడిమికుంటపల్లి, సు బ్బరాయునిపల్లి గ్రామాల వద్ద జనజాగృతి నాబార్డు సహకా రంతో అమలు చేస్తున్న కేఎఫ్‌డబ్ల్యూ సాయి ల్ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు చేసే పథకా లను రైతులు కోరితే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యానశాఖ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీఈఓ రాజశేఖర్‌రెడ్డి, రైతులు బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల కమిటీ ఎన్నిక వాయిదా

కదిరిటౌన్ : పట్టణంలో మంగళవారం జరగాల్సిన గీత కార్మికుల కమిటీ సభ్యుల ఎం పిక వాయిదా పడింది. మా మూలుగా ఐదే ళ్లకొక సారి గీత కార్మికుల కమిటీని ఏర్పా టు చేసుకుంటారు. కొన్ని రోజుల క్రితమే పది మంది సభ్యులతో అధ్యక్ష, కార్యదర్శులను ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా ఉత్తన్న ఉండే వారు. పది మందిలో ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందారు. అయితే ఆ స్థానాలకు వేరే ఇద్దరిని ఎంపిక చేయాలని కమిటీ సూచించింది. మంగళ వారం అనంతపురం నుంచి కోఆపరేటివ్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి కదిరికి వచ్చి కమిటీ ఏర్పాటుపై కార్మికులను కలిశారు. అయితే కమిటీ ఉండగానే ఎలా ఎంపిక చేస్తారని గీత కార్మికుల సంఘం అఖిలభారత అధ్యక్షుడు వెంకటేష్, రామ మోహన్, శ్యాంసుందర్, భాస్కర్, శ్యాంప్ర సాద్, పురుషోత్తం, పీ భాస్కర్ అడ్డుకున్నా రు. ఎంపిక కోసం తెచ్చిన నోటుపుస్తకాలను ఎక్సైజ్ సీఐ రాజేంద్రప్రసాద్‌కు అప్పగిం చారు. అందరూ కలసికట్టుగా వస్తే కమిటీ ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. దీంతో గీత కార్మికుల కమిటీ ఎన్నిక వాయిదా వేశా రు. మరి ఎప్పుడు ఎన్నుకొనేది తెలియజే స్తామని కోఆపరేటివ్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.


ఎక్సైజ్ సీఐతో మాట్లాడుతున్న గీత కార్మిక సంఘం నాయకులు

ఈ చెట్టు ఎప్పుడు కూలునో..?

తలుపుల : మండలంలోని కుర్లి ఉన్నత పాఠశాల వద్ద రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టు ఎప్పుడు కూలుతుందోనని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెం దుతున్నారు. కదిరి - పులివెందుల జాతీయ రహదారిలోని ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న చింత చెట్టు గతంలో సగం పడిపో యింది. మిగిలిన సగం గాలికి ఎప్పుడు కూ లుతుందోనని వాహనదారులు, విద్యార్థులు , సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పరి శీలించి ఆ చెట్టును తొలగించాలంటున్నారు.


రోడ్డు పక్కన కూలడానికి సిద్ధంగా ఉన్న చింతచెట్టు

వాహనాల తనిఖీ

కదిరిటౌన్ : పట్టణంలోని కోనేరు సమీపంలో ఉన్న చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నాటుసారా, మద్యం బాటిళ్ళు అక్రమంగా తరలిపోతున్నాయని మంగళవారం సమాచారం రావడంతో ఎస్ఐలు మధుసూ దన్‌రెడ్డి, సహదే వరెడ్డి, పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన వాహనాలను నిలిపి రికార్డులు, లైసెన్సులు తదితర వాటిని పరిశీలించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ వాడాలని ద్విచక్ర వాహన దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహన దారులకు సీట్‌బెల్టు తప్పనిసరి

కదిరిరూరల్ : కార్లు, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు ప్రాణాపా యం నుంచి బయ టపడవచ్చని కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్సై మంగపట్నం రాము తెలిపారు. అందుకే సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి సమీపంలో మంగళవారం ఎస్ఐతో పాటు హెడ్‌కానిస్టేబుల్ సురేంద్ర, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు

పోలీసుల అనుమతి తప్పనిసరి

కదిరిరూరల్ : స్థానిక డీఎస్పీ, సీఐల ఆదేశాల మేరకు మండలం లోని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పని సరిగా పోలీసు స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్సై మంగపట్నం రాము తెలిపారు. అలాగే నిమజ్జనం వివరాలను పోలీసులకు తెలపాలన్నారు. అనుమతి లేకుం డా విగ్రహాలు ఏర్పాటు చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

55 లీటర్ల నాటుసారా స్వాధీనం

కదిరిరూరల్ : మండలంలోని ఎర్రదొడ్డి గ్రామపంచాయతీ, ఎర్రదొడ్డితండాలో మంగళవారం పట్నం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యం గా నాటుసారా తయారీ దారులు, విక్రేతల ఇళ్ల , పొలాల వద్ద సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా 250 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసి, 55 లీటర్ల నాటుసారా, రెండు బస్తాల తుమ్మచెక్కను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

నంబులపూలకుంట : గ్రామాల్లో ఆరుబయట మలవిసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మరికొమ్మదిన్నె లో తక్కువ సమయంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులను ఆయన అభినందించారు. వహీద, విజయమ్మల ను ఆదర్శంగా తీసుకుని లబ్ధిదారులందరూ మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, సర్పంచు ఆదిరెడ్డి, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల సమ్మెతో ఇబ్బందులు పడ్డ ప్రజలు

కంబదూరు: బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో మండలంలో ని పలు బ్యాంకులు మూతపడడంతో ఖాతాదారులు ఇబ్బం దిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, తిమ్మాపురం, నూతిమడుగులో ఉన్న ఏపీజీబీ బ్యాంకులన్నీ బంద్ పాటించాయి. బ్యాంకు ఉద్యోగులందరూ సమ్మెలో పా ల్గొనడంతో బ్యాంకు లావాదేవీలు స్తంభించిపోయాయి. దానికితోడు ఏటీఎంలో కూడా నగదు లేకపోవడంతో విత్‌డ్రా చేసుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ సమ్మె ఎ న్ని రోజులు ఉంటుందో బ్యాంకు అధికారులు స్పష్టంగా చె ప్పలేకపోతున్నారు. బ్యాంకుల మూసివేత, ఏటీఎంలో నగదు లేకపోవడంతో జన జీవనాన్ని స్తంభింపచేస్తోంది.

ఖరీఫ్ వేరుశనగ కళకళ

అడపాదడపా కురుస్తున్న వర్షం
అన్నదాతల్లో ఆనందం

కళ్యాణదుర్గం: ఖరీఫ్‌లో అరకొరగా సాగైన వేరుశ నగ పంట వారం రోజులుగా అడపాదడపా కురుస్తు న్న వర్షాలకు కళకళలాడుతోంది. జూలై నెలంతా వర్షా లు కురవక వేరుశనగ పంట ఎండుముఖం పట్టింది. దీంతో మరోసారి నష్టాల మూట కట్టుకోవాల్సిందేనని అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. అయితే ఆగస్టు రెం డో వారంలో శెట్టూరు, కళ్యాణదుర్గం, కంబదూరు మం డలాల్లో కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులతో వరుణ దేవుడు కనికరించాడు. వర్షం కోసం పలు గ్రామాల్లో రై తులు ఆలయాల్లో పూజలు, భజనలు, బొడ్రాళ్లకు జలా భిషేకాలు చేశారు.

శెట్టూరు మండలం లక్ష్మంపల్లిలో మూడు రోజుల పాటు ఈశ్వర ఆలయంలో అఖండ జ్యోతిని వెలిగించి భజనలతో కూడిన విశేష పూజలు నిర్వహించారు. ప్రకృతి కరుణ కోసం చేసిన పూజలు ఫలించి నియోజ కవర్గ వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షాలు కురిసాయి. బ్రహ్మసముద్రం మండలంలో పలు గ్రామాల్లో వర్షాలు బాగా కురవగా, శెట్టూరు మండలంలో కొన్ని గ్రామా ల్లో చిరుజల్లులు పడ్డాయి. మఖ కార్తెలో వర్షం వస్తే వేరుశనగ మేలైన దిగుబడులొస్తాయని అనాదిగా రైతన్నలు విశ్వసిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వరుణదేవుడు కనికరించడంతో అన్నదా తల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెరువులకు నీరు రాకపోయినా కనీసం వేరుశనగ పంట ఎండిపోకుండా జీవం పోసిందంటూ పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీరు - చెట్టు కింద నిర్మించిన చెక్‌డ్యాంలు, నీటి కుంటలు వర్షపు నీటితో కళకళలాడుతున్న దృశ్యాలు బ్రహ్మస ముద్రం మండలంలో కనిపిస్తున్నాయి.

మరో మూడు వర్షాలు కురిస్తే వేరుశనగ పంట చేతికందుతుందన్న విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేస్తు న్నారు. ఆగస్టు చివర, సెప్టెంబరు రెండు, మూడు వారాల్లో వర్షాలు కురిస్తే వేరుశనగ పంటకు డోకా లేదంటూ ముందస్తుగా వేరుశనగ పంటను సాగుచే సిన రైతులు స్పష్టం చేస్తున్నారు. అల్ప పీడనాలు, ఉపరితల ఆవర్తనాలు ఎన్ని ఏర్పడినా కళ్యాణదుర్గం ప్రాంతంలో భారీ వర్షాలు కురవలేదని, వేరుశనగ పంట ఎండకుండా చిరుజల్లులు పడ్డాయని, దీంతో వేరుశనగ పండుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తు న్నారు. ఏదిఏమైనా అడపాదడపా కురుస్తున్న వర్షా లకు వేరుశనగ పంట కళకళలాడుతూ అన్నదాతల్లో ఆశలు నింపుతోంది.




వారం రోజుల క్రితం వాడుపట్టిన వేరుశనగ పంట - లక్ష్మంపల్లిలో ప్రస్తుతం కళకళలాడుతున్న పంట

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంత రాయ చౌదరి బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 50, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలు గడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక, **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి, **నూర్‌ముబారక్** : ఫిదా

రహదారి నియమాలను పాటించండి : ఎస్‌ఐ



ప్రతిజ్ఞ చేయిస్తున్న పట్టణ ఎస్‌ఐ శంకర్‌రెడ్డి

కళ్యాణదుర్గం రూరల్: రహదారులకు సంబంధించి పది నియమాలను పాటిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పట్టణ ఎస్‌ఐ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రాయదుర్గం రోడ్డులో వాహనదారులకు రహదారి భద్రతపై అవగా హన కల్పిస్తూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనదా రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధులు దూరం

కంబదూరు (కుర్లపల్లి): అవగాహనతోనే వ్యాధులను తరిమికొ డుదామంటూ గ్రామాల్లో వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కుర్లపల్లిలో ఆరోగ్య కార్యకర్త శమంతకమణి ఆధ్వర్యంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణకు మందును స్ప్రేయింగ్ చేయించారు.

సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు 720మంది హాజరు

కంబదూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం జరిగిన క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలకు 720మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీడీఓ శివారెడ్డి తెలిపారు. అన్ని కార్పొరేషన్లకు సంబంధించి ఇంత పెద్ద స్థాయిలో హాజరయ్యారన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని అభ్యర్థులను మండల కమిటీ ఇంటర్వ్యూలను జరిపి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.



వీఆర్‌ఓను సన్మానిస్తున్న తహసీల్దార్

అవార్డు గ్రహీతకు సన్మానం

శెట్టూరు: మండల పరిధిలోని చింతర్లపల్లి వీఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ ఉ త్తమ వీఆర్‌ఓగా అవార్డు అందుకున్న సందర్భం గా మంగళవారం తహసీల్దార్ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్‌లు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్‌ఐ తిప్పేస్వామి, వీఆర్‌ఓలు వేణు గోపాల్, నారాయణస్వామి, నరసింహమూర్తి, భూలక్ష్మి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినం

కళ్యాణదుర్గం: పట్టణంలో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు మంగళవారం ఘనంగా జరుపు కున్నారు. అభిమానులు టి. చంద్రమౌళి, రాఘ వేంద్రగుప్తా, బెస్త గంగాధర, జనార్ధన్, శివకు మార్, డాక్టర్ వీరేష్, హనుమంతరాయుడులు కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగు లకు పండ్లు పంపిణీచేశారు.

రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు

శెట్టూరు: గతంలో సబ్సిడీ విత్తన వేరుశెనగ తీసుకొని రైతులకు మాత్రమే వందశాతం సబ్సి డీతో ప్రత్యామ్నాయ విత్తనాలను అందజేస్తా మని ఏఓ దిలీప్ కుమార్ తెలిపారు. ప్రత్యా మ్నాయ విత్తనాలు పొంది సాగుచేయకుండా దుర్వినియోగం చేస్తే అటువంటి రైతులకు వచ్చే ఏడాది సబ్సిడీ విత్తనాలకు అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. కావున రైతులు తప్పక సాగు చేసుకోవాలన్నారు.

బక్రీద్, వినాయకచవితి వేడుకలు ప్రశాంతంగా జరగాలి

కళ్యాణదుర్గం రూరల్: వినాయక చవితి, బక్రీద్ వేడుకల్లో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చోటుచేసు కోకుండా శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అం దరూ సహకరించాలని సీఐ శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ము స్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. సీఐతో పాటు మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మిగోవిందప్ప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇదివరకు పట్టణంలో బక్రీద్, వినాయకచవితి పండుగలు హిందూ, ముస్లింలు ఐక్యతతో జరుపుకున్నారని, ఇదే కోవలో ఈ ఏడాది కూ డా తమకు సహకరిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలో ఎవ్వరికి ఇబ్బంది లేకుండా విగ్రహాల ఏర్పా టు ఉండాలని, నిమజ్జనం రోజు కూడా శాంతియుతంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా జరగడానికి సహకరించాలన్నారు.



ముస్లింలతో మాట్లాడుతున్న సీఐ, ఎస్‌ఐలు

ఏడో రోజుకు చేరిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

కంబదూరు: గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. కంబదూరు గ్రామీణ తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులందరూ కలిసి మా డిమాండ్లను పరిష్కరించా లంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీడీఎస్‌లకు సివిల్ ఏర్పాట్ల హోదా కల్పిం చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎనిమిది గంటల పనిభారాన్ని నిర్ణయించి జీతభత్యాలు ఇవ్వాలన్నారు. పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును సానుకూలంగా పరిశీలించి అమలుచే యాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించకూ డదని తెలిపారు. ఈ సమ్మెలో గ్రామీణ తపాల డివిజన్ అసిస్టెంట్ కార్యదర్శి మల్లేశయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివా సులు, బ్రాంచ్ పోస్టుమాస్టర్ లు రామకృష్ణ, వెంకటేష్ నాయక్, అనిత, సతీష్, మహమ్మద్ రఫీ, దేవరాజ్, రవి, పోస్టల్ సిబ్బంది సుదర్శన్‌రెడ్డి, అల్లాబకాష్, వజీర్‌బాషా, రామకృష్ణారావు, కె. దేవరాజు తదితరులు ఉన్నారు.



కంబదూరు పోస్టాఫీసు ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

శునకం అడ్డం రావడంతో ఆటో బోల్తా

కళ్యాణదుర్గం రూరల్: శునకం(కుక్క) అ డ్డు రావడంతో ఆటో బోల్తాపడి ముగ్గురు తీవ్రం గా గాయపడ్డ ఘటన మంగళవారం పట్టణంలో ని ప్రభుత్వాసుపత్రి సమీపంలో చోటుచేసుకుంది. కళ్యాణదుర్గం నుండి కణేకల్లు వైపు వెళుతున్న ఆ టోకు ఓ కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి బో ల్తాపడింది. దీంతో కణేకల్లు మండలం ఉద్దేహాళ్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తు న్న స్వర్ణలతకు నుదురు, మోకాళ్లకు తీవ్ర రక్త గా యాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తి ప్పేస్వామికి ఎడమచేయి విరిగిపోగా, తెనగల్లుకు చెందిన గంగమ్మకు కాళ్లకు గాయాలయ్యాయి. వీ రిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్య చికిత్సల అనంతరం స్వర్ణలతను, ఆటో డ్రైవర్ తిప్పేస్వామిని మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలిం చారు. పట్టణ ఎస్‌ఐ శంకర్‌రెడ్డి సంఘ టనా స్థలానికి చేరుకుని వివరాలు సేక రించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





గాయపడ్డ ఉపాధ్యాయురాలు స్వర్ణలత, ఆటో డ్రైవర్ తిప్పేస్వామి, గంగమ్మ

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కళ్యాణదుర్గం రూరల్ (దురదకుంట): మండల పరిధిలోని దురదకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటేశులు అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ మరెక్క, ఎంపీటీసీ దొణతిమ్మ చౌదరి, పాఠశాల కమిటీ చైర్మన్ దొణస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ రామకృష్ణలు హాజరయ్యారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, రఘునాథ్, లోకన్న, సుకన్య, సురేష్, సతీష్, మిట్టేనాయక్, గోవిందరాజులు, రఫీ, నాగార్జున తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించండి



ప్రభుత్వాస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

రాయదుర్గంటౌన్ : ప్రభుత్వాస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్సీ గుణపాటి దీపక్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు ప్రభుత్వాస్పత్రిలో అం దుతున్న వైద్యసేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళల, పురుషుల వార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



కట్టడాలను కూల్చేస్తున్న దృశ్యం

కణేకల్లు : స్థానిక చిక్కణ్ణేశ్వర దేవాలయం నుంచి ఎదురు బసణ్ణ దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీవాణి, ఉప సర్పంచ్ ఆనంద్, ఎంపీటీసీ షేక్ ఫకృద్దీన్‌లు రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆక్రమణలను కూల్చివేయడం ద్వారా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ఆర్‌కే భవనం పక్కన గల టీడీపీ నాయకులు రాఘవేంద్ర గుప్తా స్వచ్ఛందంగా తొలగించుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. చెరువు సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, పట్టణంలో మరికొంతమంది తన భవనాలను స్వచ్ఛందంగా తొలగించుకున్నారు. రోడ్డు విస్తరణకు మార్గాన్ని సుగమం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆనంద్, టీడీపీ కన్వీనర్ లాలెప్ప, రాఘవేంద్ర గుప్తా, వేలూరు మరియప్ప, ఈవో విజయమ్మ, ఎంపీటీసీ నబీరసూల్, ఆర్ఐ పోతన్న, వీఆర్వో రవిశంకర్, టీడీపీ నాయకులు నజీర్, చంద్ర, షేక్ ముజ్జు, టైలర్ చిక్కణ్ణ, తదితరులు పాల్గొన్నారు.

'రైతులను మోసం చేస్తున్న బీమా కంపెనీలు'

కణేకల్లు : ప్రైవేటు ఇన్సురెన్స్ కంపెనీలు రైతులను మోసం చేసి ఇవ్వాల్సిన సొమ్మును అందించడం లేదని సీపీఎం మండల కన్వీనర్ కోరి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ, టీడీపీ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరగడంతో పాటు వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం గగనమైందన్నారు. అలాగే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు అనేక మంది ఉద్యోగాలను తొలగించారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇవ్వడం లోను, ఎన్నికల హామీలను అమలు చేయడం లోను ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సర్మస్, వన్నూర్‌సా, రామాంజి, హనుమంతు, యర్రిస్వామి, చిక్కణ్ణ తదితరులు పాల్గొన్నారు.

బైవోల్టిన్‌తో అధిక దిగుబడులు

సెరికల్చర్ జేడీ అరుణకుమారి

కంబదూరు (తిమ్మాపురం): బైవోల్టిన్ పట్టుపురుగుల పెంపకంతో అధిక దిగుబడులు సాధించవచ్చని సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అరుణకుమారి తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని తిమ్మాపురంలో రైతుల దినోత్సవ కార్యక్రమానికి పరిశోధన విస్తరణ కేంద్రం సీనియర్ శాస్త్రత్త డాక్టర్ కె.పి.కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా జాయింట్ డైరెక్టర్‌తో పాటు ఎంపీడీఓ శివారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శషాంక్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర పట్టు మండలి అనేక నూతన సాంకేతిక పద్ధతులను అభివృద్ధి పరిచిందని రైతులకు అవగాహన కల్పించారు. దీని ద్వారా పట్టుపురుగుల పెంపకం లాభాసాటిగా మారిందన్నారు. ప్రతి ఒక్క రైతు పట్టు పురుగుల పెంపకంతో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. కావున పట్టు సాగుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో తిమ్మపురం, ఓబుగానిపల్లి రైతులు, ఏపీజీబీ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త కిరణ్

పనిచేయని బోరుబావులను మూసివేయండి

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

కళ్యాణదుర్గం రూరల్: పనిచేయని బోరు బావులను వెంటనే మూసివేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలో గూబనపల్లి, ముదిగల్లు గ్రామాల్లో రెండు బోరుబావులు పూడ్చివేశామన్నారు. ఇటీవల పెరుగుతున్న బోరుబావుల ప్రమాదాలతో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను వెంటనే మూసివేయడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. సిబ్బంది సహకారంతో ప్రతిరోజు వాటిని గుర్తించేందుకు క్షేత్ర పర్యటన చేస్తున్నామని, నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మూసివేయకపోతే సంబంధిత యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. ఇందుకు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. ప్రజా సమాచారంతో యుద్ధ ప్రాతిపదికన బోరుబావులను పూడ్చివేయడం జరుగుతుందని, ఇందుకు మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఒకవేళ భూగర్భజలాలు పెరిగి భవిష్యత్తులో ఉపయోగపడుతాయనే ఆలోచన ఉంటే అటువంటి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి వచ్చి రక్షణ కవచం ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ మెంబర్ డిష్ మురళి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మారెమ్మ జాతర





కుందుర్పి, బసంపల్లి గ్రామాల్లో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న మారెమ్మ దేవత

శెట్టూరు: మండల పరిధిలోని బసంపల్లిలో మంగళవారం మారెమ్మ జాతరను కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచే మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం మేలు దీపం వెలిగించిన అనంతరం మహిళలు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగే మొక్కులు తీర్చుకునేందుకు వేప చీరలు ధరించి ప్రదక్షిణలు చేపట్టారు. అమ్మవారికి నైవేద్యంగా పొట్టేళ్లు, మేకలను బలిదానం ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హెడ్ కానిస్టేబుల్ రామాంజినేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

కుందుర్పి: మండల కేంద్రంలో మంగళవారం మారెమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. మొదటగా మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ మారెమ్మ జాతరలో భాగంగా భక్తులు జ్యోతులు మోసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.



జాతరలో పాల్గొన్న భక్తులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: కాంట్రిబ్యూటరీ ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు నబీరసూల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్ శాంతియుత ర్యాలీకి సంబంధించి పోస్టర్లను మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో విడుదల చేశారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు సీపీఎస్‌కు వ్యతిరేకంగా తమకు మద్దతునిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్న డిమాండ్‌తో శాంతియుత ర్యాలీ చేపడుతున్నట్లు, సీపీఎస్ ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ తిమ్మప్ప, టీఎన్‌యూఎస్ మధు, యూటీఎఫ్ రాజేంద్ర, ఎస్టీయూ మల్లికార్జునతో పాటు సీపీఎస్ ఉద్యోగులు అక్కులప్ప, నరసింహులు, జగదీష్, మారుతి, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం : వైసీపీ

కుందుర్పి: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో తెలుగుదేశం పార్టీ విఫలమైందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చంద్రమల్లేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలో బూత్ కమిటీ సభ్యులను ఎంపికచేశామన్నారు. ఎంపికచేసిన బూత్ కమిటీ సభ్యులు ఈనెల 29వ తేదీన కళ్యాణదుర్గంలో నిర్వహించే నవరత్న సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు పూర్తిస్థాయిలో చేరవేయడంలో తెలుగుదేశం పార్టీ విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, నాయకులు ఎస్‌కె ఆంజినేయులు, రామమూర్తి, కిష్ట, ఓంకేష్, రామకృష్ణ, ఈరన్న, రాము, రవి, మంజు, రామలింగ, గంగాధర, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు యర్రగుంటకు ఎమ్మెల్యే రాక

కుందుర్పి: మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో బుధవారం చేపట్టే అవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి హాజరవుతున్నారని జడ్పీటీసీ మల్లికార్జున పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వెలుగు మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

రేపు డ్రైవర్లకు లైసెన్స్ మేళా

అమరాపురం: మడకశిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్లకు ఈనెల 24న లైసెన్స్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఐ వెంకటస్వామి మంగళవారం తెలిపారు. హిందూపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ లైసెన్స్ మేళా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లు ఆధార్‌కార్డు, చదివిన మార్కుల జాబిత, టీసీ, తదితర సర్టిఫికెట్లు, నాలుగు ఫోటోలు తదితర వివరాలతో ఆటోడ్రైవర్లు హాజరు కావాలని కోరారు.

నేడు కార్పొరేషన్‌రుణాల కోసం ఇంటర్వ్యూలు

గుడిబండ : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శివయ్య తెలిపారు. రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరు కావాలని కోరారు. ఉదయం సిండికేట్ బ్యాంక్, మధ్యాహ్నం ఆంధ్రాబ్యాంక్‌కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

28న రుణ మేళా ...

మడకశిర టౌన్: మడకశిర మండల పరిధిలో వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులుచేసుకున్న లబ్ధిదారుల ఎంపిక చేపట్టే క్రెడిట్ క్యాంప్‌ను ఈ నెల 28న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో 28న ఉదయం 9 గంటలకు క్రెడిట్‌క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్యాంప్‌కు లబ్ధిదారులతో పాటు సంబంధిత బ్యాంక్ మేనేజర్లు, ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

అప్రమత్తంగా ఉండండి

మడకశిర రూరల్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కదిరేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ మనోజ్‌చంద్ర తెలిపారు. మం గళవారం ఆమిదాలగొంది, కదిరేపల్లి ఉన్నతపాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వి ద్యార్థులు పరిశు భ్రంగా ఉండాలని కోరారు.విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీ హెచ్ ఓ విద్యాసాగర్, ఏఎన్ఎం సావిత్రమ్మ, సిబ్బంది ఉన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

అగళి: మండల కేంద్రంలోని విజ్ఞానభారతి పాఠశాలలో చదువు తున్న విద్యార్థి యశ్వంత్ నవోదయకు ఎంపికైనట్లు ఎంఈఓ గోపాల్, హెచ్ఎం కాంతరాజు మంగళవారం తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

బాల్యవివాహాలపై అవగాహన

అగళి: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్, పదోతరగతి విద్యా ర్థులకు మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ తిప్పేస్వామి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్ఐ రాంబాబు హాజరై మాట్లాడారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 ఫోన్ నంబర్‌కు సమా చారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాజ్‌కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాతావరణ బీమా మంజూరు

రొళ్ల: స్థానిక సింగిల్ విండో కార్యాలయం పరిధిలో 415 మంది రైతులకు రూ.45 లక్షల వాతావరణ బీమా మంజూరైనట్లు సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్ మంగళవారం తెలిపారు. రైతులకు త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

వైసీపీని బలోపేతం చేయండి

గ్రామస్థాయి నుంచి వైసీపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లాపని చేయాలని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ పలమనేరు తిప్పేస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని హనుమంతునపల్లి గ్రామంలో మాజీమంత్రి హెచ్‌బీ నర్సేగౌడ స్వగృహంలో సమావేశాన్ని నిర్వహించారు.

రైతుల అభ్యున్నతే లక్ష్యం : ఎమ్మెల్సీ

మడకశిర టౌన్: రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పు తెస్తున్నారని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి అన్నారు. ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం గతంలో రుణమాఫీ జరగని రైతులకు రుణమాఫీ 180 మందికి కావడంతో వాటిని పరిశీలించారు. ఎంత మంది రైతులకు రుణమాఫీ జరిగింది. గతంలో కాకపో వడానికి కారణాలు తది తర అంశాలపై అధికారులతో చర్చించారు. రుణ మాఫీ జరిగేలా కృషి చేయడం జరిగిందన్నారు.


రుణమాఫీ పత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.3.20 కోట్లు : ఎస్ఈ

అమరాపురం: అగ్రికల్చర్ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.3.20 కోట్లు మంజూరైనట్లు వ్యవసాయశాఖ మార్కెట్ యార్డు ఎస్ఈ శ్రీనివాసులు తెలిపారు. మార్కెట్ యార్డుకు సంబంధించి భవనాల నిర్మాణం, 1500 టన్నుల సామర్థ్యం గల రెండు గోడౌన్లు, ప్లాట్‌ఫా రాలు, కవర్డ్ ప్లాట్‌ఫారాలు రెండు నిర్మాణానికి మంగళవారం మం డల పరిధిలోని హలుకూరు గ్రామ సమీపంలోని కేజీబీవీ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ హలుకూరు సమీపంలో రూ.2.20 కోట్లతో మా ర్కెట్ యా ర్డు భవనాలు, పైపులైన్లు, రోడ్లు, కార్యాలయాలు, వాటర్ ట్యాంక్, గోడౌన్లు తదితరవాటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఈ వెంట ఈఈ విశ్వనాథ్‌రెడ్డి, డీఈ పహీం, ఏడీఎం హిమాసేలం, ఏఈ ముక్తర్ బాషా, జిల్లా రైతు ఆత్మ కమిటీ సభ్యుడు ఉగ్రనరసింహ, మార్కెట్ యార్డు కార్యదర్శి నాయక్ ఉన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

గుడిబండ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాఠశాల కమి టీ, ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్ర మం నిర్వహించారు. ఉన్నతపాఠశాలలో 12 మంది ఉపాధ్యాయులు పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ కావడంతో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, గ్రా మస్థుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూల మాలలతోసన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గంగాధరప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ సన్నీరప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని కేశవరం ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శేషగిరిరావు, వెంకటశివమ్మ, తిప్పేస్వామి, మురళీయాదవ్, శాంత కుమార్‌లకు మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్ర మం నిర్వహించారు. ప్రధానో పాధ్యాయులు నటరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేసినంత కాలం విద్యార్థుల తల్లిదం డ్రులు, గ్రామస్థులతో మమేకమై విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్, స్వరూ పరా ణి, ఫరిదాబేగం, మహేష్‌రెడ్డి, తిప్పేస్వామి, సిద్దేశ్వర, రఘు పతి, విజయకుమారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రింగురోడ్డు కోసం భూముల పరిశీలన


హరేసముద్రం వద్ద రింగురోడ్డు భూముల రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్

మడకశిర రూరల్: మడకశిర రింగురోడ్డు ఏర్పాటుచేసేందు కోసం రైతుల నుంచి భూములు సేకరిస్తున్నట్లు తహసీల్దార్ హరిలా ల్‌నాయక్ తెలిపారు.మంగళవారం హరేసముద్రం, బుళ్లసముద్రం, మల్లినాయకనపల్లి, ఆమిదాలగొంది రైతులకు అవగాహన కల్పించారు. గతంలో రింగు రోడ్డు కోసం సర్వేచేసిన రిపోర్టు ఆధారంగా రైతులు భూములు కోల్పోయే వారికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భూములు కోల్పోయే రైతుల నుంచి ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ వెంట సర్వేయర్ ఫణిభూషణ్, వీఆర్ఓ బాలకోటయ్య, రైతులు ఉన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అభిమానులు

పావగడ: తెలుగు సినీనటుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు మెగ స్టార్ చిరంజీవి వేడుకలను పట్టణంలోని రోటరీక్లబ్‌లో యూత్ కాం గ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం జరుపుకున్నారు. ఒక సామా న్యుడిగా సినీరంగంలో చిరంజీవి నటనతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. రాజకీయ రంగ ప్రవేశంతో జాతీయస్థాయిలో గుర్తిం పు పొందిన చిరంజీవి మరెన్నో జన్మదినవేడుకలు, పదవులు పురస్కా రాలు అందుకోవాలని హెల్ప్‌సొసైటీ అధ్యక్షుడు, యూత్ కాం గ్రెస్ ప్రధానకార్యదర్శి మానం శశికిరణ్ తెలియజేశారు. వందలాది మంది అభిమానుల నడుమ కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ, సునీల్, గౌరీమంజు, నరేష్, మోహన్, అవినాష్, కార్తీక్, మనోజ్‌రంజిత్, సంతోష్, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి,మారుతీ, శ్రీవాక్యా తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి : ఏఈ

మడకశిర రూరల్: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరైన గృహాలు వేగవంతంగా నిర్మించుకోవాలని హౌ సిం గ్ ఏఈ హేమలత తెలిపారు. మంగళవారం హరేస ము ద్రం, ఆమిదాలగొంది పంచాయతీలలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రస్తుతం 16 పంచాయతీలలో 250 ఎన్టీఆర్ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఒక్కొక్క యూనిట్‌కు రూ.1.50 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను బట్టి బిల్లులను కూడా వేగవంతంగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇళ్లనువేగవంతంగా నిర్మించుకోవాలని కోరారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయండి

గుడిబండ :టీడీపీ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కష్ట పడిపనిచేయాలని జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప, మండల కన్వీనర్ మద్దనకుంటప్పలు పేర్కొ న్నారు. స్థానిక హనుమాన్ థియేటర్‌లో మంగళవారం నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు సక్రమంగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజ యమని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, దుర్గేష్, గుండే గౌడు, మద్దన్న, రాజన్న, వెంకటేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భద్రనీరు పావగడకు వచ్చిన తరువాతే పండుగలు


ధర్నా శిబిరాన్ని సందర్శించిన వీరశైవసంఘం నాయకులు

పావగడ: గత 15 రోజుల నుంచి భద్రనీటి కోసం తాలూకా రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శిబిరాన్ని తాలూకా వీరశైవ సంఘం నాయకులు మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మదుగిరి ఏసీ వెంకటేశయ్య మాట్లాడుతూ గౌరీగణేష పండుగ సమీపిస్తుండడంతో ధర్నాను విరమించుకోవాలని ఆయన కోరగా రైతులు ససేమిరా అని భీష్మించి కూర్చున్నారు. భద్రనీరు పావగడకు వచ్చిన తరువాతనే పండుగలు జరుపుకుంటామని అంతవరకు ధర్నాను విరమించబోమని తెలియజేశారు. పావగడ తాలూకాకు చెందిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రికి అప్పుడిగా ఉండి కూడా పావగడకు ఏమీ ప్రయోజనం లేదని రైతు సంఘం నాయకుడు నరసింహారెడ్డి తెలియజేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మడకశిర రూరల్: మండల పరిధిలోని తులసీదామ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కూతురు రూపశ్రీ, అల్లుడు విజయ్‌కుమార్‌లు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ కార్యదర్శి తిమ్మప్ప తెలిపారు. అదేవిధంగా వేణుగోపాల స్వామి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు.


వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

జనావాసంలోకి జాతీయ పక్షి

మడకశిర అర్బన్: పట్టణంలో దాసరబండ కాలనీ వద్దకు మంగళవారం అటవీ ప్రాంతం నుంచి ఓ నెమలి వచ్చింది. ఇళ్ల మధ్యలో ఉంటున్న కోళ్లతో కలిసి తిరుగుతూ గింజలను తింటూ అందరిని ఆకట్టుకుంది. నెమలి పురివిప్పి ఆడడం అందరిని ఆకట్టుకుంది.

29న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

రొద్దం : 2017-18కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం ఈ నెల 29న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయచంద్రారెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. పెద్దమంతూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉదయం మండల సమావేశ భవనంలో, రొద్దం కెనరాబ్యాంక్ స్త్రీశక్తి భవనంలో, కోగిర, లోచర్ల, కెనరాబ్యాంక్‌కు పెనుకొండ ఆంధ్రబ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారికి మధ్యాహ్నం మండల సమావేశ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

దంత పరీక్షలు నిర్వహించిన స్పెయిన్ దేశస్తులు

పెనుకొండ రూరల్ : మండలంలోని గుట్టూరు ఆర్డీటి గ్రంథాలయంలో స్పెయిన్ దేశస్తులు దంత వైద్య పరీక్షలను నిర్వహించి నట్లు ఆర్డీటి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శివన్న తెలిపారు. ఆర్డీటి ఆధ్వర్యంలో 200మంది కిపైగా పలు రకాల దంత చికిత్సలు నిర్వహిం చారు. 15 మంది స్పెయిన్ వైద్యులు సెల వులు కారణంగా ఇక్కడ వైద్య సేవ లు అం దించినట్లు వారు తెలిపారు.

యూనిఫాం పంపిణీ

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని అమ్మవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో 28మంది విద్యార్థులకు మంగళవారం యూనిఫాం పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం ఓబులేసు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను ఎస్ఎంసి ఛైర్మన్ నాగభూషణం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తప్పిపోయిన వ్యక్తి అప్పగింత



తహసీల్దార్ ఎదుట హాజరుపర్చిన పోలీసులు

సోమందేపల్లి : మండలంకేంద్రంలోని సోమందేపల్లికి చెందిన వడ్డె గంగన్న అనే వ్యక్తి తప్పిపోయినట్లు మూడు రోజుల క్రితం వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు. మంగళవారం చిక్కబళ్లాపురంవద్ద గంగన్నను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎస్ఐ ప్రసాద్ అతన్ని ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయరాముల సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు.

డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసుల నమోదు

గోరంట్ల రూరల్ : మండలంలోని వివిధ రహదారుల్లో ఎనిమిది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుచేసినట్లు మంగళవారం ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐదు టాటాసుమోలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని మద్యం సేవించిన వాహన చోదకు లను ఎనిమిది మందిని అరెస్ట్‌చేసి రిమాండుకు పంపుతు న్నట్లు తెలిపారు. అలాగే గోరంట్లలోని రెడ్డివారి వీధిలో దాడిచేసి ఆరు మందిని అరెస్ట్ చేశారు. జూదరుల నుంచి రూ.12,100 స్వాధీ న పరుచుకున్నారు. కాగా గోరంట్ల మం డలంలో వినాయక చవితికి విగ్రహాలు ఏర్పాటు చేయదలచినవారు పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి పొందాలని ఎస్ఐ తెలి పారు.

దళితుడని చిన్నచూపు

గోరంట్ల రూరల్ : దళితుడని అందరూ చిన్న చూపు చూస్తుం డటంతో తాను గ్రామంలో ఏపని చేయలేకపోతున్నానని గోరంట్ల మండలం, మందల పల్లి సర్పంచ్ నంజుండప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఆజాద్‌కు వినతి పత్రం అందించారు. తన పంచాయతీ పరిధిలోని సోమవారం చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండల స్థాయి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు మాజీలు సైతం హాజరైనా తనకు ఎలాంటి పి లుపు అందలేదన్నారు. ఎంపీపీ విద్యాధరణి, ఎంపీటీసీ నిమ్మల యువశేఖర్‌లు సర్పంచ్ నంజుండప్పను పిలిపించి సర్దిచెప్పారు.

నైపుణ్య శిక్షణా కేంద్రాలు అవసరం

- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్



సమావేశంలో మాట్లాడుతున్న గేయానంద్

పెనుకొండ : పెనుకొండ నిర్లక్ష్యానికి గురైన ప్రాంతమని ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారన్నారు. ఇక్కడ స్థాపించే పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు ఎంతమందికి..? ఎలాంటి నైపుణ్యం ఉన్నవారికి, స్థానికులకు ఎంత శాతం ఉద్యోగాలు కల్పిస్తారనే విషయాన్ని పారిశ్రా మిక వేత్తలతో ప్రభుత్వం చర్చించి అందుకు అనుగుణంగా శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసి నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించాలని మాజీ ఎమ్మెల్సీ గేయానుద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఈవై, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత నిరుద్యోగ సమస్య, నైపుణ్యాభివృద్ధి ప్రభుత్వ వైఖరి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగలిం గారెడ్డి అధ్యక్షత వహించంగా ముఖ్య అతిథిగా గేయానంద్, డీవై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హాజరయ్యారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుచేస్తే అందులో 85శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని అలా ఇవ్వని పక్షంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వరని, రాయితీలు కల్పించమని చట్టం చేశారన్నారు. అదే విధానాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పాటించాలన్నారు. ఈ విషయమై ఈనెల 31న ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరుద్యోగులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు పెద్దన్న, హరి, సతీష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ పోస్టర్ల విడుదల

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టంబర్ 1న విజయవాడలో చేపట్టే మిలియన్ మార్చ్ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయమవంతం చేయాలని ఈఏ జిల్లా కార్యదర్శి నరేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో మిలియన్ మార్చ్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ విడుదల చేశారు. నాయకులు రుద్రేష్, దినేష్, రఘు, యూటిఎఫ్ నాయకులు సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ : శిల్పాకాళేశ్వర్

పెనుకొండ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను కొలువుదీర్చి పర్యావరణాన్ని కాపాడాలని షిర్డీసాయి గ్లోబుల్‌ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శిల్పాకాళేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం పుర ప్రజలు వివిధ కళాశా లలు, పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆర్డీఓ రామ్మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ పీఓపీ విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి ఈ యేడాది విరాళాలు ఇవ్వమన్నారు. మట్టితో చేసిన వినా యకులను ఆశ్రమ కార్యాలయంలో సంప్రదిస్తే అందజేస్తామన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం శిల్పాకాళేశ్వర్ చే స్తున్న కృషి అభినందనీయమన్నారు. సవితమ్మ మాట్లాడుతూ శబ్దకాలుష్యంవల్ల అనేక జాతులు పక్షులు అంతరించి పోతు న్నాయన్నారు. నీటి కాలుష్యంల్ల ప్రజలు రోగాలబారిన పడు తున్నారన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

వినాయకపండగ కాలుష్య నివారణపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కార్తీకేయ, అశోక్‌కుమార్, కిరణ్‌కుమార్‌లకు శిల్పాకాళేశ్వర్ డీఎస్పీ కరీముల్లాషరీఫ్ చేతులమీదుగా నగదుతోపాటు ప్రశంసాపత్రాలుఅందజేశారు.

-- శిల్పాకాళేశ్వర్‌కు సన్మానం



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న శిల్పాకాళేశ్వర్

జనంసక్షరణ, జలసంరక్షణ, కాలుష్యనివారణకు నిరంతరం శ్రమిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నగ్లోబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శిల్పాకాళేశ్వర్‌ను ఈ సందర్భంగా దేశం నాయకురాలు సవితమ్మ, పుర ప్రముఖులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, లింగారెడ్డి, చెరువు అభివృద్ధి కమిటీ సభ్యుడు గిరిప్రసాద్, ఆశ్రమ నిర్వాహకుడు హరీ, చిట్టిబాబు, బాబు, పురప్రముఖులు, ప్రజలు హాజరయ్యారు.

సోమందేపల్లి : పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఉలవలు, అలసందల పంపిణీ

రొద్దం : వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక సింగిల్‌విండో కార్యాలయంను మంగళవారం రైతులకు ఉలవలు, అలసందలు పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు 25 కేజీల అలసందలు, 25కేజీల ఉలవలు పంపిణీ చేశారు. మండలంలోని 64మంది రైతులకు 64బస్తాల అలసందలు, 156మందికి 156బస్తాల ఉలవలు పంపి ణీచేసి నట్లు ఏఓ సుబాకర్ తెలిపారు. రైతులు తమ భూమి పట్టాదారు పాసుపుస్తకాన్ని ఆధార్‌కార్డు జెరాక్స్ కాపీలతో రావాలన్నారు. ప్రత్యామ్నాయ పంటకు విత్తనాలు వేసే రైతులు మాత్రమే తీసుకోవాలని విత్తనాలు తీసుకుని వేయని పక్షంలో విత్తనం మొత్తం రికవరీ చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఎటువంటి సబ్సిడీ విత్తనాలు భవిష్యత్తులో తీసుకునేందుకు అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. ప్రైవేట్ హైబ్రిడ్ రకాలైన ప్రొద్దుతిరుగుడుకు సజ్జ, జొన్న, మొక్కజొన్న విత్తనాలకు కేజీరూ.50 సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు.ఎఈఓ మోహన్,ఎంపీఓజాఫర్, నయాజ్, రైతులు పాల్గొన్నారు.

నేటి విత్తన పంపిణీ వాయిదా

గోరంట్ల రూరల్ : వందశాతం సబ్సిడీపై ఖరీఫ్ పంట సాగుచేసే రైతులకు పంపిణీ చేస్తున్న విత్తన కార్యక్రమం బుధవారం జరగదని ఏఓ రాకేష్‌నాయక్ తెలిపారు. బుధవారం కంప్యూటర్ సాంకేతిక కారణాల దృష్ట్యా వాయిదా వేయాల్సి వచ్చిందని గురువారం నుంచి యథావిధిగా పంపిణీ జరుగుతుంద న్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖరీఫ్ పంట వేయని, ఈ క్రాప్ నమోదుకాని రైతులకే విత్తన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ విత్తనాలను దుర్వినియోగం చేసినా, పంట సాగు చేయకపోయినా రైతుల నుంచి రాయితీ రికవరీ చేస్తారని రాబోవుకాలంలో సబ్సిడీ విత్తనాలు పొందడానికి అనర్హులుగా ప్రకటిస్తారన్నారు.



మొక్కల పెంపకంలో శ్రద్ధ చూపుతున్న వెంకటేశ

మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ

పెనుకొండ టౌన్ : ఉపాధిహామీ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకటేశ్ మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పెనుకొండ మండలానికి 2005సంవత్సరం నుంచి టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకటేశ్ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న ఈ మొక్కల పెంపకాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వాటిని నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నారు. ఈ దశలో స్థానిక జూనియర్ కళాశాల సమీపంలో 370మొక్కలు వృద్ధి చెందేలా చేశాడు. అలాగే లక్ష్మీనర్సింహస్వామి కొండరోడ్డులో 520మొక్కలలు, 2.5ఎకరాల్లో తిమ్మాపురం వద్ద పార్కు ఏర్పాటు చేశారు. శెట్టిపల్లి తది తర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలునాటి వాటికి కంచె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రాజీవ్‌కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు



శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ బండిరాజా

గోరంట్ల రూరల్ : పట్టణంలోని రాజీవ్‌కాలనీలో విషజ్వరాలు ప్రబలడంతో వైద్య ఆరోగ్యశాఖ స్పందించి మంగళవారం చర్యలు చేపట్టారు. మెడికల్ ఆఫీసర్ బండి రాజా, సబ్‌యూనిట్ ఆఫీసర్ శివ ఆధ్వర్యంలో కాలనీలోని వీధుల్లో పర్యటిస్తూ దోమలు ప్రబలడానికి గల కార ణాలపై పరిశీలించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి 48 మంది రోగులకు చికిత్సలు జరిపారు. మురుగునీటి గుంట ల్లో అబేక్ మందు స్ప్రేచేశారు. ఇళ్లలో పైరేత్రియం మందును పిచికారి చేశారు. కార్యక్ర మంలో ఎంపీహెచ్ఈఓ సురేష్, ఎంపీ హెచ్ఎస్ రామ్మో హన్, వైద్య సిబ్బంది రాజేశ్వరీ, శాంతి, భాస్కర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పది పాఠశాలలకు ఆట వస్తువుల పంపిణీ

గోరంట్ల రూరల్ : మండలంలోని బూదిలి కాంప్లెక్స్ పరిధిలోగల పది గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆట సామాగ్రిని పంపిణీ చేశారు. కాంప్లెక్స్ నిదులతో 20రకాల ఆట వస్తువులను సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ లీడర్ నరేంద్రరెడ్డి టీచర్లు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

మండలంలోని కోరేవాండ్లపల్లి ప్రాథ మికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు రాధ సొంత నిధులతో విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు అందజేశారు. తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యత పాఠ శాలలో వారి భాగస్వామ్యం గురించి హెచ్‌ఎం అశోక్ వవ రించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హంద్రీనీవా పనుల పరిశీలన

సోమందేపల్లి : మండల కేంద్రమైన సోమందేపల్లి సమీపంలో జరుగుతున్న హంద్రీనీవా కాలువ పనులను మంగళవారం ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య, ఓపీడీఆర్ నాయకులు శ్రీనివాసులు, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డిలు పరిశీలించారు. ఇక్కడ 13లిఫ్ట్‌లతో కాలువ పనులు జరుగుతున్నాయి. వీటిని పరిశీలించి పనులు త్వరితగతంగా చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పెనుకొండ మండలంలో గొల్లపల్లి వద్ద కాలువ పనులు పరిశీలించినట్లు వారు తెలిపారు. వెంట సోమందేపల్లికి చెందిన జలసాధన ఖాసీం, నర్సింహమూర్తి పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

రొద్దం : కమ్మవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల పెనుకొండ మండలానికి బదిలీ అయిన శ్రీనివాసులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాల యంలో మంగళవారం ఉపాధ్యాయులు సన్మానించారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ పూలమాలలువేసి దుశ్శాలువలతో సత్కరించారు. వారి సేవలు చేశారని కొని యాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహమతు ల్లాఖాన్, రమేష్, హరినాయక్, గోపాల్, మల్లికార్జున, రమే ష, హెచ్‌ఎం శివరాం, వెంకటరమణ, సిరాజుద్దీన్, ఎం ఆర్‌సి సిబ్బంది రాజారమేష్, మనోహర్, పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న తోటి ఉపాధ్యాయులు

సేంద్రీయ వ్యవసాయమే లాభసాటి

పుట్టపర్తి: రసాయనిక ఎరువుల కంటే సేంద్రీయ ఎరువుల వాడకంతో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభం పొందవచ్చని డయాబెటిక్‌ఫుడ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్‌లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ పవన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ తమ సంస్థ ద్వారా ఎన్నో చిరు ధాన్యాలను విదేశాలకు ఎగు మతి చేస్తున్నామన్నారు. సేం ద్రీయ వ్యవసాయ పద్ధ తులు లాభసాటి ఉన్నాయని, ప్రస్తుతం పెడ బల్లిలో ని 10 ఎకరాల్లో ఆదర్శ వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నా మన్నారు.

నిబంధనలు తప్పనిసరి



రికార్డులను పరిశీలిస్తున్న డీపీఓ రామసుబ్బారెడ్డి

పుట్టపర్తి: అనాథ పిల్లల సంరక్షణ కేంద్రాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడపాల్సి ఉందని, అందుకు విరుద్ధం గా ప్రవర్తించే వారు శిక్షార్హులని జిల్లా పర్యవేక్షణాధికారి రా మ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డీపీఓతో పాటు పీఓ వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, స్థానికంగా ఉన్న హ్యాపీహోం, స్నేహ ప్రియ, హోలీచర్చ్ చిల్డ్రన్ సంరక్షణ కేంద్రాలను త నిఖీ చేశారు. ఈసందర్భంగా డీపీఓ మాట్లాడు తూ జువైనల్ జస్టిస్‌యాక్ట్ 2005 ప్రకారం సంరక్షణ కేంద్రాలను సెక్షన్ 41 కింద రిజి స్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుం ద న్నారు. రిజిస్ట్రేషన్ లేకుం డా నిర్వహించే వారిపై సెక్షన్ 42 ప్రకారం రూ.1 లక్ష జరి మానా, ఒక సంవత్సరం జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలల సం రక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ కోసం 21 దరఖాస్తులు వచ్చా యని పరిశీలించి అనుమతులు ఇస్తామన్నారు.

విద్యార్థినులకు క్రీడాసామగ్రి పంపిణీ

బుక్కపట్నం: స్థానిక కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థిను లకు మంగళవారం జర్మనీ దేశస్థుడు సున్నా ప్లేట్లు, గ్లాసు లు, క్రీడా పరికరాలను అందించారు. పాఠశాలలోని 210 మంది విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఓ నాగరత్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు గ్యాస్ పంపిణీ



గ్యాస్‌స్టౌను పంపిణీ చేస్తున్న శ్రీరామిరెడ్డి

పుట్టపర్తిరూరల్: ఉజ్వల పథకం ద్వారా పుట్టపర్తి గ్రామీ ణ ప్రాంతాల్లో మహిళలకు మంగళవారం గ్యాస్ స్టౌ లు పంపిణీ చేశారు. మండలంలోని వెంగమ్మచెరువు, బొంతలపల్లి గ్రా మాల్లో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుడి అప్పు మొత్తం తీరే వరకు సబ్సిడీని ప్రభుత్వం తన ఖాతాలో వేసు కుంటుందన్నారు.

పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ పంపిణీ..

నల్లమాడ : మండల పరిధిలోని నల్లశింగయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం ని ర్వహణ కోసం వంటగ్యాస్ కనెక్షన్‌ను పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహులకు ఎంఈఓ వేమనా రాయణ అం దించారు. హెడ్‌మాస్టర్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉ మాపతి, పోలయ్య, రవిశంకర్, చాంద్‌బాషా, వెంకట్రా ముడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నబీమా పంపిణీ



బాధితురాలికి నగదు అందజేస్తున్న ఏపీఎం నాగమణి

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని ఇనగళూ రులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహేష్ కు టుంబానికి ఏపీఎం నాగమణి మంగళవారం చంద్రన్న బీమా పంపిణీ చేశారు. తక్షణ సాయంగా రూ. 5 వేలు మృతుడి భార్య రాధమ్మకు అందించినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీమామిత్ర గంగ, సీసీ శంకర్‌నాయక్, చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ప్రారంభం

ఓబుళదేవరచెరువు : నేటి నుండి సెప్టెంబర్ 1 వ తేది వర కు మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల రైతులకు ప్రత్యా మ్నా య విత్తనాలను వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేయ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి ధరణికృతి , ఏఈఓ రాఘవేంద్ర నాయక్‌లు తెలిపారు. 23 న ఎం కొత్తపల్లి, తిప్పేపల్లి, 24 న వీర ఓబనపల్లి, వెంకటాపురం, 26 న తు మ్మలకుంట్లపల్లి, ఓ.డీ.సీ, 28 న అరకటావిపల్లి, అల్లాపల్లి, 29 న ఇనగలూరు, 30 న కొం డకమర్ల, 31 న డబురువారిపల్లి, నర్సంభొట్లపల్లి, సెప్టెంబర్ 1 న సున్నంపల్లి , తంగేడుకుంట గ్రామాలకు ప్రత్యామ్నాయ విత్తనా లు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. పంటలు వేయని రైతు లు మాత్రమే అర్హులన్నారు. రైతులు ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం తీసుకురావాలని కోరారు.

బుక్కపట్నం: మండలంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యా మ్నాయ విత్తనాలను మంగళవారం ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ యశోదలు రైతులకు పంపిణీ చేశారు. స్థాని క వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుక్కపట్నం, గూని పల్లి, కొత్తకోట రెవెన్యూ పరిధిలోని రైతులకు అందజే శారు. టీడీపీ మండల కన్వీనర్ వెం కటనా రాయణరెడ్డి, ఏఓ నటరాజ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొత్తచెరువులో: ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిం దని ఎంపీపీ వాణిశ్రీనివాస్, జడ్పీటీసీ మహలక్ష్మి పేర్కొ న్నారు. స్థానిక ఏఓ కార్యాలయంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనా లను రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. బుధవారం పోతులకుంట, మర కుంటపల్లి, విరుపాపురం రైతులకు అలసంద, జొన్న, పెసర, ఉలవలను పంపిణీ చేస్తామని ఏఓ సతీశ్‌బాబు తెలిపారు.



రైతులకు సబ్సిడీ విత్తనాలను అందిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

పుట్టపర్తిరూరల్:తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలోని రైతులకు బుధవారం నుంచి ఉలవలను పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయాధికారిణి సాయిలక్ష్మి పేర్కొన్నారు. ఒక్కోరైతుకు 25 కిలోల చొప్పున ఉలవలను పంపిణీ చేయనున్నట్టు ఆమె పేర్కొ న్నారు. 23న జగరాజుపల్లి, కప్పలబండ, 24 సాసర్లపల్లి, అమ గొండపాళ్యం, 26 బ్రాహ్మణపల్లి, బీడుపల్లి, 28 పుట్టపర్తి, యన మలపల్లి, 29 నిడిమామిడి, కొట్లపల్లి, 30 పెడబల్లి, వెంగళమ్మ చెరువు గ్రామాలకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

నల్లమాడ : వేరుశనగ సాగు చేయని రైతుల కోసం ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ మంగళ వారం నల్లమాడలో ప్రారంభమైంది. బుధవారం కురుమాల, వేళ్ళమద్ది, 24 న రెడ్డిపల్లి, 26 న గోపేపల్లి, చారుపల్లి, 28 న వంకరకుంట, పులగంపల్లి, 29 న నల్లమాడ గ్రామాలకు చెందిన రైతులకు విత్తనాలను అందిస్తామని ఏఓ ఓబిరెడ్డి తెలిపారు. రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాన్ని వెంట తెచ్చుకోవాలని ఆయన కోరారు.

కరువుసహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

డీసీసీ ప్రెసిడెంటు కోటా సత్యం



పుట్టపర్తి: జిల్లా వ్యాప్త గా వరుస కరువుతో ప్ర జలు వలసబాట పట్టినా, సహాయక చర్యలు చేప ట్టడంలో ప్రభుత్వం పూ ర్తిగా విఫలమైందని డీసీసీ ప్రెసిడెంటు కోటా సత్యం విమర్శించారు. మంగళవారం ఆయన తన కా ర్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడా రు. 2015-16కు సంబంధించి నష్ట పరిహారం ఇప్పటికీ చెల్లించ లేదన్నారు. పంటబీమా మం జూరు అస్తవ్యస్తం గా ఉందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌పై రైతుల ఆశలు సన్నగిల్లాయన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా హామీలు అమలు కాలేదన్నారు.

రిజిస్టర్‌లు తప్పని సరిగా అమలు చేయాలి..

ఓబుళదేవరచెరువు : ఉపాధి హామీ పథకం క్రింద ఏడు పంచాయతీ రిజిస్టర్లు తప్పని సరిగా అమలు చేయాలని ఏపీడీ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద పని కొరకు దర ఖాస్తు చేసుకున్న వారి వివరాలు, ఫిర్యాదులు , కొత్తజా బ్‌కార్డుల నమోదు, ఉపాధి కూలీల పనుల ఖర్చు, సామాజిక వివరాలు తదితర వాటితో కూడిన ఏడు రిజిస్టర్‌లు తప్పని సరిగా ఉపాధి క్షేత్ర సహాయకులు అమలు చేయాలని ఆదేశిం చారు. అనంతరం ఆమె ఏడు రిజిస్టర్‌లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈసీ సుబ్బా రెడ్డి, అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

కొత్తచెరువు: మరకుంటపల్లిలో వర్షం కోసం ప్రజలు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పొలి మేరల్లో ఉన్న పోలేరమ్మకు విశేష పూజలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అన్నదానం చేపట్టినట్టు సర్పంచ్ రమేశ్‌రెడ్డి తెలిపారు.

ఈ నెల24 లోగా వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయాలి



నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నాగరాజు

ఓబుళదేవరచెరువు : మండల వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు ఈ నెల 24 లోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ కావలి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తంగేడుకుంట, అప్పసాని వారిపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులను ఆ యన పరిశీలించారు. ఈ నెల 24 వ తేది లోపు అసంపూర్తిగా ఉన్న వాటి అన్నింటిని పూర్తి చేయాలని లేని పక్షంలో సం బంధిత ఉపాధి సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్తి అయిన వాటిని జియోట్యాగింగ్ చేయాలని ఆదే శించారు. ఏపీఓ మంజుల, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడదాం..



నల్లమాడలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ వెంకటరమణ

నల్లమాడ : బాల్య వివాహాల వల్ల చాలా అనర్థాలు ఉన్నాయని వాటిని ప్రోత్సహిం చ కూడదని కదిరి ఇన్ చార్జ్ డీఎస్పీ వెం క టరమణ తెలి పారు. మంగళవారం మం డల పరిధిలోని రామాపురం బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మా ట్లాడారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినా , ర్యాగింగ్, ఈవ్‌టీ జింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాల పై 100 నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. విద్యార్థినీలు సెల్‌ఫోన్‌లకు, వాట్సాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమా వేశంలో సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ గోపీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : కలసికట్టుగా బాల్యవివాహాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఐ సత్యానారా యణ , తహసీల్దార్ ఎల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు బాల్యవివాహాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అన ర్థాలను వారు వివరించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యా య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తచెరువు:ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు సబ్సిడీ రుణాల కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాపులకు 70, బీసీలకు 60, మైనార్టీలకు 15, ఎస్సీలకు 23, ఎస్టీలకు 6 యూనిట్లు చొప్పున రుణాలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో దరఖా స్తుదారులకు అధికారులు ఇంటర్వ్యూలు ని ర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాణీ శ్రీనివాస్, జడ్పీటీసీ మహలక్ష్మి, ఎంపీ డీఓ రఘునాథగుప్తా, ఏపీజీబీ మేనేజర్ శ్రీని వా సులు, తలమర్ల, కనుముక్కలశాఖ ప్రతి నిధులు, కమిటీ సభ్యులు పాల్గొని అభ్యర్థుల వివరాలు నమోదు చేసుకున్నారు.

ఉపాధ్యాయుడి మృతిపై సంతాపం



సురేష్‌బాబు (ఫైల్)

ఓబుళదేవరచెరువు : స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీ డియం పాఠశాలలో ఉపా ధ్యాయుడుగా పని చేస్తున్న ఎల్ సురేష్ బాబు (32) అనారోగ్యం తో మంగళవారం మృతి చెందాడు. క ర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. మృతునికి భార్య రాజేశ్వరి, 3 సంవత్సరాల కుమార్తె , రెండు సంవత్సరాల కుమారుడు సంతానంగా ఉన్నారు. ఉపా ధ్యాయుడు మృతి పట్ల పాఠ శాల విద్యార్థులు, ఉపాధ్యా యులు సంతాపం వ్యక్తం చేశారు. ఉపా ధ్యాయుడి మృతికి సంతాపంగా బుధవా రం పాఠశాలకు సెలవు ప్రకటించి నట్లు కరస్పాండెంట్ వక్రొద్దీన్ , హెడ్ మాస్టర్ జయసింహం తెలిపారు.

డీపీఓ జూనియర్ అసిస్టెంట్ ...

ఆంధ్రజ్యోతి అనంతపురం : జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్‌గా పనిచేస్తున్న శోభారాణి(42) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మ ంగళవారం మృతి చెందారు. బుక్కపట్నం మండలం అగ్రహారం ఆమె స్వగ్రామం. దీం తో శోభారాణి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అగ్రహారానికి తీసుకెళ్లారు. కాగా శోభారాణి మృతి పట్ల జిల్లా పోలీస్ మినిస్టీ రియల్ సిబ్బంది సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు, జిల్లా అధ్యక్షుడు గోపీ, కార్యదర్శి శ్రీనివా సులు, జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాల నాధికారి సూర్యనారాయణ, పోలీస్ అధికా రుల సంఘం అధ్యక్షుడు త్రిలోకనాథ్ తదిత రులు సంతాపం వెలిబుచ్చారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

నల్లమాడ : సినీనటుడు , మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం నల్లమాడలో ఘనంగా ని ర్వహించారు. ఆర్ఎంపీ వైద్యుడు బుట్టా నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి సేవలను కొనియాడారు. కార్యక్ర మంలో ఆర్ఎంపీ వైద్యులు, స్థానికులు లోక్ నాథ్‌రెడ్డి, నారాయణ, రామలింగం, రాజా నాయక్, రవి , తిరుపాల్‌నాయక్, వీరారెడ్డి, ఆనంద్‌నాయక్, బాలాజీ నాయక్, గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.


నేడు స్మార్ట్ విలేజ్ సర్వే

బొమ్మనహాళ్ : ఉద్దేహాళ్ గ్రామ పంచాయతీను స్మార్ట్ వార్డు స్మార్ట్ విలేజ్‌గా ప్రకటించిన సందర్భంగా విజయవాడ నుంచి స్మార్ట్ ప్రతినిధులు బుధవారం హాజరవుతుండటంతో అన్ని శాఖాధికారులు హాజరు కావాలని ఎంపీడీవో గంగన్న కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీలు ఇతర అంశాలపై స్మార్ట్ ప్రతినిధులు నివేదికలు తయారు చేయనున్న దృష్ట్యా ఆయా శాఖల అధికారులు తమ శాఖ అంశాలలోని వివరాలను సిద్ధం చేసుకుని హాజరు కావాలని కోరారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం ప్రొద్దుటూరులో ఉంటారు.



రాయదుర్గం : మధు : నేనే రాజు నేనే మంత్రి
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : తాజ్ : నిన్నుకోరి

సబ్సిడీ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

డీ హీరేహాళ్ : మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీ రుణాల మంజూరుకు బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు మంగళవారం నిర్వహించారు. ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న సబ్సిడీ రుణాలకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో శివయ్య తెలిపారు. మొత్తం ఎస్సీ కార్పొరేషన్‌కు 313, బీసీ కార్పొరేషన్‌కు 392, కాపు కార్పొరేషన్‌కు 71, మైనార్టీ కార్పొరేషన్‌కు 22 మొత్తం 798 మంది దరఖాస్తులు చేసుకోగా 223 మంది హాజరైనట్లు ఎంపీడీవో శివయ్య చెప్పారు.

నేడు క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలు

కణేకల్లు : బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కులస్తులకు ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రెహానాబేగమ్ తెలిపారు. బీసీలకు సంబంధించి 70 యూనిట్లు ఉండగా 340 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఎస్సీ యూనిట్లు 69 ఉండగా 342 మంది, కాపులకు 60 యూనిట్లకు గాను 127, మైనార్టీలకు సంబంధించి 21కు 120మంది, ఎస్టీలు మూడింటికి 14 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరందరికీ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలని ఆమె కోరారు.

బొమ్మనహాళ్‌లో... స్థానిక సిండికేట్ బ్యాంకు, దర్గాహొన్నూరు, బొమ్మనహాళ్, కర్ణాటక బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖల ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న యువతీ యువకులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగన్న తెలిపారు. కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న యువతీయువకులు, నిరుద్యోగులు, ఔత్సాహికులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకుల వారిగా బ్యాంకు మేనేజర్లు అధికారులు, కమిటీ సభ్యుల ద్వారా ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

ఐకమత్యంతో మెలగాలి : జడ్జి

బొమ్మనహాళ్ : గ్రామీణులు శాంతిసామరస్యాలతో, ఐకమత్యంతో మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాయదుర్గం సివిల్ కోర్టు జడ్జి అప్పలస్వామి అన్నారు. మంగళవారం ఉంతకల్లు పాండురంగస్వామి దేవాలయం వద్ద న్యాయ విజ్ఞాన సేవా సదస్సు నిర్వహించారు. ప్రజలు గ్రామాలలో ఒకే కుటుంబంలా కలిసి మెలిసి ఉండాలని తగాదాలు, గొడవల జోలికి పోకుండా సఖ్యతగా మెలిగినప్పుడే వారి పిల్లలు కూడా మిత్రుత్వం, బంధుత్వంతో విద్య, ఉద్యోగాలలో మంచి ప్రతిభ చూపుతారని అన్నారు. శాంతి సామరస్యాలతోనే గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించుకోవాలని, గొడవలతోను, పోలీసు కేసుల తోను కోర్టు చుట్టూ తిరగకుండా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్, న్యాయవాదులు లోకనాథ్, నాగరాజులు ప్రసంగించారు. సర్పంచ్ సులేమాన్, ఎంపీటీసీ కెంచప్ప, ఆర్ఐ ఎంఎం వీరేష్, డీటీ గురుప్రసాద్, పోలీసు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి అప్పలస్వామి

ఘనంగా మారెమ్మ ఉత్సవాలు









రాయదుర్గంలో దుగ్గిలమ్మ దేవత, ఆలయం వద్ద భక్తుల రద్దీ గుమ్మఘట్టలో గౌరసముద్రం మారెమ్మ, ప్రత్యేకాలంకరణలో మారెమ్మ దేవత (రాయదుర్గంరూరల్)

రాయదుర్గంటౌన్ : పట్టణంలో మంగళవారం మారెమ్మ దేవత ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు వేపచీరలతో మొక్కులు తీర్చుకునేందుకు దుగ్గిలమ్మ గుడి వద్దకు వేలాది మంది భక్తులు తరలివెళ్లారు. అంతేకాకుండా మూగజీవాలను బలిఇచ్చారు. ఉదయం ఆరు గంటల నుంచే ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆచారాన్ని నిబద్ధతగా ఆచరిస్తూ మొక్కులు తీర్చుకునేందుకు బారులుతీరారు. సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. కోటలోని మారెమ్మగుడి, బళ్లారిరోడ్డులోని గద్వాల్ యల్లమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుగ్గిలమ్మ ఆలయ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది. దాదాపు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మహానంది ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో.. మండల సరిహద్దులోని కర్ణాటక అటవీ ప్రాంతంలో వెలసిన గౌరసముద్రం మారెమ్మ ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకుని వేపచీరలు ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఏటా శ్రావణమాసం అనంతరం మొదటి మంగళవారంలో జరిగే ఈ ఉత్సవాలకు ఇక్కడి ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా మంగళవారం కర్ణాటక, ఆంధ్ర పరిసర ప్రాంతాల్లోని వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. గౌరసముద్రం మారెమ్మ ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భక్తులు మొక్కుబడులకు జంతుబలులిచ్చి ఆయా గ్రామాల్లో అమ్మవారి దేవాలయాల వద్ద మారెమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీంతో మండలంలో ఒక్కొక్క గ్రామంలో 50 నుంచి వంద కు పైగా జంతుబలులిచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాయదుర్గంరూరల్‌లో.. మండలంలోని 74 ఉడేగోళం, రాయంపల్లి, బీఎన్‌హళ్లి, ఆయతపల్లి, కొండాపురం, గ్రామదట్ల తదితర ప్రాంతాల్లో మంగళవారం మారెమ్మ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామాల్లో శ్రావణమాసం ముగిసిన అనంతరం మొదటి మంగళవారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో మారెమ్మ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఉదయాన్నే అమ్మవారికి గంగపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ, ఆకుపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్దఎత్తున ఆయా గ్రామాల్లో దేవాలయాల వద్దకు చేరుకుని అమ్మవారికి వేపాకు చీర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి జంతుబలులు నిర్వహించారు.

బదిలీ టీచర్లకు సన్మానం

కణేకల్లు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తే బదిలీ అయిన 13 మంది ఉపా ధ్యాయులను పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో సన్మానించారు. బదిలీ అయిన పీడీ గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు మునీంద్ర, రామవేంద్రరావు, మాబూసాబ్, గోవిందు, యర్రిస్వామి రెడ్డి, రామచంద్రరావు, నాగార్జునరెడ్డి, సత్యమయ్య, శివానంద, అరుణ, జయలక్ష్మి తదితర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సూర్యనారాయణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీకుమార్, ఫైరోజ్, పురప్రముఖులు హుస్సేన్‌ఖాన్, ఎంపీటీసీ ఉపారాణి, మోహన్‌రెడ్డి, వేలూరు మరియప్ప, ఆలూరు చిక్కణ్ణ, విక్రమ్, నబీసాబ్, కేశవరెడ్డి, మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

హరిజనవాడ పాఠశాలలో... : కణేకల్లులోని హరిజనవాడ పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఇద్దరు ఉపాధ్యాయులకు కాలనీవాసులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఎనిమిదేళ్లగా పనిచేసిన చిక్కణ్ణ, వెంకటేశులు బదిలీ కాగా వారికి స్థానిక ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, పాఠశాల కమిటీ ఛైర్మన్ చిదానంద, కాలనీవాసుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వరప్ప, వెంకటేశులు, ఓబన్న, అన్నపూర్ణ, సుజాత, మోసెస్, కాలనీ వాసులు ఉలిగమ్మ, విష్ణు, రాము, అంజి, హనుమంత రాయుడు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో... ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని, యువత దిశా దశలు నేర్పే పరిస్థితి ఉపాధ్యాయులకే దక్కుతుందని ఎంఈవో భీమప్ప అన్నారు. మంగళవారం కురువళ్లి, చంద్రగిరి పాఠశాలల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ అయిన మల్లికార్జున, ప్రకాష్, ముత్తమ్మల్, హసీనాలను అధికారులు, గ్రామస్థులు పూలమాలలు, శాలువాలు, బహుమతు లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ జయరామిరెడ్డి, ధనుంజయ, హెచ్ఎం రాధాకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







కణేకల్లు జడ్పీ పాఠశాలలో, కణేకల్లు హరిజనవాడ స్కూల్లో, బొమ్మనహాళ్ పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

నేడు సబ్సిడీతో విత్తన పంపిణీ

డీ హీరేహాళ్ : వందశాతం సబ్సిడీతో కాదలూరు, సోమలాపురం గ్రామాల్లో బుధవారం విత్తన పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి నిర్మల్‌కుమార్ తెలిపారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు పంట వేయని, ఈ - పంట నమోదు కాని రైతులకు మాత్రమే ప్రత్యా మ్నాయ విత్తనాలు వందశాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇంతవరకు విత్తనం వేయని రైతులు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రత్యామ్నాయ విత్తనాలు రాయితీ ద్వారా తీసుకుని దుర్వినియోగం చేసినా, విత్త నం వేయకుండా ఉన్నా అలాంటి వారి నుంచి విత్తనా లను రికవరీ చేస్తారని, అంతేకాకుండా రాబోయే కాలం లో సబ్సిడీ విత్తనం పొందేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని చెప్పారు. ప్రైవేటు హైబ్రిడ్ రకాలైన ప్రొద్దుతిరుగుడు, సజ్జ, జొన్న, మొక్కజొన్న మొదలు విత్తనాలను గరిష్ఠంగా కిలోకు రూ. 50 సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. నల్ల రేగడి భూముల్లో ముందుగా పప్పుశనగ వేయలేని రైతులకు సబ్సిడీపై పప్పుశనగను ముందస్తుగా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎంపీఈవో, వీడీఏలు త్వరితగతిన ఈ - పంట నమోదు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సంయుక్త వ్యవసాయాధికారి ఆదేశాల ప్రకారం సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై టెలికాన్ఫరెన్స్

రామగిరి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పేరూరు కాంప్లెక్స్ పరిధిలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ చివరి వారం లేదా అక్టోబర్ మొదటి వారంలో సర్వే జరగనుందన్నారు. 3, 5, 8 తరగతులకు గణితం, తెలుగు, ఇంగ్లీష్ పరీక్షిస్తామన్నారు. ప్రశ్నపత్రం తెలుగులో 15, గణితం 15, ఇంగ్లీష్ 15 ప్రశ్నలు ఉంటాయని, పాఠ్యాంశాల ఆధారంగా ఉండవని కాన్ఫరెన్స్‌లో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు సబ్సిడీ రుణాల మంజూరు : ఎంపీడీఓ

రాప్తాడు: అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బండమీదపల్లి, గాండ్లపర్తి, మామిళ్ళపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పేదల జీవనోపాధులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ రుణాలు అర్హులకు అందిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు 200 మందికి పైగా లబ్ధిదారులు హాజరయ్యారన్నారు. బుధవారం రాప్తాడు, హంపాపురం, గొందిరెడ్డిపల్లి కెనరాబ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు సుబ్రహ్మణ్యం, రంగస్వామి పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఓబులమ్మ తెలిపారు.

రామగిరి: మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం రుణమేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎంపీడీఓ పూలనరసింహులు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు తప్పక హాజరుకావాలన్నారు. అభ్యర్థులు సంబంధిత అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

కనగానపల్లి: రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కుళ్లాయిస్వామి మంగళవారం తెలిపారు. కనగానపల్లి ఎస్‌బీఐ, కేఎన్.పాళ్యం, భానుకోట ఏపీజీబీ శాఖల పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుపత్రం, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో తప్పక హాజరుకావాలని కోరారు.

నగరంలో ప్రభుత్వ డెయిరీ విజయ పాల అమ్మకాలు : డీడీ

రాప్తాడు: అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ డెయిరీ విజయ పాలు అమ్ముతున్నట్లు డెయిరీ డీడీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పలు ప్రాంతాల్లో 200 లీటర్లకు పైగా పాలు విక్రయించినట్లు తెలిపారు. నగరంలోని విజయనగర్ కాలనీ, రామచంద్రనగర్, కలెక్టరేట్ రోడ్డు, కోర్టురోడ్డు, గుత్తిరోడ్డు, పాతవూరు, లక్ష్మీనగర్, సంఘమేశ్‌నగర్, ఏపీపీ ఆఫీసు, లలిత కళాపరిషత్, విజయ క్లాత్ సెంటర్, నీలిమా థియేటర్, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో డెయిరీ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకూ పాల పాకెట్లను విక్రయిస్తారన్నారు. ప్రజలు స్వచ్ఛమైన ప్రభుత్వ డెయిరీ విజయ పాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కస్తూర్బా విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం మండలం పరిధిలోని మహాత్మ గాంధీ, కస్తూర్బా పాఠశాలల్లోని విద్యార్థులకు ఎస్ఐ జగదీష్ మంగళవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలపై ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు: నియోజకవర్గంలోని రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం డిమాండ్ చేసింది. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సదస్సులో నాయకులు మాట్లాడారు. కూలీలకు పనులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాముడు, శివశంకర్, శివ, రామయ్య పాల్గొన్నారు.

చైతన్య స్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని చైతన్య స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ నారాయణస్వామి పాఠశాల విద్యార్థులకు టీకా వేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామపంచాయితీ ఎన్ఆర్ కాలనీలో మంగళవారం వర్షం కోసం పూజలు నిర్వహించారు. బొడ్రాయికి 101 బిందెల నీటితో అభిషేకం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీరాములు, పాలుపెద్దన్న, కుమ్మర వెంకటేశ్, నారాయణమ్మ, బొజ్జన్న, లింగన్న, సుబ్బరాయుడు పాల్గొన్నారు.


పంట వేయని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనాలు

కనగానపల్లి: ఖరీఫ్‌లో పంట సాగు చేయని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనాలు అందిస్తున్నట్లు ఏఓ జగదీశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తనాలైన అలసంద, పెసర, జొన్న, ఉలవలను ఉచితంగా అందిస్తోందన్నారు. ఇదివరకు వేరుశనగ, కంది ఇతర పంటలు సాగు చేయని రైతులకు మాత్రమే అందిస్తామన్నారు. ఇప్పటికే ఉలవలు గోదాముకు చేరుకున్నాయని, మిగిలిన ప్రత్యామ్నాయ విత్తనాలు కూడా వచ్చిన వెంటనే గ్రామాల వారిగా తేదీలు ప్రకటించి పంపిణీ చేస్తామన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని తాటిచెర్ల, రాచానపల్లి, సోములదొడ్డి, నారాయణపురం గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ మంగళవారం స్థానిక డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. 550 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఏఓ వాసుప్రకాశ్ తెలిపారు. ఎక్కువగా అలసంద, పెసలు, ఉలవలు రైతులు తీసుకెళ్లినట్లు తెలిపారు. బుధవారం కురుగుంట, కామారుపల్లి, సజ్జలకాల్వ, కందుకూరు, జంగాలపల్లి, గొళ్ళపల్లి గ్రామాల రైతులకు విత్తనాల పంపిణీ చేస్తామన్నారు.


కనగానపల్లి గోదాముకు చేరుకున్న ఉలవలు

గుండెపోటుతో కార్పొరేటర్ నరసింహులు మృతి


కార్పొరేటర్ నరసింహులు (ఫైల్)

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థ 34వ డివిజన్ కార్పొరేటర్ నరసింహులు మంగళవారం ఆకస్మికంగా అనారోగ్యంతో మృతి చెందారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా కార్పొరేటర్ నరసింహులుకు పేరుంది. అయితే ఆయన గత కొంతకాలంగా గుండె నొప్పితో బాధపడుతున్నారు. ఇటీవల మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లి వచ్చారు. నరసింహులు మృతి విషయం తెలుసుకున్న కార్పొరేటర్లు భౌతికకాయానికి నివాళులర్పించారు. మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు సరిపూటి రమణ, నటేష్ చౌదరి, విజయశ్రీ, హేమలత, మాజీ కార్పొరేటర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. బుధవారం అంత్యక్రియలు ఉంటాయని కుటుంబసభ్యులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డీపీఓ

రాప్తాడు: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా పంచాయితీ అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాప్తాడులో పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఈఓఆర్డీ సుమలత, పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పంచాయితీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

'సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదు'

అనంతపురం సెంట్రల్: సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణయ్య యాదవ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ తపాలఉద్యోగుల సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా క్రిష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారులు సిబ్బందిని బెదిరించి సమ్మెను నీరుగార్చాలని చూడటం సరికాదన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ నెల 24న జిల్లాలోని 86 సబ్‌పోస్టల్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

మట్టి వినాయకులే శ్రేయస్కరం

అనంతపురం జిల్లా పరిషత్తు : వినాయక చవితి పర్వదిన సందర్భంగా మట్టి విగ్రహాలను వినియోగించడమే శ్రేయస్కరమని ఎమ్‌రాల్డ్ రమణ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్‌రాల్డ్ రెస్టారెంట్ ఆవరణంలో పలువురు మహిళలకు మట్టివిగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ... ప్రతి ఏడాది మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం సాంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్నామన్నారు. ఇందులో భాగానే ఈ ఏడాది మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఆ మేరకు 2వేల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

రోగుల స్వస్థతకు ప్రత్యేక ప్రార్థనలు

అనంతపురం ప్రెస్‌క్లబ్: అనేక రోగాలతో, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, దీన జనులకు దేవుని మహిమ ద్వారా స్వస్థత కలగాలని నగరంలోని జీసెస్ కంపాషన్ చర్చ్‌లో పాస్టర్ మోసెస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభు వును పాటల ద్వారా మనవరస్తూ, మహిమ పరుస్తూ క్రీస్తు భక్తి గీతాలు ఆలకించారు. అనంతరం రోగాలతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఆత్మకూరు: పాఠశాలల్లో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కందుల ఓబులపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్‌పేట్‌లో కులశేఖర్‌రెడ్డికి...

అనంతపురం అర్బన్: సీనియర్ ఉపాధ్యాయుడు ఏపీటీఎఫ్(హెచ్) జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో పామిడి మండలం ఖాదర్‌పేట్ నుంచి గార్లదిన్నె మండలం కల్లూరుకు బదిలీ అయ్యారు. దీంతో మంగళవారం ఖాదర్‌పేట్‌లో ఆయనకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రుల బాధ్యత కీలకం

చెన్నేకొత్తపల్లి: పిల్లలను కేవలం పాఠశాలల్లో, వసతిగృహాల్లో చేర్పించినంత మాత్రాన తమ బాధ్యత ముగిసినట్టు కాదని, విద్యాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని సీకే.పల్లి హెచ్ఎం వెంకటేశ్వర్లప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బీసీ సంక్షేమ వసతిగృహంలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వార్డెన్ నారాయణనాయక్ అధ్యక్షత వహించారు. ఇప్పటికే వరుసగా రెండేళ్లుగా 10వ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు.

రోడ్డు భద్రతా కరపత్రాల పంపిణీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా అనంతపురం రూరల్ పోలీసులు మంగళవారం రోడ్డు భద్రతా కరపత్రాలను వాహనదారులకు పంపిణీ చేశారు. సీఐ క్రిష్ణమోహన్ ఆధ్వర్యంలో ఎస్ఐ జగదీష్ సిబ్బందితో కలిసి ఆలమూరు రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు, ఆటోడ్రైవర్లకు కరపత్రాలు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇదే క్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, ఓవర్‌లోడ్ వాహనదారులపై జరిమానాలు విధించారు. పది వాహనాలను ప్రాంతీయ రవాణా శాఖాధికారులకు అప్పజెప్పారు. రూ.3,700లు జరిమానా విధించారు.

సమస్యాత్మక గ్రామాలకు అనుమతి నిరాకరణ : సీఐ

కనగానపల్లి: సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు నిరాకరించినట్టు రామగిరి సీఐ యుగంధర్ పేర్కొన్నారు. కనగానపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన మంగళవారం తనిఖీ చేసి శాంతిభద్రతలపై ఎస్ఐ రామారావుతో ఆరా తీశారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. గొడవలు, అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాప్తాడు: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసులు అనుమతి పొందాలని ఎస్ఐ ధరణిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోకొన్ని గొడవలు, ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలన్నారు. అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నిజమైన అర్హులను గుర్తించండి

పుట్లూరు : మండలంలో ప్రతి ఏటా వివిధ కార్పొరేషన్లకు జరిగే లబ్ధిదారుల ఎంపికలో అర్హులను గుర్తించాలని మంగళవారం సీపీయం నాయకులు రామాంజి, సూరిలు కోరారు. నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని అడగ్గా తమ చేతిలో ఏది లేదంటూ అధికారులు చెప్పడం దారుణమన్నారు. ముందుగా జన్మభూమి కమిటీలను రద్దుచేసి అధికారుల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో రాజకీయ జోక్యం చేసుకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మూతపడ్డ బ్యాంకులు

యల్లనూరు : బ్యాంకు అధికారుల సమ్మెతో మండలంలోని బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. యల్లనూరు, వెన్నపూసపల్లి ఆంధ్రా బ్యాంకులతో పాటు తిమ్మంపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా బ్యాంకుకు తాళాలు వేసి బంద్ పాటించారు. దీంతో ఖాతాదారులు బంద్ అని తెలియక ఇబ్బందులు పడ్డారు.

గడ్డి సాగు చేసే రైతులు దరఖాస్తులు అందించాలి

యల్లనూరు : ఉపాధిహామీ పథకం ద్వారా గడ్డి పెంపకం చేపట్టే రైతులు వెంటనే పూరించిన దరఖాస్తులను పశువైద్యశాలలో అందించాలని పశువైద్యాధికారి తెలిపారు. గ్రామాలవారిగా దరఖాస్తులు అందించినట్లయితే వెంటనే మంజూరు కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 130 ఎకరాల్లో గడ్డిపెంపకానికి రైతులు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

గార్లదిన్నె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల కింద సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తోందన్నారు. అందులో భాగంగా గార్లదిన్నె మండలానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సుమారు 66 యూనిట్లు మంజూరు చేసిందన్నారు. ఎస్సీకి 59, ఎస్టీకి 5, బీసీకి 66, కాపుకి 60, జనరల్ ఆరు చొప్పున యూనిట్లు మంజూరు చేసిందన్నారు. సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు రావాలని తెలిపారు.

శింగనమలలో.. శింగనమల ఎంపీడీఓ కార్యాలయం నందు రుణమేళాను బుధవారం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్ జయరాములు తెలిపారు. మండలంలోని తరిమెల అనంత ప్రగతిబ్యాంక్, కల్లూరు స్టేట్ బ్యాంక్, గార్లదిన్నె అనంత ప్రగతి బ్యాంక్‌కు రుణమేళా క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాలు పొందడానికి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశామని, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో ఉదయం10 గంటలకు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు.

పుట్లూరులో.. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారు హాజరుకావాలన్నారు. కులధృవీకరణ, ఆధార్, ఆదాయ, రేషన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ నకళ్లను తీసుకొని ఉదయం 11 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

ఈ-క్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించండి

శింగనమల : మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఈ-క్రాప్ బుకింగ్‌ను సక్రమంగా నమోదు చేయాలని తహసీల్దార్ జీ నాగేంద్ర తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులు పొలాలకు వెళ్ళి రైతు పేరు, సర్వే నెంబర్, ఎంత భూమి ఉంది, ఏ పంటసాగు చేశారో వివరాలను తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదుచేయాలని తెలిపారు

పేకాటరాయుళ్ల అరెస్టు

గార్లదిన్నె: మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ సమీపంలో మంగళవారం పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చిందని, దీంతో వెంటనే సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేసి, నలుగురిని అరెస్టు చేశామని, వారి నుంచి సుమారు రూ.1100 స్వాధీనం చేసున్నామని ఎస్ఐ తెలిపారు.

మిలియన్ మార్చ్ పోస్టర్ విడుదల

పుట్లూరు : మండల కేంద్రంలోని ఎమ్మార్పీ కార్యాలయంలో మంగళవారం మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ప్రధానోపాధ్యాయులు నరసింహులు, శంకర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సూర్యనారాయణ, సీపీయస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుతో వచ్చి ఉత్తరాలు తీసుకెళ్లండి

శింగనమల: స్థానిక పోస్టాఫీస్ సిబ్బంది ఈ నెల 16 నుంచి సమ్మె కారణంగా ఉత్తరాల పంపిణీని నిలిపిపోయిందని, ప్రజలు, అధికారులు ఐడీ కార్డులు తీసుకుని వచ్చి వారికి సంబంధించిన ఉత్తరాలను తీసుకొని వెళ్లవచ్చని పోస్ట్‌మన్ శర్మాని తెలిపారు. కాగా మండలంలో ఈ నెల 16 నుంచి చేపట్టిన తపాలా ఉద్యోగాల సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఉద్యోగులు గురు మూర్తి, అబ్దుల్ నబి, సుబ్బా రెడ్డి, సత్య మూర్తి, రాజు కుళ్ళాయప్ప, భాగ్య లక్ష్మి ఈ సమ్మెలో పాల్గొన్నారు.



సమ్మె కారణంగా పంపిణీ కాని ఉత్తరాలు

జోరుగా ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ





శింగనమలలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అమృత
గార్లదిన్నెలో విత్తనకాయల కోసం క్యూ కట్టిన రైతులు

శింగనమల: శింగనమలలో రైతులకు మంగళవారం ప్రత్యామ్నాయ విత్తనాలను ఎంపీపీ అమృత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోందన్నారు. వందశాతం సబ్సిడీతో పెసర, అలసంద, కొర్రతో పాటూ మరికొన్ని విత్తనాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సత్యనారాయణ, ఏఈఓ శైలజ, ఎంపీఈఓ ఆదినారాయణ, సంధ్య, నరేష్, ఉమాదేవి పాల్గొన్నారు.

రైతులందరికీ ప్రత్యామ్నాయ విత్తనాలు

మండలంలోని రైతులందరికీ ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని ఏఓ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం శింగనమల, సోదనపల్లి, పీ మట్లగొంది గ్రామాల రైతులకు పెసర, అలసందులు, కొర్ర, జొన్న విత్తనాలను వందమంది రైతులకు పైగా వందశాతం సబ్సిడీతో అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ సత్యనారాయణ మాట్లాడుతూ... రైతులు అందరికీ తేదీల ప్రకారం అన్ని రెవెన్యూ గ్రామాలకు విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలజ, ఎంపీఈఓలు ఆది, సంధ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కోసం పాట్లు

గార్లదిన్నె: వర్షాధారం కింద ప్రత్యామ్నాయ పంటగా చేసేందుకు ప్రభుత్వం పెసులు, జొన్న, అలసందలు, కొర్రలు సజ్జలు తదితర ప్రత్యామ్నాయ విత్తనాలను ఉచితంగా అందచేస్తోంది. దీంతో మంగళవారం రెండవరోజు మంటిమడుగు, సిరివరం, కనుంపల్లి, ఇల్లూరు గ్రామాల రైతులకు వాటిని పంపిణీ చేశారు. ప్రత్యామ్నాయ విత్తనాల తీసుకునేందుకు మహిళా రైతులు సైతం వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులుగా క్యూలో నిలబడ్డారు. విత్తనాల కోసం ఎక్కువ మంది రైతులు రావడంతో కూపన్లు ఇచ్చేందుకు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విత్తనాల పంపిణీ చేయలేక అధికారులు తల లు పట్టుకున్నారు. రైతుల మధ్య తోపులట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఎలాంటి సంఘటనలు చో టు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. అ నంతరం వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి అలసందలు, పెసులు, జొన్నలు పంపిణీ చేశారు.

నేడు మర్తాడు, కోటంకలో..

ప్రత్యామ్నాయ విత్తనాలను బుధవారం మండలంలోని మర్తాడు, కోటంక గ్రామాల రైతులకు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రత్యామ్నాయ విత్తనాలు కావాల్సిన రైతులు భూమి పాసుబుక్కు, ఆధార్‌కార్డు తీసుకుని రావాలని తెలిపారు.

బుక్కరాయసముద్రంలో.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ విత్తనాలు సాగుచేసుకోవడానికి వందశాతం సబ్సిడీతో బుధవారం నుంచి విత్తనాలు పంపిణీచేయనున్నట్లు ఏఓ చిన్నమ్మ తెలిపారు. వేరుశనగ పంట సాగుచేయని రైతులకు మాత్రమే విత్తనాలను ఇస్తామని తెలిపారు. సాగుచేసుకున్న రైతులకు వందశాతం సబ్సిడీ విత్తనాలు ఇవ్వమని తెలిపారు. బుధవారం జంతలూరు, చెన్నరాయునిపల్లి, చెన్నంపల్లి, బొమ్మగానపల్లి గ్రామాలకు మాత్రమే విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండల రైతులు ఈ ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యల్లనూరులో.. మండలంలో వర్షాధార పంటలు సాగుచేయడానికి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందిస్తామని ఏఓ ఆంజనేయులు తెలిపారు. వేరుశనగ వేయని రైతులకు ఉలవలు, అలసందులు, జొన్నలు, పెసలు తదితర ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను వందశాతం సబ్సిడీపై అందిస్తామన్నారు. విత్తనాలు తీసుకువెళ్లిన రైతులు తప్పక సాగుచేయాల్సి ఉంటుందని తెలిపారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సుధాకర్ యాదవ్

బుక్కరాయసముద్రం : ప్రస్తుతం యువత ర్యాగింగ్‌కు పాల్పడి విలువైన ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని వడియంపేట గ్రామం వద్ద ఉన్న శ్రీ షిరిడిసాయి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ర్యాగింగ్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్స్‌ను సీనియర్లు ర్యాగింగ్ చేయవద్దని సూచించారు. జూనియర్ విద్యార్థులతో సఖ్యతగా మెలగాలని సూచించారు. ర్యాగింగ్ వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడంతో పాటు ర్యాగింగ్‌కు పాల్పడిన వారి జీవితాలు కూడా సర్వనాశనమవుతున్నారన్నారు. ర్యాగింగ్‌పై చట్టంలో కఠిన చర్యలు తీసుకునేలా ప్రస్తుతం ఉన్నాయన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ర్యాగింగ్‌ను నిరోధించడానికి పోలీసులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామనారాయణరెడ్డి, ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.



కళాజాతా నిర్వహిస్తున్న దృశ్యం

కాలుష్య నియంత్రణపై కళాజాతా

పుట్లూరు : మండల కేంద్రంలో కాలుష్య నియంత్రణపై మంగళవారం కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు సునీల్, శివ, ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను వాడాలన్నారు. ఇంధనం పొదుపు గురించి పాటల రూపంలో వివరించారు. చెట్లను పెంచితేనే కాలుష్య నియంత్రణ చేయవచ్చని తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

పెద్దవడుగూరు : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం, గణితం బోధించే ఉపాధ్యాయులకు సమగ్ర మూల్యాంకనంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠ్యాంశాలను విద్యార్థులకు ఏవిధంగా బోధించడం వల్ల వారు సులభంగా అర్థం చేసుకొని ఉత్తీర్ణులు అవుతారో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని ఎంఈఓ రాముడు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె

తాడిపత్రిటౌన్ : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పలు బ్యాంకుల ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్, బజార్ బ్రాంచ్, ఆంధ్రాబ్యాంకు, ఐడీబీఐ బ్యాంకు, కెనరా బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, అనంత గ్రామీణ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ నుంచి సీబీ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బ్యాంకుల విలీనాన్ని, నిరర్థక ఆస్తుల మాఫీలను మానుకోవాలన్నారు. ఉద్దేశ పూర్వక ఎగవేత దారలను శిక్షార్హులుగా ప్రకటించాలన్నారు. నిరర్థక ఆస్తుల వసూళ్ల విధివిధానాల కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులను అమలు చేయాలన్నారు. ప్రతిపాదిత ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. నిరర్థక ఆస్తుల భారాన్ని సామాన్య ప్రజానీకంపై చార్జీల రూపంలో వసూళ్ల చేయడం వ్యతిరేకిస్తున్నామన్నారు. జీఎస్టీ పేరుతో బ్యాంకు చార్జీలను పెంచవద్దన్నారు. నోట్ల రద్దు సమయంలో బ్యాంకులు పెట్టిన ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కారుణ్య నియామకాల విషయంలో అవలంబిస్తున్న విధానాలను బ్యాంకుల్లో కూడా అనుసరించాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజానీకానికి బ్యాంకు సేవను సులభంగా, చవకగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు షాషావలి, వలిచాంద్, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, సురేష్, రవితేజ, కీర్తివర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్, నరేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగేంద్ర, సురేష్, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





ర్యాలీ చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు, ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్‌కు తాళం వేసిన దృశ్యం

లోకల్ గైడ్
localguide



తాడిపత్రి మార్కెట్‌లో

కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోటా-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్యాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : బాహుబలి-2 (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకి నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: పిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్‌నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: ఆనందోబ్రహ్మ

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 340 హెచ్‌పీ గ్యాస్ : 320

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

29, 30న క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలు

యాడికి : స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఈనెల 20, 30 తేదీల్లో క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రంగయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగమ్మలు తెలిపారు. మొత్తం మండలవ్యాప్తంగా 70 బీసీ రుణాలు, 70 కాపు రుణాలు, 53 ఎస్సీ రుణాలు, 15 ముస్లిం మైనార్టీ రుణాలు, 3 ఎస్టీ రుణాలు, 1 క్రిస్టియన్ మైనార్టీ రుణాలు మంజూరు కాగా ఈ రుణాలను ఇచ్చేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 29న రాయలచెరువు స్టేట్ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, బీమలవాగుపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, తాడిపత్రి ఆంధ్రాబ్యాంకు పరిధిలోని దరఖాస్తుదారులకు, 30న యాడికి సిండికేట్ బ్యాంకు పరిధిలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి గాయాలు

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని పుట్లూరు రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డుప్రమాదంలో రామాంజినేయులు(28) అనే యువకుడు గాయపడ్డాడు. పెద్దవడుగూరు మండలం ముప్పాలగుత్తికి చెందిన రామాంజినేయులు ద్విచక్రవాహనంపై ఆటోనగర్‌కు వెళ్లి తిరిగి పట్టణంలోని వస్తుండగా పుట్లూరు రోడ్డులో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో గాయపడ్డ అతన్ని 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఎర్రతెగుళ్ల బారి నుంచి పంటను కాపాడుకోండి

పెద్దవడుగూరు : మండలంలో ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పత్తి పంటల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వల్ల పత్తి మొక్కలు ఎర్రబారి చనిపోవడం జరుగుతుందని వ్యవసాయాధికారి రూపస్‌రౌనాల్డ్ తెలిపారు. వీటి నివారణకు పంటల్లో అంతర సేద్యం చేసి మెగ్నీషియం సల్ఫేట్‌ను ఒక లీటరు నీటిలో ఒక గ్రాము, పొాస్ను 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల నివారించవచ్చన్నారు. అలాగే పత్తి పంటలో పచ్చదోమ, తామర పువ్వు ఉన్నట్లయితే ఫ్రొఫినోపాస్, వేపనూనెను పంటలో పిచికారి చేస్తే తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నార్పల: మండలంలోని కుర్లగానిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం ఎస్‌ఐ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రూ. 1600లు నగదును, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని బుధవారం కోర్టుకు హాజరుపరుస్తామని ఎస్‌ఐ తెలిపారు.

రైతులకు రుణమాఫీ మొత్తం ఇవ్వాలి : రైతు సంఘం

బుక్కరాయసముద్రం : ప్రస్తుతం వరుస కరువులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం కింద మంజూరైన డబ్బును రైతులకు పూర్తిగా ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో శింగనమల నియోజకవర్గ రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ మొత్తం చేస్తామని ప్రకటించి మోసం చేసిందన్నారు. ప్రస్తుతం పంటలు పండక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం రైతులను కనికరించడం లేదన్నారు. వెంటనే రైతులకు ప్రకటించిన రుణమాఫీ మొత్తం నగదును ఒకేసారి ఇవ్వా లని డిమాండ్ చేశారు. వీటితో పాటు ప్రస్తు తం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవడానికి ప్రభుత్వం ఎకరాకు రూ. 10వేలు చొప్పు న ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జి ల్లా అధ్యక్షుడు నాగరాజు, మండల సీపీఎం కార్యదర్శి కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా నా యకులు శివారెడ్డి, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, కేశవరెడ్డి, చెన్నారెడ్డి, వెంగమనాయుడు, రామసుబ్బారెడ్డి, పుల్లయ్యరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని ప్రకాశం హైస్కూల్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. మంజునాథ దంతవైద్యశాలకు చెందిన డాక్టర్ సోమసుందర్‌రెడ్డి 650మంది విద్యార్థుల కు దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు హరినాథరెడ్డి, కార్యదర్శి మైనుద్దీన్, కోశాధికారి బాషాజాన్, గద్దంజ్యోతి, నాగేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, బీసీ కుల్లాయప్ప, కిశోర్, రాజానాయుడు, దాము, జెటు తదితరులు పాల్గొన్నారు.



దంతవైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

వాహనదారులకు కౌన్సెలింగ్

బుక్కరాయసముద్రం : రోడ్డు ప్రమాదాల నివారణపై మండల పరిధిలోని ఒడియంపేట గ్రామం వద్ద ఉన్న జాతీయ రహదారిపైన వాహనదారులకు ఎస్‌ఐ సుధాకర్ యాదవ్ కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు, డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి జరిమానా విధించి హెల్మెట్ ధరించాలని సూచించారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన

శింగనమల: మండలంలో ఆరు పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాల పనుల్లో అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్ జయరాములు తెలిపారు. ఎంపీడీఓ ఆర్ జయరాములు, ఐకేపీ ఏపీఎం నీలామణి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీలత, ఏపీఓ ఓబన్న, తహసీల్దార్ నాగేంద్ర అవగాహన కల్పించి లబ్ధిదారుల నుంచి పనులు వేగవంతం చేయడం జరుగుతోందన్నారు.

ఇక నుంచి డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ విధానం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

తాడిపత్రిరూరల్ : 2017-18 విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ నారాయణస్వామి ఆధ్వర్యంలో దీనికి సంబంధించి ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థులకు చాలా లాభం ఉందని తెలిపారు. సీబీసీఎస్ ప్రకారం విద్యార్థులు వారికిష్టమొచ్చిన సబ్జెక్టులను ఎన్నుకొని చదువుకునే అవకాశం కలదన్నారు. కో-ఆర్డినేటర్ వెంకటరాముడు సెమిస్టర్ విధానం గురించి అధ్యయనకేంద్రం కౌన్సిలర్లకు వివరించారు. విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు ఈనెల 24 చివరి తేదీ అన్నారు. అపరాధ రుసుముతో అక్టోబర్ 5 వరకు ఫీజు కట్టవచ్చన్నారు. పూర్తివివరాలకు 9492411378 నెంబరుకు ఫోన్‌చేసి సంప్రదించాలని తెలిపారు.

నోటుపుస్తకాల పంపిణీ

పెద్దపప్పూరు : మండలంలోని టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గార్లదిన్నె, కొట్టాలపల్లి, పసలూరు, చిన్నపప్పూరు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం నోటుపుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మాధవ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దాతలు ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఇలాంటివి స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, టీఎస్ఆర్ ట్రస్టు నాగార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

పెద్దవడుగూరు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినాయకచవితి ఉత్సవ కమిటీ సభ్యులతో సీఐ నరేంద్రరెడ్డి, ఎస్‌ఐ రమణారెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వినాయక ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మాణిక్యం, సుబ్బారావు, రవి, జనార్ధన్‌రెడ్డి, రంగనాయకులు పాల్గొన్నారు.

లాభాల బాటలో ఆర్టీసీ : ఈడీ

తాడిపత్రిటౌన్ : ప్రజలకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందిస్తోందని, తద్వారా ఏడాదికేడాది నష్టాలను గణనీయంగా తగ్గిస్తోందిన ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది అనంతపురంలో జిల్లాలో రూ.32.80 కోట్లు నష్టం రాగా, ఈ ఏడాది రూ.15.73 కోట్లకు తగ్గిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ ఆదాయం పెంచుకోవడం ద్వారా నష్టాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. ఆదాయంలో వరుసగా అనంతపురం, కదిరి, హిందూపురం, తాడిపత్రి డిపోలు ఉన్నాయన్నారు. ఈ ఏడాది డివిజన్ పరిధిలో 279 కొత్త బస్సు సర్వీసులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో అనంతపురం జిల్లాకు 92, కడపకు 70, కర్నూలుకు 117 బస్సు సర్వీసులు ఉన్నాయన్నారు. కడప నుంచి అమరావతికి రెండు బస్సులను ఏర్పాటుచేశామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ రామారావు

ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లు ఎంపిక

జూన్, జూన్ నెలల్లో మెరుగైన సేవలందించి ఆర్టీసీకి ఆదాయం పెంచిన డ్రైవర్లు, కండక్టర్ల ను ఎంపిక చేశారు. కండక్టర్లు ప్రతాప్ నారాయణయాదవ్, మహేష్, రామమూర్తి, రహంతుల్లా, ఎస్ఎం బాషా, శ్రీనివాసులును ఉత్తమ కండక్టర్లుగా గుర్తించారు. డ్రైవర్లు దాదాఖలందర్, దాదాబాషా, ఆటోగ్యారేజ్ ఆర్‌సీ రెడ్డి, మెకానిక్ ఎంఆర్‌సీ రెడ్డి, ఆర్ఫ్ పుల్లయ్యను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించారు. వీరికి స న్మానం చేసి మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీటీయం గోపాల్‌రెడ్డి, డిపో మేనేజర్ ఆవుల నరేంద్రరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా కింద నగదు చెల్లింపు



చెక్కును అందజేస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్ : మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మూడు కుటుంబాలకు చంద్రన్న బీమా పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.25వేల చొప్పున చెక్కులు అందచేసినట్లు సర్పంచ్ చింబిలి వెంకటరమణ తెలిపారు. రమేష్‌రెడ్డికాలనీకి చెందిన మృతురాలు షేక్‌హుసేన్‌బీ కుటుంబసభ్యులు, గన్నెవారిపల్లికాలనీకి చెందిన మృతుడు చింతా నారాయణస్వామి కుటుంబసభ్యులు, మృతురాలు లక్ష్మీదేవి కుటుంబసభ్యులకు చెక్కులు అందచేసినట్లు తెలిపారు. ఇదివరకే అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలను ఒక్కో కుటుంబానికి అందచేశామని, ఇప్పుడు రూ.25వేల చొప్పున అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ ఖాదర్‌బాషా, కార్యదర్శి రమాదేవిలు పాల్గొన్నారు.

31వ వార్డులో ఎంఆర్ టీకాలు

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని 31వ వార్డు జూటూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం వార్డు కౌన్సిలర్ సరితకుమారి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పిల్లల హాజరుపట్టికను కౌన్సిలర్ పరిశీలిచారు. పిల్లలకు చదువు బాగా చెబుతున్నారా అని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ విజ్జి, పావురాల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, నర్సులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంట విత్తనాల పంపిణీ

తాడిపత్రిరూరల్ : మండలంలోని రైతులకు ప్రత్యామ్నాయ పంట విత్తనా పంపిణీ మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర తెలిపారు. ఇందులో భాగంగా జొన్నలు, సజ్జలు, కొర్రలు వందశాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామాలవారిగా విత్తన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాలవారిగా విత్తన పంపిణీ తేదీల వివరాలను ముందుగానే తెలియచేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులోభాగంగా బుధవారం వెలమకూరు గ్రామానికి విత్తన పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే విత్తనం తీసుకునే రైతులు విత్తనాన్ని దుర్వియోగం చేసుకోబోమని ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించవలసి ఉంటుందన్నారు. పంట విత్తిన తర్వాత ఈక్రాప్ బుకింగ్ ద్వారా రైతు విత్తనం వేశాడా లేదా అన్నది నిర్ధారించబడుతుందన్నారు. ఇందుకు రైతులు సహకరించి పంట వేసుకునే రైతులు మాత్రమే విత్తనాన్ని తీసుకువెళ్లాలని తెలిపారు. అలాగే ఇప్పటివరకు ఏ పంట వేయని రైతులకు మాత్రమే ఈ విత్తన పంపిణీ ఉంటుందని ఇన్‌చార్జ్ ఏడీఏ తెలిపారు.

బదిలీ అయిన టీచర్లకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు : మండలంలోని జూటూరు గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమణారెడ్డి, పార్థసారథి, రాజేశ్వరి, డీ శ్రీనివాసులు, చంద్రశేఖర్, మల్లికార్జునరెడ్డిలను ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ఎంతో సేవ చేశారని, అందరం కలిసిమెలసి ఉంటూ విద్యార్థుల భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకుంటూ ఉండేవారమని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ వన్నూరు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ పంపిణీ

పెద్దవడుగూరు : మండలంలో ఉన్న జిల్లాపరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మొత్తం 46పాఠశాలలకు నూతనంగా గ్యాస్ కనెక్షన్‌ను మంజూరు చేస్తున్నట్లు ఎంఈఓ రాముడు తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఇక మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదే వండాలన్నారు.

గుంతకల్లులో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్నరాజశేఖర్‌రెడ్డి

పెద్దవడుగూరు : గుంతకల్లులో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని రైల్వేజోన్ సాధన సమితి అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలకులు రాయలసీమకు ద్రోహం చేస్తున్నారన్నారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నారు. పూర్వ అనంతపురానికి రావలసిన ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని తరలించుకుపోయారన్నారు. విభజన చట్టం ప్రకారం రావలసిన ఎయిమ్స్ హాస్పిటల్, సెంట్రల్ యూనివర్సిటీలు ఆంధ్రా ప్రాంతంలో ఏర్పాటుచేసి రాయలసీమకు ద్రోహం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి, పెద్దిరెడ్డి, హెడ్మాస్టర్ పాండురంగ, వన్నూరు, సదాశివం, నూర్‌మహమేడ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తాడిపత్రిటౌన్ : పట్టణంలోని నంద్యాల రోడ్డులో మంగళవారం ఎస్‌ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన వాహన రికార్డులు లేని 21వాహనాలకు రూ.2,400ల జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మసీదుల మరమ్మతులకు నిధులు



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌చైర్మన్

తాడిపత్రి : పట్టణంలోని ఎనిమిది మసీదుల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా తెలిపారు. స్థానిక కార్యాలయంలో ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ హైఖాద్రితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని సీబీ రోడ్డులో ఉన్న బౌలి మసీదు, ఆంధ్రా బ్యాంకు వద్దగల హసీనా పీర్ మసీదు, నందలపాడులోని సున్నీ రజా జామియా మసీదు, పడమటి గేరిలో రోజా మసీదు, టైలర్స్‌కాలనీలోని నురానీ మసీదు, యల్లనూరు రోడ్డులోని గౌసియా మసీదు, ఆర్మీ బంగ్లా వద్దగల కలందరీయ మసీదు, చిన్న బజారులోని అస్సార్ మసీదులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఒక్కో మసీదు మరమ్మతులకు రూ.20వేలు చొప్పున నిధులు వచ్చాయన్నారు. మొత్తం 12మసీదులకు గాను 8మసీదులకు నిధులు వచ్చాయని, రెండో విడతగా మిగిలిన నాలుగు మసీదులకు నిధులు మంజూరవు తాయని తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి కృషిచేశా రని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు జాకీర్, సందాని సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

యాడికి : మండలంలోని బోగాలకట్ట గ్రామానికి చెందిన వాల్మీకి నడిపి భాస్కర్‌కు ఎంపీపీ రంగయ్య మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఇతను ఆరోగ్యం సరిగాలేక ఆస్పత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.19,880ల చెక్కు మంజూ రైంది. ఆ చెక్కును ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపీపీ

తాడిపత్రికి చేరిన సత్యసాయి రథం



తాడిపత్రిటౌన్ : ఒడిశా రాష్ట్రం పూరి నుంచి బయలుదేరిన సత్యసాయి రథం మంగళవారం తాడిపత్రికి చేరింది. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా రథం ఊరేగింపు జరిగింది. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.

'కియా' ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

అనంతపురం ప్రెస్‌క్లబ్ : జిల్లాలో ఏర్పాటు చేయనున్న కియా కార్ల పరిశ్రమ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీసీఎం కార్యాలయంలో సమితి జిల్లా కార్యదర్శి నల్లప్ప మాట్లాడారు. జిల్లాలో వేలమంది డిగ్రీ, బీటెక్, పీజీ చేసిన నిరుద్యోగులు ఉన్నారన్నారు. కార్ల పరిశ్రమలో స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 23 రకాల ఉద్యోగాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించాలని కోరారు.

బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలి : అడిషనల్ డైరెక్టర్

అనంతపురం వైద్యం : పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, అందుకనుగుణంగా వైద్యులందరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ గీతాప్రసాదిని పేర్కొన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ అధ్యక్షతన స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పలువురు ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డీసీహెచ్‌ఎస్ రమేష్‌నాథ్, అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అదనపు వైద్యశాఖాధికారి అనిల్‌కుమార్, 104 చంద్రన్న సంచార చికిత్స వాహనాలు, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ తదితర అధికారులతో ఆమె మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఆయా విభాగాల వారిగా అందించిన సేవలు, అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రోగ్రామ్ ఆఫీసర్ తమ పరిధిలోని ప్రభుత్వాస్పత్రుల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు వైద్యసేవల్లో అంతరాయం లేకుండా చూడాలన్నారు. సేవలను గ్రేడ్‌లుగా గుర్తించి మరింత మెరుగుపరిచేలా చూడాలన్నారు. జిల్లాలోని 12 ఆసుపత్రులను హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి, 12 రకాల నాణ్యమైన సేవలందించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యఆరోగ్య శాఖ ఏడీ గీతాప్రసాదిని

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించి, మాతాశిశుమరణాలు నివారించాలన్నారు. 104 చంద్రన్న సంచార చికిత్స, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రతిఒక్కరూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఐఓ పురుషోత్తం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్, వైవీరావు, పీఓడీటీ సుజాత, డబ్ల్యుహెచ్‌ఓ రీతిష్‌బజాజ్, మలేరియా అధికారి దోసారెడ్డి, ఎపిడామలజిస్ట్ రామక్రిష్ణ, 108, తల్లీబిడ్డ సమన్వయకర్త అంజన్‌రెడ్డి, 104 చంద్రన్న సంచార వాహనాల సమన్వయకర్త వరప్రసాద్, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్యకేంద్రాల కోఆర్డినేటర్ ఆంజినేయులు, డిప్యూటీ డెమో ఉమాపతి, నాగరాజు, గంగాధర్, డీపీహెచ్‌ఎన్‌ఓ లక్ష్మినరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాన్‌కమ్యూనికెబుల్ డిసీజెస్ కేంద్రాన్ని వైద్యఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ గీతాప్రసాదిని బుధవారం ప్రారంభిచనున్నట్లు డీఎంహెచ్‌ఓ వెంకటరమణ తెలిపారు. అనంతరం జిల్లాలోని గుత్తి, గుంతకల్లు తదితర ప్రాంతాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ అమలు పక్రియను పరిశీలించనున్నట్లు తెలిపారు.

ఈ-ఆఫీస్‌పై వ్యవసాయ అధికారులకు శిక్షణ

అనంతపురం కలెక్టరేట్ : వ్యవసాయ అధికారులకు ఈ-ఆఫీస్ నిర్వహణపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో హెచ్ సెక్షన్ డీటీ భాస్కర్‌నారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రంలో వ్యవసాయ శాఖ డీడీఏలు, ఏడీలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గోపాల మిత్రల అర్ధనగ్న ప్రదర్శన

అనంతపురం కలెక్టరేట్ : స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నాలుగో రోజు గోపాల మిత్రల ధర్నా కొనసాగింది. అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ గత ఏడాది అన్యాయంగా తొలగించిన 66 మంది గోపాలమిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంత వరకూ ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీ

ఆంధ్రా జట్టులో గిరినాథ్‌రెడ్డికి చోటు

అనంతపురం స్పోర్ట్స్ : హైదరాబాద్‌లో జరగనున్న మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీలో పాల్గొంటున్న ఆంధ్రా జట్టులో అనంతపురం జిల్లాకు చెందిన గిరినాథ్‌రెడ్డికి చోటు దక్కిందని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాబుద్దీన్ తెలిపారు. గిరినాథ్‌రెడ్డి అండర్-19 భారత జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యాడన్నారు. ఇటీవల జరిగిన అండర్-19 అంతర్ రాష్ట్ర పోటీల్లో ఆల్‌రౌండర్‌గా రాణించి సెలెక్టర్లను ఆకట్టుకున్నారని తెలిపారు. బుధవారం ప్రారంభ పోటీల్లో హైదరాబాద్ కోల్ట్స్ జట్టుతో తలపడనున్నారు.

ఫొటోగ్రాఫర్ కూతురు వివాహానికి సాయం



వివాహానికి గృహ సామగ్రి అంద జేస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లాకేంద్రానికి చెందిన ఫొటో, వీడియో గ్రాఫర్లు ఔదార్యాన్ని చాటుకున్నారు. తోటి ఫొటోగ్రాఫర్ కూతురు వివాహానికి రూ.55 వేలు విలువ చేసే ఇంటి సామగ్రిని, రెండు పాకెట్లు బియ్యాన్ని మంగళవారం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తి పట్టణంలో ఫొటోగ్రాఫర్‌గా అబ్దుల్ కరీం జీవనం సాగిస్తూ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారన్నారు. కుమార్తె అప్సరా బాను వివాహం ఈ నెల 23న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో తమవంతు సాయంగా ఇంటి సామగ్రిని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో నగర ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు చాంద్‌బాషా, గౌరవాధ్యక్షుడు గోవిందు, వైస్ ప్రెసిడెంట్ నీలిమా మల్లి, కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శివ, కోశాధికారి దాము, చంద్ర, వలి, జిలాన్, అంజి, సుధాకర్, ప్రతాప్, విశ్వ, ఫారుక్, గుత్తి ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధక్షుడు నిరంజన్, గౌరవాధ్యక్షుడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్‌లో పరిశోధనలకు డాక్టరేట్



టీ నర్మద

ఎస్కేయూ: ఎలక్ట్రానిక్స్‌లో పరిశోధనలకుగానూ టీ నర్మదకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె ఆచార్య లక్ష్మయ్య పర్యవేక్షణలో డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రాస్‌బెర్రి బెస్ట్ సిస్టమ్ ఫర్ ప్రీ పెయిడ్ ఎలక్ట్రిసిటీ మీటర్ అన్న అంశంపై పరిశోధనకు వర్శిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. ఆచార్య లక్ష్మయ్య పర్యవేక్షకుడిగా ఇది 7వ పీహెచ్‌డీ. దీంతో ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు ఆయనను అభినందించారు.



వైద్య సిబ్బందితో ఆరా తీస్తున్న కేఎస్‌ఎస్ వెంకటేశ్వరరావు

ప్రసవాల్లో అలసత్వం తగదు

జాగ్రత్తగా పనిచేయాలి : ఇన్‌చార్జి సూపరింటెండెంట్

అనంతపురం వైద్యం : ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కొందరు వైద్యుల నిర్వాకంతో ఆస్పత్రికి చెడ్డపేరు వస్తోందని, విధుల్లో జాగ్రత్తగా పని చేయాలని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేఎస్‌ఎస్ వెంకటేశ్వరరావు అదేశించారు. ఆయన ఆస్పత్రి ఆర్‌ఎంఓ లలితతో కలిసి ఆసుపత్రిలోని పలు ఓపీలలో మంగళవారం వైద్యసేవలను పరిశీలించారు. లేబర్‌వార్డులో కొందరు గర్భిణులు వైద్యులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసం మంచాలు కూడా లేవని అవేదన వ్యక్తం చేశారు.సకాలంలో వైద్యమందించాలని వైద్యులు, సిబ్బందిని ఆయన అదేశించారు. గర్భవతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్వేత, శానిటరీఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న పాల్గొన్నారు.

జాతీయ త్రోబాల్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థి వంశి

అనంతపురం అర్బన్: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రుద్రంపేట శ్రీచైతన్య బ్రాంచ్ విద్యార్థి వంశి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వంశి పాల్గొని సత్తాచాటుకున్నాడు. ఈ నెల 24 నుంచి 27 వరకూ కర్ణాటకలోని మండ్యాలో జరగనున్న జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి వంశి పాల్గొనబోతున్నారు. అలాగే జిల్లాలో జరిగిన యోగా పోటీల్లో చందు, అనిష్ నాయక్, సంజయ్‌నాథ్‌రెడ్డి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం క్రీడా ఆణిముత్యాలను విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రంగారావ్, డీన్స్ రాధాకృష్ణ, అప్పలరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి తదితరులు

రైళ్లలో స్వచ్ఛతపై సీనియర్ డీఓఎం ఆరా

అనంతపురం సెంట్రల్: రైళ్లలో స్వచ్ఛతపై సీనియన్ డీఓఎం (సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ మేనేజర్) ఆంజనేయులు ఆరాతీశారు. మంగళ వారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక రైల్వే స్టేషన్‌లోని స్టేషన్ మేనేజర్ తిప్పే నాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు అశోక్, శర్మ, అనిల్‌కుమార్, శివరంగ ప్రసాద్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.పలు శాఖాపరమైన అంశాలపై చర్చించారు. అనంతరం స్వచ్ఛ రైల్వే ప్రోగ్రాంలో భాగంగా ధర్మవరం నుంచి విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైల్ బోగిలోకి వెళ్లి స్వచ్ఛతపై ఆరాతీశారు. ప్రయాణీకులను అడిగి వివరాలు నమోదుచేసుకున్నారు. అనంతరం రైల్లో స్వచ్ఛతకు ఎక్కడా రాజీపడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



రైళ్లలో పరిశీలనకు వెళ్తున్న సీనియర్ డీఓఎం ఆంజినేయులు

దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉండాలి : ఏసీసీ కౌన్సిల్ అధ్యక్షుడు ఆనంద్

అనంతపురం కార్పొరేషన్ : దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం గుత్తి రోడ్డులోని కల్వరి ప్రార్థనా మందిరంలో కౌన్సిల్ పాస్టర్లు, సభ్యులు భారత రాజ్యాంగ వ్యవస్థపై చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మంత్రి బేషరతుగా దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు మధుసూదన్‌రావు, కృపదాసు, ఆంటోనీ విల్సన్, నాగేశ్వర్‌రావు, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

విజ్జి ట్రోఫీకి ముగ్గురు ఎంపిక

అనంతపురం స్పోర్ట్స్ : విజయనగరంలో ఈనెల 28వ తేదీ నుంచి జరగనున్న విజ్జి ట్రోఫీలో పాల్గొంటున్న ఆంధ్రా జట్టుకు అనంతపురం జిల్లాకు చెందిన ఓపెనర్ డీబీ ప్రశాంత్ కుమార్, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌ఖాన్, ఆల్ రౌండర్ గిరినాథ్ ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాబుద్దీన్ తెలిపారు. గత ఏడాది జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచుల్లో డీబీ ప్రశాంత్‌కుమార్ రెండు సెంచరీలు సాధించి మొత్తం 695 పరుగులు చేశారు. షోయబ్ ఖాన్ టీ- 20, వన్డే మ్యాచుల్లో ఆంధ్రా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబర్చారు. విజయనగరంలో మొదటిసారి ఆంధ్రా సంఘం నిర్వహిస్తున్న విజ్జి ఇన్విటేషన్ ట్రోఫీకి జిల్లా నుంచి ఎంపికయ్యారు. గిరినాథ్‌రెడ్డి ఆంధ్రా జట్టు వన్డే, టీ-20 పోటీల్లో ప్రాతినిధ్యం వహించి రాణించారు. వీరిని జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు మాంచో ఫెర్రర్, కార్యదర్శి కెఎస్ షాబుద్దీన్ అభినందించారు.

అనారోగ్యంతో జూనియర్ అసిస్టెంట్ మృతి

ఆంధ్రజ్యోతి, అనంతపురం : జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శోభారాణి(42) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. బుక్కపట్నం మండలం అగ్రహారం ఆమె స్వగ్రామం. మృతికి జిల్లా పోలీస్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు గోపీ, కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలనాధికారి సూర్యనారాయణ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు త్రిలోక్‌నాథ్ సంతాపం తెలిపారు.

విధి నిర్వహణలో అశ్రద్ధ వీడాలి : డీఎస్ఓ

అనంతపురం కలెక్టరేట్ : విధి నిర్వహణలో అశ్రద్ధ వీడి, పెండింగ్ పనులు పూర్తి చేయాలని డీఎస్‌ఓ శివరాంప్రసాద్ ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో డీఎస్‌ఓ కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఆయా విభాగాల అధికారులు పర్యవేక్షించి పెండింగ్ పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. సమన్వయంతో పనిచేసి సివిల్‌సప్లై శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ శోభారాణి, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనావాస ప్రాంతాల్లో మద్యం షాపులు తొలగించాలి : ఐద్వా



మాట్లాడుతున్న సావిత్రమ్మ

అనంతపురం ప్రెస్‌క్లబ్: పాఠశాలలు, దేవాలయాలు, జనావాస రద్దీ ప్రాంతాల్లో మద్యం షాపులను వెంటనే తొలగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ డిమాండ్ చేశారు. మంగళవారంస్థానిక సీపీఎం కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు తాగడానికి నీరులేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం ఆదాయమే పరమావదిగా మద్యాన్ని ఏరులై పారిస్తోందన్నారు. అధిక సంఖ్యలో మద్యం షాపులు ఏర్పాటు చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, కార్యదర్శి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల జారీ

అనంతపురం కలెక్టరేట్ : ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో నెటాఫిన్ సౌజన్యంతో మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు జారీ చేశారు. మంగళవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో 25 మంది అభ్యర్థులకు ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ఏపీడీలు విజయశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల పొలాల్లో నిబంధనల మేరకు డ్రిప్ పరికరాలు బిగించేందుకు పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ తీసుకున్న వారిలో డిగ్రీ పూర్తి చేసిన వారుంటే డ్రిప్ కంపెనీలు కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పిస్తారన్నారు. సర్టిఫికెట్లు పొందిన అభ్యర్థులు ఫిట్టర్‌గా స్థానికంగా పనులు చేసుకోవచ్చన్నారు. డ్రిప్ కంపెనీలు ఆయా అభ్యర్థులకు తొలి ప్రాధాన్యమివ్వా లన్నారు. భవిష్యత్‌లో మరింత మందికి శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో నెటాఫిన్ ఏరియా మేనేజర్ కనకరాజు, అ గ్రనామిస్టు రమణారెడ్డి పాల్గొన్నారు.

టీ కేఫ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : డీఎస్పీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : జిల్లా కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు పటిష్ట చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ మల్లికార్జున వర్మ, సీఐలు, ఎస్‌ఐలతో కలిసి మంగళవారం సాయంత్రం టీ కేఫ్‌లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కోర్టురోడ్డులోని కేఫ్‌లతో ప్రారంభించి కమలానగర్‌లోని పలు కేఫ్‌లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కేఫ్‌ల నిర్వాహకులకు డీఎస్పీ పలు సూచనలు, ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. కేఫ్‌లలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఊతమివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు చొరవ చూపాలన్నారు. తద్వారా నిర్వాహకులకు ప్రయోజనం చేకూరుతుందని, నిర్వాహకులు అర్థం చేసుకొని పోలీసులకు సహకరించాలన్నారు.

గ్రంథాలయ ఉద్యోగిని దాతృత్వం

మానసిక వికలాంగ పాఠశాలకు రూ.10వేల విరాళం

అనంతపురం అర్బన్: గ్రంథాలయ శాఖలో పనిచేస్తున్న చిరుద్యోగి సరస్వతమ్మ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తన సంపాదనలో ప్రతి ఏటా కొంత సొమ్మును ఇతరుల కోసం సాయం చేస్తున్నారు. ఇందులో భాగంగా మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలకు ఏటా రూ.10 వేలు ఆర్థికసాయం చేస్తున్నారు.ఈ విద్యాసంవత్సరానికి మరోసారి విరాళం అందజేశారు. ఈ సొమ్మును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోహిద్దీన్ చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులు గురుమూర్తి, సుధాకర్‌లకు అందజేశారు. అనంతరం గౌస్ మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక వాటికి వృథాగా వ్యయం చేస్తున్నారన్నారు. మా ఉద్యోగిని సరస్వతమ్మ ప్రతి ఏటా బుద్ధిమాంద్యత పిల్లల కోసం డబ్బు విరాళంగా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. మనిషి జీవితం చాలా గొప్పదన్నారు. మానవత్వం కనబర్చినప్పుడే విలువ ఉంటుందని సూచించారు కార్యక్రమంలో జాఫర్, గోపాల్, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రూ. 10వేల చెక్కును అందజేస్తున్న దృశ్యం

సైరా నరసింహారెడ్డి చిత్రం విజయవంతం దిశగా సాగాలి

- ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు
- చిరంజీవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కాయగూరల లక్ష్మీప్రసాద్



గౌరి థియేటర్‌లో చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

అనంతపురం వైద్యం : సినీ చరిత్రలో ఎన్నో ఉత్తమ చిత్రాలను నటించి అద్భుత నటన ప్రదర్శించి తెలుగు ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకున్న మెగాస్టార్ చిరంజీవి నూతనంగా నటిస్తున్న సైరా నరసింహారెడ్డి చిత్రం అద్భుతంగా ప్రదర్శించి విజయం దిశగా సాగాలని చిరంజీవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కాయగూరల లక్ష్మీప్రసాద్ ఆకాంక్షించారు. చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గౌరి థియేటర్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరంజీవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కాయగూరల లక్ష్మీప్రసాద్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిస్తున్న సైరా చిత్రం కూడా మంచి గుర్తింపు తీసుకొచ్చేలా చిత్రీకరించి తెలుగు చలనచిత్ర సీమకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. మెగాస్టార్ చిరంజీవి తనదైన శైలిలో అద్భుత నటన ప్రదర్శించాలని, అభిమానులను ఉత్తేజపరచాలన్నారు. కార్యక్రమంలో చిరంజీవి సేవా సమితి నాయకులు జేకే రమేష్, నాగేంద్ర, ఇంద్ర, ఆరిఫ్, బాబావలి, మెకానిక్ బాషా, దినేష్, క్రిష్ణ, గోపాల్, లక్ష్మి, నూర్ అహ్మద్, గౌరి థియేటర్ మేనేజర్ నాగరాజు, సిబ్బంది లక్ష్మన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి





సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మల్లికార్జున వర్మ, హాజరైన నగర ప్రముఖులు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : డీఎస్పీ మల్లికార్జున వర్మ

ఆంధ్రజ్యోతి అనంతపురం: వినాయకచవితి పండుగను నగర వాసులుందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ మల్లికార్జున వర్మ పిలుపునిచ్చారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు అందుకు సహకరించాలని సూచించారు. స్థానిక టీటీడీ కల్యాణమండపంలో త్రీటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సీఐ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీఎస్పీ మల్లికార్జునవర్మతో పాటు అగ్నిమాపక, నగర పాలక సంస్థ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ మంటపాల నిర్వాహకులకు డీఎస్పీ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణాన్ని కల్పించే దిశగా గణేష్ మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతితోనే విగ్రహాల మంటపాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోపాలకు తావు లేకుండా మంటపాలు నిర్మించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలన్నారు. వాహనాలరాకపోకలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంటపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సౌండ్ సిస్టమ్‌లోనూ నిబద్ధత పాటించాలన్నారు. ఇతరులకు అసౌకర్యం కలిగించేవిధంగా వ్యవహరించవద్దన్నారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్న సందర్భంలో భక్తిభావంతో కూడిన పాటలనే మంటపాల్లో ప్లే చేయాలన్నారు. విద్యుత్ కాంతులు ఏర్పాటులో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనంలోనూ ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. నగరపాలక, అగ్నిమాపక శాఖ, విద్యుత్ అధికారుల సహకారం తీసుకుని పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి లింగమయ్య, సీఐలు క్రిష్ణమోహన్, సాయిప్రసాద్, నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భద్రత కల్పించడమే ధ్యేయం : సీఐ

- పంతులకాలనీ, చంద్రబాబుకొట్టాలలో గ్రామ సభ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : ప్రజలకు భద్రత కల్పించడమే తమ కర్తవ్యమని నాలుగోపట్టణ సీఐ శ్యామ్‌రావు పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మంగళవారం రాత్రి పంతుల కాలనీ, చంద్రబాబు కొట్టాలలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించేలా ఎవరికి వారు బాధ్యతగా నడుచుకోవాలన్నారు. ఘర్షణలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక శక్తుల సమాచారాన్ని ఇస్తే వారిపై తాము చర్యలు తీసుకుంటామన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకుండా నడుచుకోవాలన్నారు. వినాయకచవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఎస్కేయూ బీఈడీ కళాశాలకు ఎన్‌సీటీఈ అనుమతి



గుర్తింపు పత్రాన్నివీసికి అందజేస్తున్న దృశ్యం

ఎస్కేయూ: కళాశాల అభివృద్ధికి గుర్తింపు అవసరమని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. యూనివర్శిటీ బీఈడీ కళాశాలకు ఎన్‌సీటీఈ గుర్తింపు ఇస్తూ అధికారికంగా మంగళవారం వర్శిటీకి అందాయి. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఫణీశ్వరరాజు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వైస్ చాన్సనల్‌కు గుర్తింపు పత్రాలు అందజేశారు.ఎన్‌సీటీసీ అందజేయడంతో గుర్తింపు లభించిందన్నారు. ఇందుకోసం ఢిల్లీకి వెళ్లి కృషి చేసిన ప్రిన్సిపాల్‌ను వైస్ చాన్సలర్ అభినందించారు.

ఆక్రమిత స్థలంలో మరుగుదొడ్లను నిర్మించాలని వినతి

ధర్మవరంఅర్బన్: గాంధీనగర్‌లో ఉన్న పాత మరుగుదొడ్ల స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలంలో యథావిధిగా మరుగుదొడ్లను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో గాంధీనగర్‌లో ఉన్న మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరడంతో కొందరు వ్యక్తులు ఆక్రమించి భవనాలను నిర్మిస్తున్నారని, వాటిపై అడిగితే పట్టాఉందని వాపోతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆక్రమణలకు గురైన స్థలంలో తిరిగి మరుగుదొడ్డి నిర్మించాలని గాంధీనగర్ వాసులు లక్ష్మీదేవి, వరలక్ష్మీ, సీఐటీయూ నాయకులు జేవీరమణ పాల్గొన్నారు.

అటకెక్కిన సాంకేతిక విద్య

నిరుపయోగంగా కంప్యూటర్లు - ఉపాధ్యాయుల కొరతే ప్రధాన కారణం

బత్తలపల్లి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన సాంకేతిక విద్య అటకెక్కింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరం అయ్యారు. మండల వ్యాప్తంగా 5 పాఠశాలల్లో బత్తలపల్లి బాలుర, బాలికల, రామాపురం, అప్రాచెరువు, నల్లబోయనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లతో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి ఏర్పాట్లు చేశారు. రెండుమూడు సంవత్సరాల పాటు సాగింది. తరువాత గత నాలుగేళ్లుగా సాంకేతిక విద్య విద్యార్థులకు దూరమైంది. రోజురోజుకు కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతోంది. మారుమూల గ్రామాలకు సైతం సాంకేతికతను తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే సాంకేతిక పరిజ్ఞానం పెరిగాలంటే విద్యార్థి దశ నుంచే రావాలి. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఉన్నా బోధకులు లేక మూలనపడ్డాయి. దీంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ వి ద్యను అందించే బోధకులు లేక విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానానికి దూరమవుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో



పాఠశాలలో వృథాగా ఉన్న కంప్యూటర్లు

6-10వ తరగతి వరకు చదివే బాలబాలికలు దాదాపు 1500 మంది సాంకేతిక విద్యకు దూరం తౌతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి కంప్యూటర్ బోధకులను నియమించి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కంప్యూటర్ నేర్చుకోవాలని ఆశగా ఉంది



కంప్యూటర్ విద్యను పాఠశాల స్థాయి నుంచే నేర్చుకోవాలని ఆశగా ఉంది. అయితే కంప్యూటర్లు ఉన్నా బోధించే టీచర్లు లేక కం ప్యూటర్ పరిజ్ఞానానికి దూరమవుతున్నాం.

- ఉదయ్‌శంకర్, 10వ తరగతి విద్యార్థి

సాంకేతిక విద్యకు దూరమయ్యాం



సాంకేతిక విద్య అందించే బోధకులు లేక విద్యార్థులందరం కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నాం. గత నాలుగేళ్లుగా కంప్యూటర్లు పాఠశాలలో అలాగే పడివున్నాయి.

- సురేశ్, విద్యార్థి, రామాపురం

ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా బోధించేవారు లేక ఎంతో మంది విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారు. ప్రభుత్వం కంప్యూటర్ బోధకులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- అహ్మద్‌జాన్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం

26న సహకారబ్యాంకు ఎదుట ధర్నా

ముదిగుబ్బ: స్థానిక సహకారబ్యాంకు వద్ద ఈనెల 26న మహాధర్నాను తలపెట్టనున్నట్టు ఏడీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్ మల్లికార్జున మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సహకార బ్యాంకులో రైతులకు సక్రమంగా రుణాలందిస్తూ లావాదేవీలు జరుగుతుండగా ఆకాశరామన్న లేఖను తీసుకుని విచారణ చేయడం మంచిది కాదన్నారు. దీనిని నిరసిస్తూ ధర్నా తలపెట్టామన్నారు. రైతులు స్వచ్ఛందంగా పాల్గొని నిందను తొలగించాలని వారు కోరారు.

రేపు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

తాడిమర్రి: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా పేదలకు మంజూరు చేసే రుణాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈనెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఈఓఆర్‌డీ గంగావతి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10 గంటలకు తాడిమర్రి ఎంపీడీఓ కార్యాలయానికి రావాలని తెలిపారు. అర్హత, కుల, దరఖాస్తు పత్రాలతో హాజరు కావాలన్నారు.

బత్తలపల్లి: సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ లక్ష్మీబాయి తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు పత్రాలతో పాటు ఆధార్, రేషన్, ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయన్నారు.

దోమలను లార్వాదశలోనే తగ్గించాలి

ముదిగుబ్బ: దోమలను లార్వా దశలోనే నాశనం చేయాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించింది. ముదిగుబ్బలోని పలు కాలనీల్లో మంగళవారం అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న చోట్ల లార్వాలను చూపించారు. ఇవే దోమలు అవుతాయని, వెంటనే నాశనం చేయాలని సూచించారు. గ్రామంలో కూడా వైద్యాధికారి డాక్టర్ కృష్ణయ్య ఆదేశాల ప్రకారం దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. పాతవూరిలో ఫాగింగ్ చేపట్టారు. కార్యక్రమంలో వేణుగోపాల్, ముసల్‌రెడ్డి, గౌరమ్మ, శారద పాల్గొన్నారు.

జీఎస్టీ పేరుతో బ్యాంక్ చార్జీలను పెంచొద్దు

ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

ధర్మవరంఅర్బన్: జీఎస్టీ పేరుతో బ్యాంక్ చార్జీలను పెంచరాదని బ్యాంకు ఉద్యోగులు పేర్కొన్నారు. రిజర్వు బ్యాంక్, కేంద్రప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలకు నిరసనగా మంగళవారం సమ్మె చేపట్టామన్నారు. ఈ సమ్మెకు సీఐటీయూ డివిజన్ నాయకులు ఎల్.ఆదినారాయణ, జేవీరమణ,హైదర్‌వలీ, ఆయూబ్,ఇర్ఫాన్‌లు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగబ్యాంకులలో ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ ప్రవేటీకరణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బ్యాంకులన్నీ విలీనాన్ని వ్యతిరేకిస్తూన్నాయన్నారు. ఉద్దేశపూర్వక ఎగవేతదారులను శిక్షార్హులుగా ప్రకటించాలని, పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులను అమలు చేయాల డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెలో ఉద్యోగులు గోపాల్‌నాయక్, అమర్‌నాథ్, భువనేశ్వర్, శ్రీనివాస్, కేశవయ్యలు పాల్గొన్నారు.



సమ్మె చేపడుతున్న బ్యాంక్ ఉద్యోగులు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుక

ధర్మవరంఅర్బన్: మెగాస్టార్ చిరంజీవి 62 జన్మదిన వేడుకలను చిరంజీవి అబిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ ఫ్యాన్స్ అసోషియేషన్ పట్టణ అధ్యక్షుడు ముస్కీన్ ఆధ్వర్యంలో కాలేజ్ సర్కిల్‌లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిధిగా ట్రెజరీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర హాజరై జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన 10కేజీల కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్‌పట్టణ అధ్యక్షుడు ముస్కీన్,ఉపాధ్యక్షుడు నజీర్, కార్యదర్శి ఆనంద్, ఉపకార్యదర్శి వెంకి, చిరంజీవి ఫ్యాన్స్ గడ్డపార రంగ, సతీశ్, మహేశ్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలను స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఆస్పత్రి ఆవరణంలో అభిమానులు కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ యుగంధర్, పట్టణ అధ్యక్షుడు నారాయణస్వామి, అభిమానులు గోవిందరాజులు, వెంకటేశ్‌చౌదరి, నాగార్జున, బాలు, బాబు, బద్రి, రవీంద్రానాయుడు, సుదాకర్‌రెడ్డి, నాయక్, అమరేష్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా కరపత్రాల పంపిణీ

ఆంధ్రజ్యోతి అనంతపురం: రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా అనంతపురం రూరల్ పోలీసులు మంగళవారం రోడ్డు భద్రతా కరపత్రాలను వాహనదారులకు పంపిణీ చేశారు. సీఐ క్రిష్ణమోహన్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ జగదీష్ సిబ్బందితో కలిసి ఆలమూరు రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు, ఆటోడ్రైవర్లకు కరపత్రాలు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇదే క్రమంలో నిబంధనలు పాటించనివారికి జరిమాన విధించారు.

19వేల మందికి ఎంఆర్ వ్యాక్సిన్

ధర్మవరంఅర్బన్: పట్టణంలో ఇప్పటి దాకా 19వేల మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసినట్టు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని యశోధ కాన్సెప్ట్ స్కూల్, బ్రిలియంట్ స్కూల్స్ మొత్తం 26 పాఠశాలలోనూ, అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు ఎంఆర్ టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు ఉమా మహేశ్వరి, ప్రతిభాదీప్తి, చెన్నారెడ్డి, హర్ష, నారాయణ స్వామిలు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బుధవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు. పార్టీ కార్యాలయంలో ఉంటూ ప్రజావినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారు. అనంతరం ధర్మవరం, బత్తలపల్లి మండలాల శ్రేణులతో సమీక్షిస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** రాక్షసి, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ



మట్టివినాయక విగ్రహాలను ప్రదర్శిస్తున్నఉపాధ్యాయులు

ముదిగుబ్బ: మట్టివినాయక విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని చైర్మన్ పీవీఎస్ నాయుడు పేర్కొన్నారు. మట్టి విగ్రహాల తయారీదారులను మంగళవారం పాఠశాలకు పిలిపించి విద్యార్థులకు బొమ్మల తయారీపై అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను ఉపయోగించకుండా బంకమట్టితోనే అత్యంత నైపుణ్యంగా మట్టి విగ్రహాలను తయారు చేయించి ప్రదర్శనగా ఉంచారు. రసాయనాలు వాడటం వల్ల పర్యావరణానికి ముప్పువాటిల్లుతుందన్నారు. నిమజ్జనం తరువాత నీరు కూడా కాలుష్యమవుతుందని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పీవీ చౌదరి, ఫౌండర్ పీవీసుబ్బయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌తోనే ఎరువులు విక్రయించాలి

ముదిగుబ్బ: ఎరువుల దుకాణాల్లో డీబీటీ పద్ధతిని అనుసరించి రైతుల వేలిముద్రలు సేకరించి ఎరువుల అమ్మకాలు జరపాలని ఏఓ మల్లేశ్‌కుమార్ సూచించారు. మండలంలోని మకలవేమల క్రాస్‌లో మంగళవారం డీబీటీ పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రహంతుల్లా, ఎంపీఈఓలు నాగార్జున, ప్రసాద్, దుకాణదారుడు యనమల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బయో మెట్రిక్ యంత్రంలో వేలిముద్రలు వేయిస్తున్న ఏఓ

జాగింగ్ చేస్తున్న వ్యక్తిని ఢీకొన్న ఆటో

ధర్మవరంరూరల్: మండలంలోని గొట్లూరు- మల్కాపురం మధ్యలో జాగింగ్ చేస్తున్న ఓ వ్యక్తిని ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గొట్లూరుకు చెందిన ప్రసాద్ మంగళవారం ఉదయం దినచర్యలో భాగంగా జాగింగ్ చేస్తున్నాడు. గొట్లూరు నుంచి మల్కాపురం వైపు జాగింగ్ చేస్తుండగా మార్గమధ్యంలో ఆటో ఢీకొంది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ ప్రసాద్‌ను ధర్మవరం ఆస్పత్రికి తరలించగా, ప్రథమ చికిత్సల అనంతరం వైద్యుల సలహా మేరకు అనంతపురం తరలించారు. ప్రస్తుతం అక్కడ కోలుకుంటున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



నిర్వాహకులను బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ

బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

తాడిమర్రి: ఎక్కడైనా బెల్టుషాపు నిర్వహిస్తున్నట్టుగా తెలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ఐ మోహన్‌బాబు తెలిపారు. తాడిమర్రి మండలంలోని 11 మంది బెల్టుషాపు నిర్వాహకులను స్థానిక తహసీల్దార్ మాధవరెడ్డి ఎదుట మంగళవారం హాజరుపరిచారు. పిన్నధరి, ఏకపాదంపల్లి, నాయనపల్లి, చిల్లవారిపల్లి, పుల్లానారాయణపల్లి, నార్శింపల్లి, రామాపురం గ్రామాల నుంచి కొందరిని తహసీల్దార్ ముందు హాజరుపరచి హెచ్చరించారు. మళ్లీ బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్టుగా తమ దృష్టికి వస్తే రూ.లక్ష జరిమానా విధించడంతో పాటు జైలుకు పంపుతామని తహసీల్దార్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శంకరనారాయణ, అక్కులన్న, సుధాకర్‌రెడ్డి, కవిత, నారాయణ, భీముడు, నాగభూషణలు పాల్గొన్నారు.

బదిలీ అయిన లైబ్రేరియన్‌కు సన్మానం



లైబ్రేరియన్ మంజునాథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరంఅర్బన్: స్థానిక బాలికల ప్రభుత్వజూనియర్ కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తూ అనంతపురంకు బదిలీ అయిన మంజునాథ్‌ను కళాశాల ప్రిన్సిపల్‌లక్ష్మీకాంత్‌రెడ్డి, అధ్యాపక బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంజునాథ్‌ను శాలువాలను కప్పి ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ముదిగుబ్బ: మండలంలోని యనమలవారిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం పట్నం ఎస్ఐ రాఘవ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వం పాఠశాలకు దుస్తులు పంపిణీ చేయడంతో వాటి పంపిణీకి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉచితంగా విద్యను అందించడమే కాకుండా మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ

తాగు, సాగునీటిపైనే ఆందోళన : సీపీఐ

ధర్మవరంఅర్బన్: తాగు, సాగునీటిపై పుట్టపర్తిలో ఈనెల 30న నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి నారాయణ స్వామి పిలుపు నిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయనతోపాటు రైతుసంఘం జిల్లాఅధ్యక్షుడు మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేమయ్య యాదవ్, ఏపీ చేనేత కార్మికసంఘంరాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాచలపతి, ఏపీరైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాటమయ్య, కుళ్లాయప్ప, చేనేత తాలూకా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చెన్నంపల్లిశ్రీనివాసులు, బైముతక రమణ, నాయకులు కాటమయ్య,వెంకటనారాయణ, వరలక్ష్మమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడేళ్లగా వర్షాలు సక్రమంగా కురవపోవడంతో పంటలు పండకపోవడంతోపాటు చెరువులు, కుంటలు, డ్యాంలు ఖాళీ దర్శనమిస్తున్నాయన్నారు. అయితే చెరువులకు నీటిని తీసుకురావడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని వారు విమర్శించారు. ఈ పరిస్థితి ఇలాగే జరిగితే రానురాను తాగడానికి కూడా చుక్కనీరు దొరకదన్నారు. హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఈ ప్రాంతాల రాజకీయాలకతీతంగా సదస్సును పుట్టపర్తిలో నిర్వహిస్తున్నామని, సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ధర్మవరంఅర్బన్: గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాల ఉద్యోగులు గత వారం రోజులుగా సమ్మె చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ సమ్మెలో పాల్గొన్న తపాల ఉద్యోగులకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన తపాల ఉద్యోగులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన లెటర్లు, మనియార్డర్ తదితర వాటిని ఇంటికి వచ్చి అందిస్తున్నారని, అలాంటి వారి సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం,వేధించడం ఆపివేయాలని,7వ వేతన సవరణ చట్టం ప్రకారం వేతనాలు అందిస్తూ 2004కు ముందు విధుల్లోకి చేరిన పోస్టల్‌ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షుడు బాల ఓబుళపతి, కార్యదర్శి శ్రీరాంనాయక్ ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, ఫయాజ్‌బాషా, అమర్‌నాథ్‌రెడ్డి, పరందామరెడ్డి, మణికంఠ, సుబ్బాచారీ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న తపాల ఉద్యోగులు

నార్శింపల్లిలో పర్యటించిన రాష్ట్ర స్థాయి అధికారులు

తాడిమర్రి: స్మార్ట్‌విలేజ్‌గా ఎంపికైన నార్శింపల్లి ఆదర్శగ్రామం కాక మునుపు, ఆ తరువాత పరిస్థితులను రాష్ట్ర అధికారి శేషాద్రి, డీపీఓ కార్యాలయ అధికారి గిరిధర్‌లు మంగళవారం అంచనా వేశారు. మండల స్థాయి అధికారులతో నార్శింపల్లిలో సమావేశమై రాష్ట్ర మాజీ డీజీపీ జేవీ.రాముడు దత్తత తీసుకోక మునుపు గ్రామం ఎలా ఉండేది, ఆ తరువాత గ్రామంలో అభివృద్ధి ఎలా జరిగింది, ఇంకా ఏమి అవసరం అనే అంశాలపై ప్రణాళికలు తయారు చేశారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఇంకా ఏయే పథకాలు అమలు చేయాలో స్థానిక సర్పంచ్ బుచ్చెమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ గంగావతి, ఏఓ కాత్యాయని, గొంది హరినాథ్, బడేసాబ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



స్మార్ట్‌విలేజ్‌పై అవగాహన కల్పిస్తున్న రాష్ట్రాధికారి

మట్టి వినాయక విగ్రహాలనే వాడండి : విద్యార్థుల ర్యాలీ

ధర్మవరంఅర్బన్: ప్రతి ఒక్కరు మట్టివినాయకుల విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందిరిపై ఉందని సాయికృప డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య సూచించారు.ఈ సందర్భంగా ఆయనతోపాటు విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను చేతపట్టుకుని మంగళవారం పట్టణ ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ సీతారామయ్య మాట్లాడుతూ... రంగురంగుల వినాయకులు చూడటానికి చూడముచ్చటగా ఉన్నా వాటి వల్ల పర్యావరణానికి చాలా ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రస్తుతం వినాయక విగ్రహాలను మట్టితో కాకుండా ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేస్తున్నారని, వాటి వల్ల నిమజ్జనం చేస్తే నీరు కలుషితమవుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలే వాడాలని ఆయనర్యాలీ విద్యార్థులచేత నినాదాలు చేయించారు.



మట్టి విగ్రహాలతో విద్యార్థుల ర్యాలీ

సబ్సిడీ విత్తనాల పంపిణీ

బత్తలపల్లి: వేరుశనగ పంటను సాగు చేయని రైతులకు 100 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు ఏఓ పెన్నయ్య తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగను సాగు చేయని రైతులకు పూర్తి ఉచితంగా ఉలవ, సజ్జ, జొన్న, పెసలు, కొర్ర, అలసందను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షం వచ్చిన వెంటనే సాగు చేయాలని, అలా కాకుండా విత్తనాలను అమ్ముకుంటే అలాంటి రైతులను ప్రభుత్వం సబ్సిడీ జాబితా నుంచి తొలగిస్తుందన్నారు. మంగళవారం 50 మంది రైతులకు విత్తనాలను పంపిణీ చేసినట్టు, అయితే సర్వర్ సమస్య వల్ల చాలా మంది రైతులు వేచివుండాల్సి వచ్చిందన్నారు.

ముదిగుబ్బ: వేరుశనగపంటను సాగు చేయని, ఈక్రాప్ బుకింగ్ కాని రైతులు ప్రత్యామ్నాయ విత్తనాలను తీసుకెళ్లి సాగు చేయాలని ఏఓ మల్లేశ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తోందని, వీటిని తీసుకెళ్లి దుర్వినియోగం చేసినా, సాగు చేయకపోయినా వారిపై రాయితీ మొత్తాన్ని రికవరీ చేయడమే కాకుండా భవిష్యత్తులో మరే రాయితీలు వర్తించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కూలీలకు జాబ్‌కార్డు తప్పనిసరి

బత్తలపల్లి: జాబ్‌కార్డు లేని ప్రతి కూలీకి వెంటనే జాబ్‌కార్డులు అందించి పనులు కల్పించాలని ఏపీడీ నీలిమ, ఎంపీడీఓ లక్ష్మీబాయిలు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ సిబ్బందితో సమావే శమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళవారం వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిద రకాల పూలలతో అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహిళా మండలి సభ్యులు 11సార్లు హనుమాన్ సాలిసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయునికి వడలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు రుపారాగిణి, కార్యదర్శి తోటశశికళ, కోశాధికారి మంజుసంయుక్త, సభ్యులు గ్రంథేసరిత, బండ్లపల్లి గీత, అరుణశ్రీ, ప్రణవ్‌లీల, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



పూజల్లో పాల్గొన్న భక్తులు

నేడు రుణమేళా

చిలమత్తూరు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శివానందనాయక్ తెలిపారు. మండలంలోని కొడికొండ, కోడూరు, బూదిలి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌ల పరిధిలోని అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఇతర ధ్రువీకరణపత్రాలతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రతులను తీసుకురావాల న్నారు.

సబ్సిడీ రుణాల కోసం గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే రావాలన్నారు.

లేపాక్షిలో పర్యాటకుల పాట్లు

కనీస వసతులకు నోచుకోని యాత్రికులు



రద్దీగా ఉన్న లేపాక్షి ఆలయం



రహదారి పక్కనే బట్టలను ఆరవేస్తున్న యాత్రికులు

లేపాక్షి : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షిలో పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, పాలకులు పూర్తి నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్నారు. ఫలితంగా పర్యాటకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళా యాత్రికులు అత్యవసరమైన మరుగుదొడ్లు, స్నానాలగదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున విజయవాడ నుంచి ఇక్కడికి వచ్చిన యాత్రికులు స్నానపు గదులు, మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం దాదాపు రూ.4కోట్లు ఖర్చుచేసి ఎంతో ఆర్భాటంగా లేపాక్షి ఉత్సవాలు నిర్వహించింది. పాలకులు, ఉత్సవాల నిర్వహణ సమయంలో కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడంలో చూపిన శ్రద్ధ పర్యాటకులకు సౌకర్యాలు కల్పించడంలో చూపలేకపోయింది. ఎంతో గొప్ప చారిత్రక ప్రాముఖ్యత ఉన్న లేపాక్షికి రోజుకు వేల సంఖ్యలో పర్యాటకులు విచ్చేస్తుంటారు. వారంతపు రోజుల్లో లేపాక్షి మొత్తం వాహనాలతో కిక్కిరిసి శని, ఆదివారాల్లో దాదాపు 200వాహనాలు వస్తుంటాయి. వాహనాల పార్కింగ్ ఫీజుద్వారా లేపాక్షి పంచాయతీకి సంవత్సరానికి రూ.12లక్షలు ఆదాయం సమకూరుతుంది. అయినా పర్యాటకులకు అవసరమైన మరుగుదొడ్లు, స్నానపు గదులు ఇక్కడలేవు. లేపాక్షి ఆ లయంలో దుర్గాదేవిని ఎంతో పవిత్రంగా పూజిస్తారు. స్నానం చేసిన తరువాతే ఆ దేవతను దర్శించుకుంటారు. దీంతో యాత్రికులు స్నానాలు చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇక మలమూత్ర విసర్జనకు గ్రామం బయట పంట పొలాలబాట పట్టాల్సిందే. ఎవరికీ కనిపించని రీతిలో ఎనిమిది మరుగుదొడ్లు, ఆలయం పడమరవైపు ఉన్నాయి. దీంతో వాటిని ఉపయోగించుకునేవారు అతితక్కువమందే. మరుగుదొడ్లు అటువైపు ఉన్నాయన్న విషయం తెలుపుతూ బోర్డులు కూడా పెట్టలేదు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెస్టారెంట్ గదులున్నా వాటిని ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారికి మాత్రమే లభిస్తాయి. సాధారణ యాత్రికులకు అవకాశం లేదు. దేవాదాయ, పర్యాటక, పురావస్తు, అటవీ శాఖాధికారుల సమన్వయలోపంతో లేపాక్షికి వచ్చే పర్యాటకులకు సౌకర్యాలు కల్పించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక పంచాయతీ పాలకమండలి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరుచిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.275.00, (బైవోల్టీన్) 302.00, గరిష్ఠం(సీబీ)395.00, (బైవోల్టీన్) 478.00, సగటు (సీబీ) 460.00, (బైవోల్టీన్) 393.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు -** ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, **బాలాజీ** - గౌతమ్ నంద

ప్రీస్కూల్‌లో ఎల్లో బ్లూమ్ డే

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని పాత, నూతన హస్నాబాద్, మోతుకపల్లి అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌ల్లలో మంగళవారం ఎల్లో బ్లూమ్‌డే, శ్రీ వినాయక ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడిపీఓలు శ్రీలక్ష్మి వరలక్ష్మి, సూపర్‌వైజర్‌లు ఆనందమ్మ, దస్తగిరమ్మ, వార్డు కౌన్సిలర్ అంజినప్ప, కోఆర్డినేటర్ ప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, సునీత, సుజాత, షాహెద, మస్తానమ్మ, రాజేశ్వరి, శాంతమ్మ, ఉమా, సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని వినతి

పరిగి : ఉపాధిహామీ పథకం కింద పనిచేసిన కూలీలకు బకాయిపడ్డ రెండు నెలల వేతన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం ఏపీఓ సోమశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండగ సమీపిస్తుండటంతో కూలీలకు బిల్లులు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. అధికారులు వెంటనే స్పందించి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి వచ్చిన ఉపాధికూలీలు, స్థానిక నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడితో పర్యావరణం కాపాడుదాం



మట్టి వినాయక విగ్రహాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

హిందూపురం రూరల్ : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వినాయక చవితిని మట్టి వినాయకులతో జరుపుకొందామని బిట్ కళాశాల చైర్మన్ చంద్రమోహన్ అన్నారు. మంగళవారం మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడదామంటూ బిట్ కళాశాల విద్యార్థులు మేళాపురం తెలుగుతల్లి విగ్రహం నుంచి మట్టి వినాయక విగ్రహాలతో కళాశాల బ్యానర్లు పట్టుకుని పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏఓ లక్ష్మీపతి, జేఏసీ నాయకులు ఇందాద్, రామక్రిష్ణారెడ్డి, కదిరీష్, నాగభూషణం, చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రకాశంపంతులు జయంతి వేడుకలు

చిలమత్తూరు : స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలను బుధవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని ఎంఈఓ సురేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు.

'ఉయ్యాలవాడ' చిత్రం టైటిల్ మార్పుపై ఆగ్రహం

హిందూపురం అర్బన్: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రం పేరును మార్చడంపై రెడ్డి సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువాం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గొప్ప వ్యక్తి జీవిత చరిత్రను సినిమాగా తీయడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే దేశం వ్యాప్తంగా అన్ని భాషల్లో తీయాలనే ఉద్దేశ్యంతో ఇటీవల ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును మార్చి మరోపేరును ఎంపిక చేయడంపై మండిపడ్డారు. పేరు మారిస్తే రాష్ట్రంలో ఎక్కడేకానీ ఆ సినిమాను రిలీజ్ చేయనివ్వమని, ఆడనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామచంద్రారెడ్డి, ఏపీ రెడ్డి సంఘం నాయకుడు వెంకటేష్‌రెడ్డి, లాయర్ వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ విద్యార్థి విభాగ్ చంద్రశేఖర్‌రెడ్డి, అంజనరెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్టారెడ్డి తదితరులు ఉన్నారు.

'ఓబీసీ సదస్సుకు తరలిరండి'

హిందూపురం టౌన్ : భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ఓబీసీ సదస్సుకు హిందూపురం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అమర్‌దేవేంద్ర పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం పట్టణంలోని బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించేందుకు ఈనెల 28న మహాసదస్సు నిర్వహిస్తున్నామని, దీనికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్‌రెడ్డి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

హిందూపురం టౌన్: ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీకంఠపురంలోని పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర యూత్ కార్యదర్శి ఇందాద్, టౌన్‌వైడ్ ప్రెసిడెంట్ అమర్‌నాథ్, సుబ్రహ్మణ్యం, ఉదయ్, ఆది, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విలీనం వెంటనే ఆపాలంటూ బ్యాంకుల బంద్



బంద్‌లో పాల్గొన్న బ్యాంక్ ఉద్యోగులు

హిందూపురం అర్బన్: బ్యాంక్‌ల విలీనాన్ని వెంటనే ఆపవేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అన్ని బ్యాంక్‌ల ఉద్యోగులు మంగళవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఫణిభూషణ్‌శర్మ, ప్రసన్న, సతీష్, రవిశంకర్, నాగేంద్రప్ప, రమణ రాజు మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే మరిన్ని బ్యాంక్‌లు ఏర్పాటు చేయాలని, అందుకు తగ్గట్లుగా సిబ్బందిని నియమించాలన్నారు. మొండి బకాయిలను వసూలు చేయాలన్నారు. పేద, ధనిక తేడా లేకుండా అందరికీ ఒకే న్యాయం చేయాల న్నారు. అలా కాకుండా కార్పొరేట్ వ్యక్తులకు రుణమాఫీ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బ్యాంక్‌లను విలీనం చేయకుండా విస్తరింపచేయాలని డి మాండ్ చేశారు.ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను తక్షణం ఉపసంహరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు బాలకృష్ణ, శ్రీలక్ష్మి, త్రివేణి, గాయిత్రి, బానుప్రకాష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రైవేట్ విద్యాసంస్థల బంద్



బంద్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలంటూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్య సంఘం నాయకులు తెలిపారు. వారు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఇటీవల ప్రైవేట్ విద్యా సంస్థలపై దాడులు తీవ్రమయ్యాయన్నారు. ఇటీవల కర్నూలు కట్టమంచి పాఠశాలలో జరిగిన ఉదంతంపై విద్యార్థి సంఘాల తీరు ఉద్దేశ పూర్వకమైనవి కావడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు గురువారం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయని తెలిపారు. వారి నుంచి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం జీఓను తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరికి అన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా బంద్ నోటీస్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు పాంచజన్య శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు రియాజ్, కార్యదర్శి వేణు, నరేష్, ఈశ్వరయ్య, అక్బర్‌షరీఫ్, శరవణయ్య, మారుతి, నరసింహారెడ్డి, బాబా తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

లేపాక్షి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను మంగళవారం చోళసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సిబ్బంది మల్లప్ప మాట్లాడుతూ వ్యాధులను నివారించాలనే ఉద్దేశ్యంతో మీజెల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌లను వేస్తోందన్నారు. 9నెలల నుంచి 15సంవత్సరాల పిల్లల వరకు మండలా వ్యాప్తంగా 9049మంది ఉన్నారని మంగళవారంతో 8564మంది పిల్లలకు టీకాలు వేశామన్నారు. మిగిలిన పిల్లలకు త్వరలోనే టీకాలు వేస్తామని ఆయన తెలిపారు.

'ఉత్తమ' తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సత్కరించిన టీడీపీ నాయకులు

హిందూపురం టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్ విశ్వనాథ్‌ను టీడీపీ నాయకులు మంగళవారం సత్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఆయనను కలిసి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో టీడీపీ నాయకులు తిమ్మయ్య, నెట్టప్ప, తిరుపతయ్య, ప్రియాగంగాధర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు...



బదిలీ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

హిందూపురం రూరల్ : మండలంలోని చౌళూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బదిలీ ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచ్ పద్మావతమ్మ, మాజీ సర్పంచ్ న్యాతప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బదిలీ ఉపాధ్యాయులు రామ్మూర్తి, ప్రసాద్, ఉపేంద్ర, రంగదామరెడ్డి, సత్యనారాయణ, మనోహర్, కళ్యాణి, సావిత్రి, మహంతేశ్, సుగుణ, అన్నపూర్ణ, విమలమ్మ, మాజీ హెచ్ఎం రంగనాథం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో...



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నౌజియాబాను

చిలమత్తూరు : మండలం లోని కోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన 11మంది ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మంగళ వారం పాఠశాల ఆవరణలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, దేవరాజు, గీత, సుధా, వాణి, విజయ, సంతోషిణి, లక్ష్మీనా రాయణ, మనోహర్, విజయమ్మ, రాంప్రసాద్‌ను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ గంగాధర్, హెచ్ఎం వెంకటరమణ, సర్పంచ్ ఆవుల నారాయణ, ఎంపీటీసీలు సూర్యనారాయణ, చెన్నక్రిష్ణ, ప్రవీణ్, చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్వార్‌అహ్మద్, గాజుల కిష్టప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు కిష్టప్ప, నంజుండప్ప, అశ్వత్థప్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గందరగోళం మధ్య విత్తన పంపిణీ



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

పరిగి : ప్రత్యామ్నాయ పంట కింద రైతులు సాగుచేయడానికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఉలవలు పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలకేంద్రంలో గందరగోళం మధ్య సాగింది. వ్యవసాయాధికారుల సూచనమేరకు ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగుచేసిన వారికి ఉలవల పంపిణీ కుదరదని అధికారులు తెలుపడంతో పలువురు రైతులు ఆందోళనకు దిగారు. ప్రతిరైతుకు పంపిణీ చేయాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో వ్యవసాయాధికారులు పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేశారు. అనంతరం కూడా రైతులు ఆందోళన చేస్తుండటంతో పంపిణీకి అంతరాయం కలిగింది. మంగళవారం 1.5క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఓ చైతన్య తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ క్రాప్ నమోదు కాని రైతులకు మాత్రమే ప్రత్యామ్నాయ విత్తనాలు 100శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుల నుంచి ఆదేశాలు అందినట్లు తెలిపారు. అలాగే ప్రత్యామ్నాయ విత్తనాలను రాయితీద్వారా తీసుకుని దుర్వినియోగం చేసిన వారి నుంచి రికవరీ చేస్తామన్నారు. వారు భవిష్యత్తులో రాయితీ విత్తనాలు పొందేందుకు అనర్హులవుతారని ఈ విషయాన్ని రైతులు గమనించి పంట వేయని వారు మాత్రమే ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

పంపిణీలో అవకతవకలు అరికట్టాలని వినతి

రైతులకు అందిస్తున్న సబ్సిడీ విత్తన పంపిణీలో అధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కై అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మంగళవారం రైతులు స్థానిక తహసీల్దార్ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. గతంలో వేరుశనగ పంపిణీలో కూడా రైతులకు ఇవ్వకుండా అక్రమంగా దళారులకు అందజేశారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటకింద పంపిణీ చేస్తున్న ఉలవలను కూడా రాజకీయ నాయకుల అనుకూలురకు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు రైతులు ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్దిలేటి, సంజీవప్ప, లక్ష్మణ్‌రావు, జయప్ప, హనుమంతప్ప, కిష్టప్ప, అనిత తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల భద్రత నిర్వాహకులదే : డీఎస్పీ

హిందూపురం టౌన్ : వినాయకచవితి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల భద్రత కమిటీ నిర్వాహకులదే అని డీఎస్పీ కరీముల్లా షరీఫ్ అన్నారు. మంగళవారం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణంలో వినాయక విగ్రహాల ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిబంధనల మేర విగ్రహాలు ఏర్పాటు చేయాలని, విగ్రహాలు ఉంచిన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్క రు ఆయా పోలీసుస్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు మధుభూషణ్, ఈదుర్‌బాషా, మున్సి పల్ వైస్‌ఛైర్మన్ జేపీకే రాము, ఆస్పత్రి ఛైర్మన్ వెంకటస్వామి, డీఈ రమేష్, రాయల్ గోపాల్, టీపీఓ తులసీ రామ్, విగ్రహాల కమిటీ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

కగ్గల్లులో ఎంపీ నిధులతో సీసీరోడ్లు

హిందూపురం రూరల్ : మండలంలోని కగ్గల్లు పంచాయతీలో ఎంపీ నిధులతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ హనుమంత రాయుడు, ఎంపీటీసీ సభ్యుడు నారాయణప్ప తెలిపారు. ఎంపీ నిధులు రూ.4లక్షలు, ఎస్‌డీపీ, ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5లక్షలు మంజూరయ్యాయని వారు తెలిపారు.

'మత్తు పదార్థాల నిషేధంలో ప్రభుత్వాలు విఫలం'

హిందూపురం అర్బన్: మత్తు పదార్థాలను నిషేధించడంలో ప్రభుత్వాలు గోరంగా విఫలమయ్యాయని అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘం సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చినమార్కెట్ పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో వారు నిరసన చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. దేశ వ్యాప్తంగా మహిళలు, విద్యార్థినులపైన జరుగుతున్న దాడులను అరికట్టుటలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఆగస్టు 22ను నిరసన దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. మహిళలపై దాడులకు కారణమైన మద్యం, మత్తు పదార్థాలు నిలువరించకుండా, నిషేధించకుండా ప్రభుత్వాలే లాభాపేక్షతో ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. మహిళలకు రక్షణ ఇస్తున్న ఆర్టికల్ 498ఏ చట్టాన్ని పెడదోవ పట్టించాలని చూస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ సభ్యులు సునందమ్మ, గీత, అమృత, విద్య, దివ్యవాణి, ఉషా బాలీజీ డీఎడ్ విద్యార్థినిలు, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

చిలమత్తూరు : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన లక్ష్మీనర్సమ్మ అనే మహిళ సోమవారం రాత్రి విషపు గుళికలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఆమెను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కుటుంబ కలహాల కారణంగానే ఆమె ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

పాముకాటుతో వృద్ధురాలికి అస్వస్థత

హిందూపురం అర్బన్: సోమందేపల్లి మండలం కావేటినాగేపల్లికి చెందిన వృద్ధురాలు వెంకటలక్ష్మమ్మ మంగళవారం పాము కాటుకు గురైంది. ఆమె కొంత మంది కూలీలతో కలిసి వంకాయలు కోయడానికి పనికి వెళ్లింది. వంగ తోటలో పాము కరిచింది. అయితే వృద్ధురాలు గమనించలేదని కొంత సేపటికి చెమటలు పట్టి అస్వస్థతకు గురై పడిపోయిందని తోటి కూలీలు తెలిపారు. ఆమె కాలికి ఉన్న కాట్లను చూసి పాముకాటుకు గురైనట్లు నిర్ధారించి 108కు సమాచారం అందించారు. వారు రావడం ఆలశ్యమవుతుందని తెలపడంతో ఆటోలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్సలు అందించి రక్త నమూనాలు పరీక్షకు పంపామని వైద్యుడు అమరేష్ తెలిపారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

మిస్ మ్యాచింగ్‌కు మూడు నెలలా..?

ఏడీఏ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

హిందూపురం టౌన్ : గత యేడాది పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని మిస్‌మ్యాచింగ్ అంటూ చెల్లించ కుండా... అధికారులు మూడు నెలల నుంచి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పరిగి మండలం బీచిగానిపల్లికి చెందిన రైతులు మంగళవారం పట్టణంలోని ఏడీఏ కార్యాలయం వద్ద నాలుగు గంటలపాటు బైఠాయించారు. ఏడీఏ అనంతపురంలో మీటింగ్‌లో ఉన్నారని పరిగి ఏఓ చైతన్య, లేపాక్షి ఏఓ సురేంద్ర నాయక్, ఏఈఓ శంకర్ ప్రసాద్ రైతులకు, బీచ్‌గానిపల్లి సర్పంచ్ బాలాజీకి తెలియజేశారు. వారం రోజుల్లో సొమ్ము జమచేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెనుతిరిగి వెళ్లారు. ఇదిలా ఉంటే హిందూపురం వ్యవసాయశాఖ ఏడీ పరిధిలోని గోరంట్ల, లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం మండలాల్లో నాలుగు వేల మంది రైతులకు సంబంధించి మిస్‌మ్యాచింగ్ జాబితా ఉండగా... 2500మందికి సంబంధించి ట్రెజరీకి పంపామని ఏడీఏ రవికుమార్ తెలిపారు. వారం రోజుల్లో అందరికీ సొమ్ము జమచేస్తామని తెలిపారు.

ఏడో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

హిందూపురం టౌన్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరుకుంది. సంఘం నాయకులు ప్రభాకర్, నరసింహులు మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులకు ఎనిమిది గంటలు పనికల్పించి, రెగ్యులర్ చేయాలన్నారు.